మానవసేవా సమితి
మహేంద్ర హిల్స్
ప్రెసిడెంట్ జి.అవతార్ సింగ్ సెల్ : 9848538389
జనరల్ సెక్రటరీ డా.బీ.బీ. రెడ్డి ఎండీ.జనరల్ ఉస్మానియా సెల్ : 9989927278
ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.కుటుంబ రావు సెల్ : 9440944565



సమాజ హితం - మా అభిమతం

www.arunaprabha.com

# అరుణ ప్రభ

ARUNAPRABHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

RNI NO. TEL TEL/2023/89778



AV ANUDINA VAARTHA NEWS
అనుక్షణం - ప్రజాపక్షం
www.anudinavaartha.com
AV NEWS
విలేకరులు కావలెను
అనునిత్యం ప్రజల పక్షాన పోరాడుతూ పత్రిక రంగంలో 14 సంవత్సరాలుగా 'అనుదినవార్త' దినపత్రిక అందరికి సుపరిచితమే. ఇప్పుడు నూతనంగా పత్రికా రంగంతో పాటు డిజిటల్ రంగంలోకి ఏ.వి.న్యూస్‌గా ప్రవేశిస్తున్న చానల్‌ను అందరు ఆదరిస్తారని ఆశీస్తూ...
హైదరాబాద్ ప్రధాన ప్రసార కేంద్రంగా త్వరలో ప్రజల ముందుకు వస్తున్న... AV NEWS CHANNEL లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి జిల్లా, నియోజకవర్గ, డివిజన్ల, మండల, గ్రామ స్థాయిలో అనుభవజ్ఞులైన జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం.
స్థానిక సమస్యలుపట్ల అవగాహన ఉన్న విలేకరులు వెంటనే సంప్రదించగలరు.
# Plot No. 267, Beside Community Hall, Huda Sai Nagar Colony, Vanasthalipuram, Hyderabad. 500 070
Cell : 9000 238 999, 9154328769,9177777226
Email : avnewsts@gmail.com, avnewsap@gmail.com, www.anudinavaartha.com



రంగారెడ్డి - హైదరాబాద్ సంపుటి : 03 సంచిక : 27 , పేజిలు : 12, వెల రూ. 5/- శనివారం - 29 - మార్చి - 2025

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD CHITTOR, VISHAKAPATANAM, SRIKAKULAM, ELLURU, ONGOL, VIJAYAWADA, SPSR NELLORE, PRAKASHM, GUNTUR, KURNOOL, KADAPA




2 లో

## కేంద్రం సంచలనం.. ఇక మీ మెసెజ్‌లు అన్నీ చదివేస్తారు

మీ అకౌంట్ ఖాతాలకు వాట్సప్, ఈ మెయిల్‌తోపాటు టెలిగ్రాఫ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చు

ఆదాయపు పన్ను బిల్లు -2025ను అనుసరించి ఈ తరహా చర్యలు ఉంటాయి

క్రిప్టోకరెన్సీ వంటి వర్చువల్ ఆస్తులు విస్మరించబడకుండా చూసుకోవడానికి ఇది సహాయపడుతుంది

# 11రోజుల్లో 12 బిల్లులు.. మూడు తీర్మానాలు..

### శాసనసభా పర్వంలో కీలకాంశాలివే!

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులపై చర్చ
- 3 లక్షల 5 వేల కోట్ల రూపాయిల పైగా అంచనా వ్యయంతో వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26 కు బడ్జెట్
- తెలంగాణా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్ల హేతుబద్దీకరణ బిల్లు 2025 ద్వారా ఎస్సి లో 59 కులాల వర్గీకరణ కు ఆమోదం





హైదరాబాద్: తెలంగాణా శాసన సభా సమావేశాలు రాష్ట్ర ద్రవ్య వినియోగ బిల్లు 2025 ను ఆమోదించిన అనంతరం గత రాత్రి పొద్దుపోయాక నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈ నెల 12న ప్రారంభం అయిన బడ్జెట్ సమావేశాలు 11రోజులలో రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను ఆమోదించటంతో పాటూ, 12బిల్లులను, మూడు తీర్మానాలనూ ఆమోదించారు. ఈ సమావేశాల్లో 142 ప్రసంగాలు జరిగాయి, అధికార ప్రతిపక్షాల మధ్య వాద ప్రతివాదాలు, వాడి వేడి చర్చలు సాగాయి.

**మూజువాణీ ఓటుతో ద్రవ్య వినియోగ బిల్లు 2025 ఆమోదం**

ప్రధానంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులపై చర్చ సాగింది. మొత్తం 12రోజుల్లో 97 గంటల పైగా వివిధ కార్యకలాపాలను శాసనసభ నిర్వహించింది. 3 లక్షల 5 వేల కోట్ల రూపాయిల పైగా అంచనా వ్యయంతో మిగతా 2లో



## త్రిభాషా సూత్రాన్ని అంగీకరించేది లేదు

- త్రిభాషా సూత్రం, డీలిమిటేషన్ పై విజయ్ పార్టీ కీలక తీర్మానం
- తిరువన్నమయూర్ లో టీవీకే పార్టీ తొలి జనరల్ కౌన్సిల్ సమావేశం
- సమావేశానికి హాజరైన పార్టీ అధినేత విజయ్
- మొత్తం 17 తీర్మానాలను ఆమోదించిన టీవీకే

2 లో



2 లో

## వచ్చే ఖరీఫ్ నాటికి మరింత సమర్థవంతంగా ధాన్యం కొనుగోళ్లు

- విజయవాడలో సివిల్ సప్లయిస్ లిమిటెడ్ బోర్డు సమావేశం
- మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన సమావేశం
- ఖరీఫ్ సీజన్ లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలపై మంత్రి సమీక్ష

### మహిళలు తలుచుకుంటే

# ఏదైనా చేయగలరు

**ప్రాజెక్టులు మహిళల నేతృత్వంలో పనిచేస్తాయి**

మహిళా సాధికారత ప్రాజెక్టుల కు కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ శంకుస్థాపన

ఈ కేంద్రాన్ని మహిళలు నడుపడం అద్భుతంగా ఉంటుంది

ఇంటిని, కుటుంబాన్ని మనం అద్భుతంగా నడుపుతున్నాం



హైదరాబాద్: కేరళలోని వాయనాడ్ జిల్లా లో పలు మహిళా సాధికారత ప్రాజెక్టుల కు కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ శంకుస్థాపన చేశారు. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు మహిళల నేతృత్వంలో పనిచేస్తాయని చెప్పారు. వాయనాడ్ జిల్లాలోని తన్విన్వాల్ గ్రామ పంచాయతీ లో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియాంకాగాంధీ మాట్లాడుతూ.. ఇవాళ నేను ఆధునిక అంగన్వాడీ కేంద్రమైన టేక్ ఎ బ్రేక్ సెంటర్కు శంకుస్థాపన చేశానని, ఇది పర్యాటకులకు విశ్రాంతి కేంద్రంగా, వినోద కేంద్రంగా పనిచేస్తుందని చెప్పారు. ఈ కేంద్రాన్ని మహిళా సంఘాల మహిళలు ఆపరేట్ చేస్తారని తెలిపారు. ఈ కేంద్రంలో కెఫటేరియా, మిగతా 2లో

### ఏప్రిల్ 3 న థాయ్‌లాండ్..

# శ్రీలంకలో మోదీ పర్యటన..

- మోదీ థాయ్‌లాండ్ ప్రధానమంత్రి పేటోంగ్టార్న్ ఆహ్వానం మేరకు బ్యాంకాక్ వెళ్లనున్నారు
- బిమ్ స్టెక్ కూటమిలో భారతదేశం, శ్రీలంక, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్, భూటాన్ దేశాలు సభ్యులు



ఢిల్లీ: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏప్రిల్ 3 నుండి 6 వరకు థాయ్‌లాండ్, శ్రీలంక పర్యటనలో పాల్గొననున్నారు. ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగ శాఖ అధికారికంగా ప్రకటించింది. మోదీ థాయ్‌లాండ్ ప్రధానమంత్రి పేటోంగ్టార్న్ ఆహ్వానం మేరకు బ్యాంకాక్ వెళ్లనున్నారు. బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ-సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ ( బిమ్ స్టెక్ ) సదస్సులో పాల్గొనడం ప్రధాన అంశం.

కూటమి కీలక భేటీ

బిమ్ స్టెక్ కూటమిలో మిగతా 2లో



2 లో

## తీవ్ర విషాదం... భూకంపం తీవ్రతకు కుప్పకూలిన వెయ్యి పడకల ఆసుపత్రి

మయన్మార్, థాయ్ లాండ్ ను వణికించిన భూకంపం

మయన్మార్ రాజధానిలో కుప్పకూలిన వెయ్యి పడకల ఆసుపత్రి

## 'ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా'

- స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో విజయంపై వైఎస్ జగన్ హర్షం
- ఎల్లప్పుడూ పార్టీకి వెన్నుముకలా నిలుస్తున్న కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్
- పార్టీ కేడర్ అభినందనలు తెలిపిన వైఎస్ జగన్



తాడేపల్లి : స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఈ మేరకు వైఎస్ జగన్ తన సోషల్ మీడియా అకౌంట్'ఎక్స్' ద్వారా వైఎస్సార్‌సీపీ విజయంపై హర్షం వ్యక్తం చేశారు.'స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు పనిచేయటం హర్షించదగ్గ విషయం. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఎలాంటి మిగతా 2లో



## మయన్మార్‌ను అన్ని విధాలుగా ఆదుకుంటాం : ప్రధాని మోదీ

- మయన్మార్ ను కుదిపేసిన భూకంపంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం
- ఓ భవనం కూలడంతో శిథిలాల కింద 50 మంది చిక్కుకున్నారు
- భూమి లోపల.. పది కిలోమీటర్ల మేర భూకంపం

2 లో

### బ్రిటీష్ వాళ్లు ఒక్క ఇంగ్లీష్ ని మాత్రమే వదిలేసి...

# అంతా తీసుకుపోయారు

## యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోంది

- కమ్యూనికేషన్ రంగంలో ప్రైవేట్ సంస్థల ఎంట్రీ గేమ్ ఛేంజర్
- అందరం కలిసి కృషి చేస్తే ఇండియా నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటుంది
- 2014లో ప్రపంచంలో పదో ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ ఇప్పుడు ఐదో స్థానానికి చేరుకుంది
- మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాలలో నెంబర్ వన్ గా ఉంది
- మద్రాస్ ఐఐటీలో 35 నుంచి 40 శాతం మంది తెలుగు విద్యార్థులే ఉన్నారు




## IIT మద్రాస్ లో చంద్రబాబు క్రేజ్

### మైక్ అందుకోగానే హోరెత్తిన ఆడిటోరియం

అమరావతి: కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2014లో ప్రపంచంలో పదో ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ ఇప్పుడు ఐదో స్థానానికి చేరుకుందని చెప్పారు. యావత్ ప్రపంచం ఇప్పుడు భారత్ వైపే చూస్తోందని అన్నారు. మద్రాస్ ఐఐటీలో నిర్వహించిన 'ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్ 2025' కార్యక్రమానికి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాలలో నెంబర్ వన్ గా ఉందని చంద్రబాబు కితాబునిచ్చారు. ఎన్నో రకాల ఆన్ లైన్ కోర్సులు కూడా అందిస్తోందని చెప్పారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ లలో 80 శాతం సక్సెస్ అవుతున్నాయని తెలిపారు. స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాన్ని అందుకుందని చెప్పారు. మద్రాస్ ఐఐటీలో 35 నుంచి 40 శాతం మంది తెలుగు విద్యార్థులే ఉన్నారని అన్నారు. ఐఐటీలను స్థాపించడం దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగు అని చెప్పారు. మిగతా 2లో




### బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఫలితమే

# తెలంగాణకు బీవైడీ..

- 2023లోనే 10 బిలియన్ డాలర్ల పెట్టుబడికి బీవైడీ, ఒలెక్ట్రా అంగీకారం కుదుర్చుకున్నాయి
- బీవైడీ కంపెనీ రాష్ట్రానికి రావడం ఫార్ములా-ఈ రేసు ప్రత్యక్షఫలితం
- బీవైడీ రాకకు ఏండ్ల తరబడి కష్టపడిన అందరికి ఎక్స్ వేదికగా అభినందనలు



హైదరాబాద్: రాష్ట్రానికి బీవైడీ కార్ల సంస్థ పెట్టుబడి రావడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతోషం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాల వల్లే రాష్ట్రానికి బీవైడీ సంస్థ వచ్చిందన్నారు. 2023లోనే 10 బిలియన్ డాలర్ల పెట్టుబడికి బీవైడీ, ఒలెక్ట్రా అంగీకారం కుదుర్చుకున్నాయని చెప్పారు. బీవైడీ కంపెనీ రాష్ట్రానికి రావడం ఫార్ములా-ఈ రేసు ప్రత్యక్షఫలితమని వెల్లడించారు. బీవైడీ రాకకు ఏండ్ల తరబడి కష్టపడిన అందరికి ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. 'బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితోనే తెలంగాణకు మిగతా 2లో

## పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా కుదరదు: కేంద్రం

### కృష్ణానదీ జలాలపై తెలంగాణ, ఏపీ మధ్య వివాదం

దిల్లీ: పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలంటూ తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. కృష్ణానదీ జలాలపై తెలంగాణ, ఏపీ మధ్య వివాదం కోర్టులో ఉన్న నేపథ్యంలో జాతీయ హోదా సాధ్యం కాదని జల్‌శక్తి శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను తిరిగి పంపినట్లు లోక్‌సభకు కేంద్రం వెల్లడించింది. 2024 డిసెంబర్‌లోనే ఈ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపింది. ఈ మేరకు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు జల్‌శక్తిశాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది.



## తీవ్ర విషాదం... భూకంపం తీవ్రతకు
# కుప్పకూలిన వెయ్యి పడకల ఆసుపత్రి

మయన్మార్, థాయ్ లాండ్ : భారీ భూకంపం మయన్మార్, థాయ్ లాండ్ లను వణికించింది. భూకంప తీవ్రతకు ఎన్నో భవంతులు కుప్పకూలిపోయాయి. శిథిలాల కింద ఎంత మంది ప్రాణాలు కోల్పోయారో అంచనా వేయలేని పరిస్థితి ఉంది. మరోవైపు మయన్మార్ రాజధాని నేపిడాలో వెయ్యి పడకల ఆసుపత్రి కుప్పకూలింది. ఎక్కువ ప్రాణ నష్టం, అత్యధికంగా క్షతగాత్రులు ఇక్కడే ఉంటారని భావిస్తున్నారు. ఈ ఆసుపత్రిని కొత్తగా నిర్మించారు. ఇంకా పేరు కూడా పెట్టలేదు. ఆసుపత్రి శిథిలాల్లో తమ ఆత్మీయుల కోసం ఎంతో మంది గాలిస్తున్నారు. ఈ ప్రాంతంలో తీవ్ర ఆందోళన నెలకొంది. థాయ్ లాండ్, మయన్మార్ తో పాటు ఇండియా, చైనా, బంగ్లాదేశ్, వియత్నాం సహా పలు తూర్పు ఆసియా దేశాల్లో ప్రకంపనలు వచ్చాయి. 7.7, 6.4, 4.9 తీవ్రతతో మూడు భూకంపాలు వచ్చాయి. మయన్మార్ లోని మాండలేలో మసీదు కూలి దాదాపు 20 మంది ప్రాణాలు కోల్పోయారు. టవుంగూలో పునరావాస కేంద్రం కుప్పకూలి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. రెండు దేశాల్లో సహాయక కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. భారీ సంఖ్యలో ప్రాణనష్టం జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. శిథిలాలు తొలగిస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్..
## డీఏ 2 శాతం పెంపుకు కేబినెట్ ఆమోదం

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం) 2 శాతం పెంచింది. డీఏ పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. తాజా నిర్ణయంతో జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నది. ఇందులో 48లక్షల మంది ఉద్యోగులు, 67లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. ప్రస్తుతం 7వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఉద్యోగుల జీతభత్యాలు నిర్ణయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జూలైల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జూలై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. గతేడాది అక్టోబర్‌లో దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సరవించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.

## మయన్మార్‌ను అన్ని విధాలుగా ఆదుకుంటాం : ప్రధాని మోదీ



ఢిల్లీ : మయన్మార్ ను కుదిపేసిన భూకంపంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మయన్మార్‌ను అన్ని విధాలుగా ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. మయన్మార్, థాయ్‌లాండ్‌లను భూకంపం కుదిపేసింది. భూకంపం ధాటికి భవనాలు ఊగాయి. బహుళజాతి భవనాలు నేల మట్టమయ్యాయి. ఓ భవనం కూలడంతో శిథిలాల కింద 50 మంది చిక్కుకున్నారు. నేల మట్టమైన భవనాల కింద వేలాది మంది ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ భూకంపంతో వేలాది భారీ నిర్మాణాలు నేల మట్టమయ్యాయి. భారీ ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్‌లో వరుసగా స్వల్ప వ్యవధిలో రిక్టర్ స్కేలుపై 7.7,6.4 భూకంప తీవ్రత నమోదైంది. ఆ భూకంపంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మయన్మార్‌ను ఆదుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు. అందరి భద్రత, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నట్లు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. భూకంపం ప్రభావం నేపథ్యంలో మయన్మార్, థాయిలాండ్ దేశాలతో కేంద్రం సంప్రదింపులు జరుపుతుంది. అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధమైంది.

భూమి లోపల.. పది కిలోమీటర్ల మేర భూకంపం

మయన్మార్ వాయువ్య భాగమైన సాగైంగ్‌కు 16కిలోమీటర్ల దూరంలో 10కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపింది. మయన్మార్‌లో గతంలో కూడా సాగైంగ్‌కు భూకంపాలు సంభవించిన చరిత్ర ఉంది. ఈసారి కూడా అదే ప్రాంతంలో భూకంపం రావడం గమనార్హం.

# త్రిభాషా సూత్రాన్ని అంగీకరించేది లేదు

తమిళనాడు: జాతీయ విద్యావిధానంలోని త్రిభాషా సూత్రాన్ని, నియోజవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)ను తమిళ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వంపై ద్రవిడ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. తాజాగా త్రిభాషా సూత్రాన్ని, డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తూ సినీ హీరో విజయ్ పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) తీర్మానాలు చేసింది. తమిళనాడులోని తిరువన్మయూర్ లో టీవీకే తొలి జనరల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో పార్టీ అధినేత విజయ్ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో వక్ఫ్ సవరణ బిల్లుతో సహా మొత్తం 17 తీర్మానాలను పార్టీ ఆమోదించింది. జాతీయ విద్యావిధానంలోని మూడు భాషల విధానం ఫెడరలిజానికి విరుద్ధమని పార్టీ అభిప్రాయపడింది. త్రిభాషా సూత్రాన్ని తాము అంగీకరించేది లేదని తెలిపింది. డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గుతాయని చెప్పింది. డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తామని చెప్పింది. ఇదే సమయంలో డీఎంకే ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. ఉద్యోగుల పాత పెన్షన్ పథకంపై ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలు చేసిందని విమర్శించింది. రాష్ట్రంలో డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని, దీన్ని నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమయిందని దుయ్యబట్టింది. శ్రీలంక అరెస్ట్ చేసిన భారతీయ మత్స్యకారుల అంశంపై స్పందిస్తూ... మత్స్యకారులకు టీవీకే అండగా ఉంటుందని తెలిపింది.

## బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఫలితమే
# తెలంగాణకు బీవైడీ..

మొదటి పేజి తరువాయి



'బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితోనే తెలంగాణకు బీవైడీ సంస్థ వచ్చింది. నాడు బీఆర్ఎస్ చేసిన కృషి.. నేడు ఫలితించింది. దిగ్గజ కంపెనీ భారీ పెట్టుబడితో యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయి. ఫార్ములా-ఈ రేసు నిర్వహణతో ప్రపంచం దృష్టిని తెలంగాణ ఆకర్షించింది. ప్రభుత్వాలు మంచి విధానాలు ప్రవేశపెడితే నీచమైన రాజకీయాలను అధిగమించి మంచి ఫలితాలు వస్తాయి. తాము ప్రవేశపెట్టిన తెలంగాణ మొబిలిటీ వ్యాలీ, ఈవీ విధానం వల్లే ఈ రోజు బీవైడీ తెలంగాణకు వచ్చింది. తెలంగాణ మొబిలిటీ వ్యాలీ, ఈవీ పాలసీ భాగంగానే ఫార్ములా-ఈ రేస్‌ను నిర్వహించాం. తమ విధానాల వల్లే తెలంగాణకు ఇంత భారీ పెట్టుబడి వచ్చింది. ఈ పెట్టుబడి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు.' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## మహిళలు తలుచుకుంటే
# ఏదైనా చేయగలరు

మొదటి పేజి తరువాయి



ఈ కేంద్రంలో కెఫటేరియా, పార్కు ఉన్నాయని, అవి కూడా మహిళల నేతృత్వంలోనే కొనసాగు తాయని అన్నారు. ఈ కేంద్రాన్ని మహిళలు నడుపడం అద్భుతంగా ఉంటుందని చెప్పారు. పురుషులు తరచూ మహిళల శక్తిని తక్కువ అంచనా వేస్తుంటారని, కానీ మనం తలుచుకుంటే ఏదైనా చేయగలమని గ్రామానికి చెందిన మహిళలను ఉద్దేశించి ప్రియాంకాగాంధీ వ్యాఖ్యానించారు. ఇంటిని, కుటుంబాన్ని మనం అద్భుతంగా నడుపుతున్నామని, మనం ఏ పనిచేసినా, అది కార్యాలయంలో అయినా, వ్యాపారంలో అయినా అంకితభావంతో చేస్తామని చెప్పారు. తన్విహాల్ పంచాయతీ ఏరియా మంచి పర్యాటక ప్రాంతమని, ఈ ఏరియాలో సహజ అందాలు అద్భుతంగా ఉన్నాయని, ఇలాంటి ఏరియాలో మహిళకు సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడం తనకు సంతోషంగా ఉందని చెప్పారు.

# వచ్చే ఖరీఫ్ నాటికి మరింత సమర్ధవంతంగా ధాన్యం కొనుగోళ్లు

విజయవాడ: విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ 227వ బోర్డు సమావేశం మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంస్థ అభివృద్ధికి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలను మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ఖరీఫ్ సీజన్‌లో 5,61,216 మంది రైతుల నుంచి 35,48,724 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, దీనికి గాను రూ.8,138 కోట్ల నగదును రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నాటికి ధాన్యం కొనుగోలును మరింత సమర్ధవంతంగా నిర్వహించడానికి ఆర్ఎస్కేలకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. ఏప్రిల్ నెల నుంచి రబీ కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న దీపం-2 పథకం గురించి మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని తెలిపారు. మొదటి ఉచిత సిలిండర్ పొందేందుకు 2025 మార్చి 31 వరకు గడువు ఉందని, ఇప్పటివరకు 98 లక్షల మంది లబ్ధిదారులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని ఆయన పేర్కొన్నారు. ఈ సిలిండర్లను నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకోవచ్చని, పట్టణ ప్రాంతాల్లో 24 గంటల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లో గ్యాస్ డెలివరీ చేయబడుతుందని తెలిపారు. డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన మొత్తం లబ్ధిదారుల ఖాతాలో తిరిగి జమ చేయబడుతుంది. ఈ పథకానికి సంబంధించిన సమస్యలు లేదా సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1967కు కాల్ చేయాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, భద్రతను మెరుగుపరిచేందుకు ప్రైవేటు గోడౌన్ల వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీని ద్వారా గోడౌన్లలోని సరుకు నిల్వలను టెక్నాలజీ ద్వారా పర్యవేక్షించవచ్చు. అంతేకాకుండా, ప్రతి గోడౌన్ పైభాగంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం కోసం హాస్టల్స్‌కు 1.14 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అందిస్తున్నట్లు మంత్రి నాదెండ్ల తెలిపారు. తృణధాన్యాల వినియోగం పెంచేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, త్వరలో చౌక ధరల దుకాణాల ద్వారా రాగులు, కొర్రలు, సజ్జలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలను త్వరలో ప్రకటిస్తామని, తృణధాన్యాల ఉత్పత్తిని పెంచేందుకు రైతులకు అవగాహన కల్పిస్తామని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, ఎండీ మంజీర్ జిలాని, కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ సభ్యులు బోడపాటి శ్రీధర్, కడాలి ఈశ్వరి, పద్మజ, ఆనంద్, కోటి, పట్టాభి, తోట పార్ధసారథి, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం సంచలనం.. ఇక మీ మెసేజ్‌లు అన్నీ చదివేస్తారు

న్యూఢిల్లీ: మరికొద్ది రోజుల్లో కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుంది. అలాంటి వేళ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. మీ అకౌంట్ ఖాతాలకు వాట్సప్, ఈ మెయిల్‌తోపాటు టెలిగ్రాఫ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చని తెలిపారు. అయితే వాటిని ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఓ కంట కనిపెడతారని చెప్పారు. ఆదాయపు పన్ను బిల్లు -2025ను అనుసరించి ఈ తరహా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. లోక్‌సభలో ఆమె మాట్లాడుతూ.. ఈ కొత్త బిల్లు వల్ల కొత్త సాంకేతికతతో పన్ను అమలుకు సంబంధించని వివరాలను ఆమె వివరించారు. క్రిప్టోకరెన్సీ వంటి వర్చువల్ ఆస్తులు విస్మరించబడకుండా చూసుకోవడానికి ఇది సహాయపడుతుందన్నారు. డిజిటల్ ఖాతాల నుండి వచ్చే ఆధారాలను అధికారులు కోర్టులో పన్ను ఎగవేతను నిరూపించడంతోపాటు పన్ను ఎగవేత ఖచ్చితమైన మొత్తాన్ని లెక్కించడానికి ఈ ఆధారాలను అందిస్తాయన్నారు.

ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో ఆదాయపు పన్ను బిల్లు -2025ను కేంద్రం తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వం లెక్కల్లో చూపని నగదు, చట్టవిరుద్ధ కార్యకలాపాలను గుర్తించడానికి ఈ బిల్లు అనుమతి ఇస్తుందన్నారు. అక్రమ కార్యకలాపాల కోసం వినియోగిస్తున్న లెక్కల్లో చూపని నగదును గుర్తించేందుకు ఈ బిల్లు ఉపయోగపడుతుందని ఆమె వివరించారు. మొబైల్ ఫోన్లలో ఎన్‌క్రిప్ట్ చేసిన సందేశాలు రూ. 250 కోట్ల లెక్కల్లో లేని నగదును బయటపెట్టాయని గణాంకాలతో సహా ఆమె వివరించారు. అలాగే వాట్సాప్ సందేశాలతో క్రిప్టో ఆస్తులకు సంబంధించిన ఆధారాలు గుర్తించినట్లు తెలిపారు. వాట్సాప్ కమ్యూనికేషన్‌లో రూ. 200 కోట్లు లెక్కల్లో లేని నగదును వెలికి తీయడానికి సహాయ పడిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇక గూగుల్ మ్యాప్స్.. నగదును దాచడానికి తరచు సందర్శించే ప్రదేశాలను గుర్తించడంలో సహాయపడిందని ఆమె వివరించారు. బినామీల ఆస్తి యాజమాన్యాన్ని నిర్ణయించడానికి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను సైతం విశ్లేషించామన్నారు. కొత్త బిల్లుతో వాట్సాప్, టెలిగ్రామ్, ఈ మెయిల్ వంటి డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫారమ్‌లను యాక్సెస్ చేసే హక్కును ఆదాయపు పన్ను శాఖ అధికారులకు కల్పిస్తుందని ఆర్థిక మంత్రి వివరించారు. ఇవి కాకుండా అదనంగా, ఆర్థిక లావాదేవీలను దాచడానికి ఉపయోగించే వ్యాపార సాఫ్ట్‌వేర్‌తోపాటు సర్వర్‌లను కూడా ప్రభుత్వం యాక్సెస్ చేస్తుందని స్పష్టం చేశారు. వెల్లడించని ఆదాయం తాలుక వ్యవహారాలను ఈ బిల్లు వెలుగులోకి తీసుకు వస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఆదాయపు పన్ను శాఖ సోదాలు, నగదు స్వాధీన సమయంలో.. వర్చువల్ డిజిటల్ స్థలాలను యాక్సెస్ చేయడానికి ఆ శాఖ అధికారులకు అనుమతి ఇస్తుందన్నారు. ఇది ఈ మెయిల్ సర్వర్‌లు, సోషల్ మీడియా ఖాతాలు, ఆన్‌లైన్‌లో పెట్టుబడితోపాటు వాణిజ్య ప్లాట్‌ఫారమ్‌లు, ఆస్తి యాజమానుల వివరాలను నిల్వ చేసే వెబ్‌సైట్‌లను కవర్ చేస్తుందని సోదాహరణగా ఆమె వివరించారు. కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025, ఫిబ్రవరి 13వ తేదీన లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

# 11రోజుల్లో 12 బిల్లులు..మూడు తీర్మానాలు..

మొదటి పేజి తరువాయి



3 లక్షల 5 వేల కోట్ల రూపాయిల పైగా అంచనా వ్యయంతో వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26 కు బడ్జెట్ ను ఆమోదించింది. ఇందుకు అవసరమయిన ద్రవ్య వినియోగ బిల్లు 2025 ను అధికార ప్రతిపక్షాల సభ్యులు తీవ్ర వాదోపవాదల మధ్య మూజు వాణీ ఓటుతో ఆమోదించింది.

సభలో ఈ బిల్లులకు ఆమోదం

సమావేశాల్లో కొన్ని కీలక బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించారు. తెలంగాణ వెనుక బడిన తరగతుల, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల రిజర్వేషన్ల్ బిల్లు 2025, స్థానిక సంస్థలు, ఉద్యోగ విద్యారంగాల్లో వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ మరో బిల్లునూ ఆమోదించింది. ఇంకా తెలంగాణా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ బిల్లు 2025 ద్వారా ఎస్సి లో 59 కులాల వర్గీకరణ కు ఆమోదం తెల్పింది.

మానవ అవయవాలు కణజాల చట్టానికి ఆమోదం

కేంద్ర చట్టాలకు అనుగుణంగా, మానవ అవయవాలు-కణజాల చట్టం 2025 కూ ఆమోదం తెలిపి, అవయవ మార్పిడి చట్టాలను కేంద్ర చట్టాలకు అనుగుణంగా మార్పులు చేసేందుకు మార్గం సుగమం చేసింది. కొన్ని గ్రామాలను మునిసిపాలిటీలలో విలీనం చేసి పాలన సౌలభ్యాన్ని మెరుగు పరచటానికి పురపాలక, పంచాయితీ రాజ్ చట్టాలలో మార్పులు ప్రతిపాదించిన బిల్లులను కూడా ఆమోదించింది.

డీలిమిటేషన్ పై తీర్మానం

బిఆర్ఎస్ సభ్యులు జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు గాను సమావేశాలనుంచి సస్పెండ్ అయ్యారు. ఇక డీలిమిటేషన్ విధి విధానాలను దక్షిణాది రాష్ట్రాలకు నష్టం కలుగని విధంగా మార్చాలనీ కేంద్రాన్ని కోరుతూ శాసన సభలో డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా తీర్మానం చేసింది. బంజారా, లంబాడ ప్రజలు మాట్లాడే గోర్ బోలి భాషను రాజ్యాంగం 8 వ షెడ్యూలులో చేర్చాలని ప్రతిపాదిస్తూ మరో తీర్మానం చేశారు.

## ఇది పూజారి ఇచ్చిన రింగ్ కాదమ్మా!: సీఎం చంద్రబాబు



మద్రాస్ : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మద్రాస్ ఐఐటీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఐటీ విద్యార్థిని సృజన... సీఎం చంద్రబాబును ఓ ప్రశ్న అడిగింది. తాను తెలంగాణలోని కరీంనగర్ కు చెందిన అమ్మాయినని పరిచయం చేసుకున్న సృజన... ప్రతి ఇంట్లో టెక్నాలజీ డెవలప్ అవ్వాలి, ప్రతి ఒక్కరూ ఏఐ, ఎంఎల్ (మెషీన్ లెర్నింగ్) నేర్చుకోవాలి అన్నారు కదా... ఏఐ, తదితర టెక్నాలజీలను మరింత అభివృద్ధి పరిచేందుకు విద్యావ్యవస్థను ఎలా ముందుకు తీసుకెళ్లాలనుకుంటున్నారు? అటువంటి విద్యా వ్యవస్థల్లో ఐఐటీలను ఎలా భాగస్వాములను చేస్తారు? అని ప్రశ్నించింది. అందుకు చంద్రబాబు బదులిచ్చారు. నువ్వు ఎప్పుడు పుట్టావమ్మా అని అ అమ్మాయిని అడిగారు. ఆ అమ్మాయి 1997లో సర్ అని వెల్లడించింది. అయితే నువ్వు పుట్టడానికి రెండేళ్ల ముందే సీఎంను అయ్యాను.... నీది ఏ జిల్లా అని అడిగారు. కరీంనగర్ అని ఆ విద్యార్థిని వెల్లడించింది. అక్కడ్నించి చంద్రబాబు తన ప్రసంగం కొనసాగించారు. "నువ్వు హైదరాబాద్ ను చూసి ఉంటావు... ఎంత డెవలప్ అయిందో తెలుసు కదా. ఎవరికైనా సరే ఆలోచనలు అనేవి ఉండాలి... వాటిని ఆచరణలో పెట్టాలి. భవిష్యత్ అంతా క్వాంటమ్ కంప్యూటింగ్ రంగానిదే. ఐటీ గురించి పెద్దగా ఎవరికీ తెలియని రోజుల్లో నేను ఐటీ గురించి మాట్లాడాను. ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటింగ్ అంటే చాలామందికి తెలియదు. ప్రస్తుతం భారతదేశంలో 68 శాతం మంది ఏఐని ఉపయోగిస్తున్నారు. అంతెందుకు... హైదరాబాద్ ను ఎవరు డెవలప్ చేశారు? అని గూగుల్ అంకుల్ ని అడగండి... ఏఐ సాయంతో సమాధానం వస్తుంది. చాలామంది తెలిసో, తెలియకో ఏఐని వినియోగిస్తుంటారు. రియల్ డేటా ఉండాలే కానీ ఏదైనా సాధ్యమే. ఇప్పుడన్నీ సెన్సార్ల సాయంతో అనేక పనులు చక్కబెడుతున్నాం. శరీరంలో గ్లూకోజ్ శాతం ఎంత ఉందో కూడా సెన్సార్లు చెప్పేస్తాయి. దాన్నిబట్టి మనం ఆహారం తీసుకుంటే సరిపోతుంది. నా చేతి వేలికి ఉన్న రింగ్ చూడండి... ఇది ఏ పూజారి ఇచ్చిన ఉంగరమో కాదు... ఏ మూఢ నమ్మకాలతో ధరించిన వస్తువో కాదు. ఇదొక మానిటరింగ్ డివైస్. ఉదయం లేవగానే నా శరీరం సంసిద్ధతను ఈ రింగ్ చెప్పేస్తుంది. స్లీప్ స్కోర్, హార్ట్ బీట్... ఇలా అనేక అంశాలను ఈ రింగ్ వెల్లడిస్తుంది. దాన్ని బట్టి నేను నడుచుకుంటాను" అని వివరించారు.

# ఏప్రిల్ 3 న థాయ్‌లాండ్.. శ్రీలంకలో మోదీ పర్యటన..

మొదటి పేజి తరువాయి

కూటమి కీలక భేటీ

బిమ్ స్టెక్ కూటమిలో భారతదేశం, శ్రీలంక, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్, భూటాన్ దేశాలు సభ్యులు.2018లో ఖాట్మండులో 4వ బిమ్ స్టెక్ సదస్సు జరిగింది. 5వ బిమ్ స్టెక్ సమావేశం 2022 మార్చి 22న శ్రీలంకలో వర్చువల్‌గా జరిగింది.ఈసారి 6వ బిమ్ స్టెక్ సమావేశం ముఖాముఖిగా జరుగుతోంది, దీంతో ప్రాంతీయ సహకారం మరింత బలోపేతం కానుంది.భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, ఆహారం, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై దేశాధినేతలు చర్చించనున్నారు.

### థాయ్‌లాండ్ పర్యటన

బిమ్ స్టెక్ ఏప్రిల్ 3, 4 తేదీల్లో బ్యాంకాక్‌లో జరగనున్న 6వ బిమ్ స్టెక్ సదస్సులో మోదీ పాల్గొంటారు. 'మహాసాగర్ పాలసీ' కింద ప్రాంతీయ సహకారం పెంపొందించడం ప్రధాన లక్ష్యం. మోదీ థాయ్‌లాండ్ ప్రధానమంత్రి పేటోంగ్టార్న్‌తో సమావేశమై ద్వైపాక్షిక సహకారం, వాణిజ్య అంశాలపై చర్చిస్తారు. భారత ఫస్ట్ నైబర్‌హుడ్ పాలసీ, యాక్ట్ ఈస్ట్ పాలసీ, ఇండో-పసిఫిక్ వ్యూహం ఫలించే విధంగా ఈ పర్యటన ఉండనుంది.



### శ్రీలంక పర్యటన

ప్రధాని మోదీ శ్రీలంక అధ్యక్షుడు అనురకుమార దిశనాయకేను కలవనున్నారు.ఇరు దేశాల మధ్య అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చలు జరగనున్నాయి.వివిధ ఒప్పందాలకు ఇద్దరు దేశాధినేతలు సంతకాలు చేయనున్నారు.భారతదేశం శ్రీలంకలో పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహకారం అందిస్తోంది, తద్వారా ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడే అవకాశముంది.

### ప్రాముఖ్యత...

బిమ్ స్టెక్ సమావేశం ద్వారా భారత్ తన వాణిజ్య వ్యూహాత్మక ప్రాధాన్యతను మరింత ముందుకు తీసుకెళ్లనుంది.ఇండో-పసిఫిక్ వ్యూహంలో భాగంగా, బిమ్ స్టెక్ సభ్య దేశాలతో భారతదేశం సంబంధాలను బలోపేతం చేసుకునే అవకాశం ఉంది. శ్రీలంకలో పర్యటన ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలపరిచే దిశగా ఉండనుంది. ఏప్రిల్ 3-6 మధ్య ప్రధాని మోదీ థాయ్‌లాండ్, శ్రీలంక పర్యటన,6వ బిమ్ స్టెక్సదస్సులో పాల్గొనడం, ప్రాంతీయ సహకారం పెంపొందించడంపై దృష్టి థాయ్‌లాండ్ ప్రధానమంత్రి, శ్రీలంక అధ్యక్షుడితో ద్వైపాక్షిక చర్చలు, భద్రత, వాణిజ్యం, అభివృద్ధి ప్రాజెక్టులపై ఒప్పందాలు.ఈ పర్యటన ద్వారా భారతదేశం,బిమ్ స్టెక్ ప్రాంతంలో తన నాయకత్వ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## 'ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన
# మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా'

మొదటి పేజి తరువాయి



స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఎలాంటి బలం లేకపోయినా.. చంద్రబాబు గారు అధికార అహంకారాన్ని చూపి, పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసినా..కేసులు పెట్టినా, ఆస్తులు ధ్వంసం చేస్తామని, బంధువుల ఉద్యోగాలు తీసేస్తామని..జీవనోపాధి దెబ్బతీస్తామని భయపెట్టినా, ఎన్ని ప్రలోభాలు పెట్టినా వాటన్నింటినీ బేఖాతరు చేస్తూ మన పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ధైర్యంగా నిలబడి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకున్నారు.

### స్థానిక సంస్థల ఉపఎన్నికలపై వైఎస్ జగన్ ట్వీట్

విలువలకు, విశ్వసనీయతకు పట్టం కడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, నాయకులను చూసి గర్వపడుతున్నాను. క్లిష్ట సమయంలో వీరు చూపించిన ధైర్యం పార్టీకి మరింత ఉత్తేజాన్ని ఇచ్చింది. ఈ ఎన్నికలను సమన్వయ పరుస్తూ గెలుపునకు బాటలు వేసిన వివిధ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు, జిల్లా అధ్యక్షులు, రీజినల్ కో-ఆర్డినేటర్లు మరియు పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది అందర్నీ అభినందిస్తున్నాను. పార్టీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎల్లప్పుడూ వెన్నుముకలా నిలుస్తున్న కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్' అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## బ్రిటీష్ వాళ్లు ఒక్క ఇంగ్లీష్ ని మాత్రమే వదిలేసి... అంతా తీసుకుపోయారు



దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగు అని చెప్పారు. 1991లో తీసుకొచ్చిన సంస్కరణలతో భారత్ అభివృద్ధి బాట పట్టిందని చంద్రబాబు అన్నారు. అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు చేపట్టిందని... ఆ తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని చెప్పారు. బ్రిటీష్ వాళ్లు ఒక్క ఇంగ్లీష్ ను మాత్రమే మనకు వదిలేసి... మన దేశం నుంచి అంతా తీసుకుపోయారని అన్నారు. 1990లలో కమ్యూనికేషన్ రంగంలో బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ మాత్రమే ఉండేవని... ఆర్థిక సంస్కరణల తర్వాత ప్రైవేట్ సంస్థల ఎంట్రీ ఇవ్వడం ఒక గేమ్ ఛేంజర్ అని చెప్పారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ను కలుస్తానని చెప్పినప్పుడు రాజకీయ నాయకులతో తనకు సంబంధం లేదని ఆయన చెప్పారని... ఆ తర్వాత ఆయనను ఒప్పించి అపాయింట్ మెంట్ తీసుకున్నానని, 45 నిమిషాలు మాట్లాడానని తెలిపారు. హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ కంపెనీ పెట్టాలని కోరానని చెప్పారు. ఇప్పుడు అదే మైక్రోసాఫ్ట్ కు తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల సీఈవోగా ఉన్నారని కొనియాడారు. మన దేశానికి ఉన్న గొప్ప వరం జనాభా అని చంద్రబాబు చెప్పారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్యను ఎదుర్కొంటున్నాయని... మన దేశానికి మరో 40 ఏళ్ల వరకు ఆ సమస్య లేదని అన్నారు. అందరం కలిసి కృషి చేస్తే త్వరలోనే భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని చెప్పారు.

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
www.arunaprabha.com

## సంపాదకీయం

# నాలుగు చక్రాల బుల్డోజర్ న్యాయం

## (విశ్లేషణ)

దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఇప్పుడు బుల్డోజర్ న్యాయం నాలుగు చక్రాలపై విచ్చలవిడిగా నడుస్తోంది. దీనికి బ్రేకులు లేవు. న్యాయస్థానాలు ఇచ్చిన ఆదేశాలు అందేలోగా ఈ బుల్డోజర్ అంతా నేలమట్టం చేసి ఎంచక్కా వెళ్లిపోతుంది. దీని చక్రాల కింద శిథిలమైన నివాసాల పునాదులు ఎందరినో నిరాశ్రయులను చేస్తున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే ఇలాంటి దారుణ సంఘటనలు జరగడం విశేషం. మహారాష్ట్రలో గత వారం రోజుల్లో కొన్ని వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణలు నిందితుల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేయడానికి దారితీశాయి. కోర్టునుంచి స్టే వచ్చేలోగా కొన్ని గంటల్లోనే ఇళ్లు నేలమట్టం కావడం చర్చనీయాంశం అవుతోంది. కమలనాథుల ఏలుబడిలో కోర్టు ఉత్తర్వులకు కూడా విలువ లేకుండా పోయిందా? అన్న ప్రశ్న తలెత్తక మానదు. మహారాష్ట్రలోని శంభాజీనగర్‌లో 18వ శతాబ్దానికి చెందిన మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని ఒక వర్గనుంచి డిమాండ్లు ఎక్కువ కావడం, దానిని మరోవర్గం వ్యతిరేకించడం, ఈలోగా మతపరమైన వస్తువులు దహనం చేసినట్టు కొంతమంది సామాజిక మాధ్యమాల ద్వారా వదంతులు వ్యాప్తి చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. మైనారిటీ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు ఫరీమ్ ఖాన్, మరో నిందితుడు యూసఫ్ షేక్ ఈ వదంతులు వ్యాప్తి చేశారని పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అంతేకాదు వారి నిర్మాణాలను కూల్చివేయడానికి సిద్ధమయ్యారు. దీంతో వీరు ముంబై హైకోర్టును ఆశ్రయించగా కోర్టునుంచి స్టే ఉత్తర్వులు వచ్చేలోపుగానే ఫరీమ్ ఖాన్ ఇళ్ల నిర్మాణాలన్నీ బుల్డోజర్‌తో కూల్చివేశారు. మరో నిందితుడు యూసఫ్ షేక్ ఇళ్లనిర్మాణం మాత్రం కోర్టు ఆదేశాలతో కూల్చకుండా అధికారులు ఆపేశారు. దీనిపై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇళ్ల యజమానులను విచారించకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడాన్ని తప్పుపట్టింది. కూల్చివేతలు చట్టవిరుద్ధంగా జరిగినట్టు నిరూపణ అయితే జరిగిన నష్టపరిహారం అధికారులు చెల్లించవలసి వస్తుందని హెచ్చరించింది. ఇదే విధంగా మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండేను ద్రోహి అని ప్రముఖ స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా వ్యాఖ్యానించడంతో ఆయన ప్రదర్శన ఇచ్చిన హాబిటాట్ క్లబ్ నిర్మాణాన్ని బృహన్ ముంబై కార్పొరేషన్ కూల్చివేసింది. దీన్ని బట్టి పాలకవర్గాలను తీవ్రంగా వ్యతిరేకించే వారి ఇళ్లు బుల్డోజర్లతో నేలమట్టం కాకతప్పదు అన్న ఒక హెచ్చరిక ప్రజలకు అందుతోంది. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వం లోని ప్రభుత్వం మొదలు పెట్టిన ఈ బుల్డోజర్ న్యాయం ఉత్తరప్రదేశ్‌ను దాటి మధ్యప్రదేశ్‌లోకి తరువాత మహారాష్ట్ర వంటి కమలనాథుల పాలిత రాష్ట్రాల్లోకి కార్చిచ్చులా వ్యాపిస్తోంది. అక్రమ నిర్మాణాలు కావచ్చు లేదా నిందితులు నేరస్థులు కావచ్చు.. అన్నిటికీ బుల్డోజర్ తీర్పు చెప్పడం మన ప్రజాస్వామ్య దేశం లో ఎంతవరకు న్యాయం? 2022లో సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోకుండా ఢిల్లీ జహంగీర్‌పురిలో ఉత్తర ఢిల్లీ నగరపాలక సంస్థ బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం సంచలనం కలిగించింది. ముస్లింలపై విద్వేషకాండే ఈ కూల్చివేతలకు కారణం. లౌజిహాద్, హిజాబ్ వ్యతిరేకత వంటి కుట్రలు, కుయుక్తుల తర్వాత అల్లర్లలో పాల్గొన్నారన్న సాకు చూపించి ముస్లింల నివాసాలను నేలమట్టం చేసేశారు. మధ్యప్రదేశ్‌లో కూడా ఇలాంటి సంఘటనలు దారుణంగా జరిగాయి. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే దాని వెనుక ఉన్న కారణాలేమిటో, ఎవరి ప్రమేయం ఉందో లోతుగా దర్యాప్తు చేసి నిజాల నిగ్గుతేల్చడం, ఆ తరువాత న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులను శిరసావహించడం పాలకవర్గాల ప్రథమ కర్తవ్యం. కానీ ఎలాంటి విచారణ లేకుండా కేవలం మతోన్మాదంతో ఆటవిక న్యాయం అనుసరించడం నాగరికుల లక్షణం కాదు. దేశంలో మత సామరస్యాన్ని కాపాడాలనీ, విద్వేషాలను రగిలించకూడదనీ, లౌకికవాదం ముఖ్యమని రాజ్యాంగం చెబుతోంది. కానీ కొంతమంది పాలకులకు ఇది తలకెక్కడం లేదు. తమను ఎవరు విమర్శించినా, పాలనలోని లోపాలను ఎత్తిచూపినా తట్టుకోలేకపోతున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు తన లోపాలను ఎత్తిచూపే ఆర్‌కె లక్ష్మణ్ కార్టూన్ ఏదైనా ఒకరోజు రాకపోతే ఫోన్ చేసి అడిగేవారట. ఆ కార్టూన్ ద్వారా తమ పాలనలోని లోపాలను సరిదిద్దుకునే వారట. లోపాలను అంగీకరించడం, హాస్యాన్ని, ఆనందంగా ఆస్వాదించడం, వ్యంగ్య వ్యాఖ్యల్లోని భావాలను అర్థం చేసుకోవడం తదితర ఉదాత్త లక్షణాల నాయకులు ఇప్పుడు కనిపిస్తారా? స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా హాస్య ప్రదర్శనలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను గద్దార్ (ద్రోహి) అని వ్యాఖ్యానించడం ఇప్పుడు పెద్ద రాద్ధాంతంగా తయారైంది. ఆ సెటైర్ అర్థమైంది కానీ దేనికైనా పరిమితి ఉండాలని షిండే వ్యాఖ్యానించారు.

ఇది షిండే వ్యాఖ్య వరకు పరిమితం కాలేదు. ఆయన కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు. దీన్ని బట్టి మనకు అర్థమైనదేంటంటే పాలకుల ఒంటిమీద ఈగ కూడా వాలకూడదు. అలా జరిగితే విధ్వంసం తప్పదు. పైగా ఈ విధ్వంసాన్ని సమర్థించే నాయకులే ఎక్కువగా ఉండడం మరీ చోద్యం. బిజెపి ఎంపి, బాలీవుడ్ నటి కంగనా రనౌత్ కునాల్ కామ్రా వేదికను కూల్చడం సరైన చర్యే అని కితాబు ఇచ్చారు. కేవలం రెండు నిమిషాల ఫేమ్ కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయాలా అని విమర్శించారు. గతంలో కంగనా రనౌత్ మూవీ మాఫియా కంటే పోలీస్‌లంటేనే భయంగా ఉందని వ్యాఖ్యానించడం, దానికి ఆమె కార్యాలయంలోని కొంతభాగం కూల్చివేతకు గురికావడం తెలిసిందే. చట్టపరంగా దోషులను శిక్షించాలనే నీతికి నిలువెత్తు సమాధికట్టి బుల్డోజర్ల న్యాయం ఏలుబడి సాగిస్తుంటే ఎవరు ఆపగలరు? దీనికి పరిష్కారం చూపేది ప్రజలే !

# ఏపీలో బీజేపీ మార్క్ రాజకీయం - కీలక పరిణామాలు..!!



ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. ఏపీలో కూటమి ప్రభుత్వంలో మూడు పార్టీలు భాగస్వాములుగా ఉన్నాయి. మిత్రపక్షాలుగా ఉంటూనే సొంతంగా ఎదగాలని భావిస్తున్నాయి. ఇదే క్రమంలో ఆసక్తి కర సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. దక్షిణాదిన బలోపేతం పైన బీజేపీ ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. తెలుగు రాష్ట్రాల్లో సొంతంగా బలం పెంచుకోవటానికి ఈ సమయమే సరైనదిగా భావిస్తోంది. అందులో భాగంగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. తాజాగా ఏపీ బీజేపీ నేతలు ప్రధానితో భేటీ అయ్యారు. బీజేపీ కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోంది.

కీలక పరిణామాలు

ఏపీలో బీజేపీ కొత్త కార్యాచరణ సిద్దం చేస్తోంది. కూటమిలో భాగస్వామిగా ఉంటూనే సొంతంగా ఎదిగేలా కార్యాచరణ ఉండాలని రాష్ట్ర పార్టీ నేతలకు నాయకత్వం స్పష్టం చేసింది. మిత్రపక్ష పార్టీలతో సయోధ్యతో వ్యవహరిస్తూనే.. పార్టీ బలం పెంచుకునే ఏ అవకాశం వదులుకోవద్దని పార్టీ నాయకత్వం తేల్చి చెప్పింది. తాజాగా పార్టీ నేతలు ప్రధాని మోదీతో సమావేశం అయ్యారు. రాష్ట్రం లో కూటమి ప్రభుత్వంలో తీసుకుంటున్న నిర్ణయాలు.. తాజా రాజకీయ పరిణామాల పైన ప్రధానికి వివరించారు. ఏపీకి కేంద్రం అందిస్తున్న సాయం పైన ప్రజల్లో సానుకూలత కనిపిస్తోందని ఏపీ నేతలు చెప్పుకొచ్చారు. ఏపీకి అందిస్తున్న సాయం పైన ప్రధానికి ధన్యవాదాలు చెప్పారు.

బీజేపీ వ్యూహాలు

ఏపీలో బీజేపీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది. అయితే, వచ్చే ఎన్నికల నాటికి రాజకీయ సమీకరణాలు ఎలా ఉన్నా.. తమ బలం కోల్పోకూడదని రాష్ట్ర నేతలకు క్లారిటీ ఇస్తోంది. ఏపీ నుంచి రాజ్యసభ, ఎమ్మెల్సీ స్థానాల్లో మిత్రపక్ష పార్టీలతో పట్టు బట్టి సాధిస్తోంది. రాజ్యసభ లో ఇప్పటికే ఏపీ నుంచి ఒక సీటు దక్కించుకోగా.. తాజాగా చివరి నిమిషంలో వ్యూహాత్మకంగా వ్యవహ రించిన బీజేపీ నేతలు ఎమ్మెల్సీ సీటు సొంతం చేసుకున్నారు. వైసీపీకి చెందిన రాజ్యసభ ఎంపీ సాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానం సైతం తమకే ఇవ్వాలంటూ బీజేపీ ఇప్పటికే కూటమి మిత్రపక్ష పార్టీలకు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో రాష్ట్ర పార్టీ అధ్యక్ష పదవి పైన మంత్రాంగం చేస్తోంది.

భవిష్యత్ రాజకీయం

ఏపీ బీజేపీ అధ్యక్షురాలుగా ఉన్న పురందేశ్వరి స్థానంలో కొత్త చీఫ్ నియామకం పైన బీజేపీ నేతలు ఇప్పటికే అభిప్రాయ సేకరణ చేసారు. అందులో భాగంగా సామాజిక సమీకరణాల పైన ప్రత్యేకంగా చర్చ జరిగింది. రాయలసీమ ప్రాంతానికి చెందిన రెడ్డి వర్గం కు ఈ సారి పదవి ఇవ్వాలని తొలుత భావించారు. అయితే, బీసీ నేతకు ఇవ్వాల్సిన అవసరం గురించి చర్చ మొదలైంది. బీసీ కార్డుతో తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా బలోపేతం కావటం పైన బీజేపీ నాయకత్వం ఆలోచన చేస్తోంది. ఇదే సమయంలో ఎస్సీ వర్గీకరణ పైన సానుకూలంగా నిర్ణయం తీసుకోవటంతో.. బీసీ కార్డు తమ భవిష్యత్ రాజకీయ ఎదుగుదలకు మేలు చేస్తుందని అంచనా వేస్తున్నారు. దీంతో, వచ్చే వారం బీజేపీ కొత్త అధ్యక్షుడిని ప్రకటించేలా రంగం సిద్దం అవుతోంది. దీంతో.. రానున్న రోజుల్లో బీజేపీ తీసుకునే నిర్ణయాల పైన ఆసక్తి కనిపిస్తోంది.

# కేంద్రం సంచలనం..

# ఇక మీ మెసెజ్‌లు అన్నీ చదివేస్తారు




న్యూఢిల్లీ, మార్చి 28: మరికొద్ది రోజుల్లో కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుంది. అలాంటి వేళ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. మీ అకౌంట్ ఖాతాలకు వాట్సప్, ఈ మెయిల్‌తోపాటు టెలిగ్రాఫ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చని తెలిపారు. అయితే వాటిని ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఓ కంట కనిపెడతారని చెప్పారు. ఆదాయపు పన్ను బిల్లు -2025ను అనుసరించి ఈ తరహా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.గురువారం లోక్‌సభలో ఆమె మాట్లాడుతూ.. ఈ కొత్త బిల్లు వల్ల కొత్త సాంకేతికతతో పన్ను అమలుకు సంబంధించని వివరాలను ఆమె వివరించారు. క్రిప్టోకరెన్సీ వంటి వర్చువల్ ఆస్తులు విస్మరించబడకుండా చూసుకోవడానికి ఇది సహాయపడుతుందన్నారు. డిజిటల్ ఖాతాల నుండి వచ్చే ఆధారాలను అధికారులు కోర్టులో పన్ను ఎగవేతను నిరూపించడంతోపాటు పన్ను ఎగవేత ఖచ్చితమైన మొత్తాన్ని లెక్కించడానికి ఈ ఆధారాలను అందిస్తాయన్నారు.

### ఈ బిల్లును ప్రభుత్వం ఎందుకు తీసుకువచ్చిందంటే..?

ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో ఆదాయపు పన్ను బిల్లు -2025ను కేంద్రం తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వం లెక్కల్లో చూపని నగదు, చట్టవిరుద్ధ కార్యకలాపాలను గుర్తించడానికి ఈ బిల్లు అనుమతి ఇస్తుందన్నారు. అక్రమ కార్యకలాపాల కోసం వినియోగిస్తున్న లెక్కల్లో చూపని నగదును గుర్తించేందుకు ఈ బిల్లు ఉపయోగపడుతుందని ఆమె వివరించారు. మొబైల్ ఫోన్లలో ఎన్‌క్రిప్ట్ చేసిన సందేశాలు రూ. 250 కోట్ల లెక్కల్లో లేని నగదును బయటపెట్టాయని గణాంకాలతో సహా ఆమె వివరించారు. అలాగే వాట్సాప్ సందేశాలతో క్రిప్టో ఆస్తులకు సంబంధించిన ఆధారాలు గుర్తించినట్లు తెలిపారు. వాట్సాప్ కమ్యూనికేషన్‌లో రూ. 200 కోట్లు లెక్కల్లో లేని నగదును వెలికి తీయడానికి సహాయ పడిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇక గూగుల్ మ్యాప్స్.. నగదును దాచడానికి తరచు సందర్శించే ప్రదేశాలను గుర్తించడంలో సహాయపడిందని ఆమె వివరించారు. బినామీల ఆస్తి యాజమాన్యాన్ని నిర్ణయించడానికి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను సైతం విశ్లేషించామన్నారు.

ఈ నూతన బిల్లు ద్వారా అధికారులు ఏమి యాక్సెస్ చేయవచ్చునంటే..

కొత్త బిల్లుతో వాట్సాప్, టెలిగ్రామ్, ఈ మెయిల్ వంటి డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫారమ్‌లను యాక్సెస్ చేసే హక్కును ఆదాయపు పన్ను శాఖ అధికారులకు కల్పిస్తుందని ఆర్థిక మంత్రి వివరించారు. ఇవి కాకుండా అదనంగా, ఆర్థిక లావాదేవీలను దాచడానికి ఉపయోగించే వ్యాపార సాఫ్ట్‌వేర్‌తోపాటు సర్వర్‌లను కూడా ప్రభుత్వం యాక్సెస్ చేస్తుందని స్పష్టం చేశారు. వెల్లడించని ఆదాయం తాలుక వ్యవహారాలను ఈ బిల్లు వెలుగులోకి తీసుకు వస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఆదాయపు పన్ను శాఖ సోదాలు, నగదు స్వాధీన సమయంలో.. వర్చువల్ డిజిటల్ స్థలాలను యాక్సెస్ చేయడానికి ఆ శాఖ అధికారులకు అనుమతి ఇస్తుందన్నారు. ఇది ఈ మెయిల్ సర్వర్‌లు, సోషల్ మీడియా ఖాతాలు, ఆన్‌లైన్‌లో పెట్టుబడితోపాటు వాణిజ్య ప్లాట్‌ఫారమ్‌లు, ఆస్తి యాజమానుల వివరాలను నిల్వ చేసే వెబ్‌సైట్‌లను కవర్ చేస్తుందని సోదాహరణగా ఆమె వివరించారు. కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025, ఫిబ్రవరి 13వ తేదీన లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

# న్యాయవ్యవస్థకు తీరని కళంకాలు






న్యాయవ్యవస్థ లోని న్యాయమూర్తులంటే ధర్మరక్షకులు అన్న నమ్మకం ప్రజలకు ఉంటుంది. అయితే కొందరి న్యాయమూర్తుల తీరు వివాదాస్పదం కావడం న్యాయవ్యవస్థకే తీరని అప్రతిష్టలను తెచ్చిపెడుతుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మ నివాసంలో జరిగిన అగ్నిప్రమాదంలో కరెన్సీ నోట్ల కట్టలు కాలి ఉన్నాయని వార్తలు రావడం పెద్ద దుమారం రేపుతోంది. సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో కూడా ఈ వీడియో ఉండడం గమనార్హం. ఇదంతా అబద్ధమని, కొందరు పన్నిన కుట్ర అని సంబంధిత న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ సంజాయిషీ ఇస్తున్నారు. అయితే ఈ సంఘటనకు సంబంధించి కొన్ని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నెల 14 వ తేదీ అర్ధరాత్రిన వర్మ నివాసంలో అగ్నిప్రమాదం జరగ్గా కరెన్సీ కట్టలు కాలిపోవడం గురించి 21 వ తేదీ వరకు మీడియా బయటపెట్టే వరకు అధికారికంగా ఎందుకు వెల్లడించలేదో అర్థం కావడం లేదు. పోలీస్ విభాగం, అగ్నిమాపక అధికార యంత్రాంగం దీనిపై ఏం మాట్లాడడం లేదు. అసలు కరెన్సీ కట్టలు కాలిపోవడం గురించి చెప్పకుండా మరేదో కథనాలు వెల్లడిస్తున్నారు. ప్రాథమికంగా విచారణ చేపట్టిన ఢిల్లీ పోలీస్ కమిషనర్ సంజయ్ అరోరా మాత్రం జడ్జి ఇంటి ఆవరణలో సగం కాలిన నోట్లు, ఇతర శిథిలాలను తర్వాత రోజు తొలగిస్తున్న దృశ్యాలను ఆధారాలతో సహా చీఫ్ జస్టిస్ డికె ఉపాధ్యాయకు ఇచ్చిన నివేదికలో పేర్కొన్నారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై అంతర్గత విచారణ నిర్వహిస్తున్నామని సుప్రీం కోర్టు మొదట చెప్పింది. తరువాత విధులకు దూరంగా ఆయన ఉంటారని పేర్కొంది. ఆ తరువాత అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేస్తున్నామని ప్రకటించింది. అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ దీనికి అభ్యంతరం లేవదీస్తోంది. జస్టిస్‌వర్మను తమ కోర్టుకు బదిలీ చేయరాదని ఆందోళన చేస్తోంది. వర్మ నివాసంలో లెక్కలేనన్ని కరెన్సీ నోట్లు బయటపడిన నేపథ్యంలో వర్మ గతంలో ఇచ్చిన తీర్పులన్నీ మరోసారి విచారించాలన్న వాదన ఎక్కువగా తెరమీదకు వస్తోంది. కరెన్సీ కట్టల ఉదంతంపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసేలా ఢిల్లీ పోలీసులను ఆదేశించాలని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులపై ఎలాంటి నేర విచారణ జరపకూడదన్న 1991 నాటి సుప్రీం కోర్టు తీర్పును సవాల్ చేస్తూ అడ్వకేట్ మాథ్యూస్ నెడుంపారా తదితరులు కేసు వేశారు. ఈ తీర్పు న్యాయవ్యవస్థ జవాబుదారీ తనాన్ని ప్రశ్నార్థకం చేస్తోందని వారు పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులపై కేసు నమోదుకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ముందస్తు అనుమతి కావాలన్న నిబంధనను తొలగించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. జస్టిస్ వర్మ కరెన్నీ నోట్ల ఉదంతం పార్లమెంట్ ఉభయ సభల్లోనూ ప్రకంపనలు సృష్టించింది. ఈ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుబట్టాయి. ప్రజాస్వామ్యంలో పారదర్శకతకు ప్రాధానం ఇచ్చే న్యాయవ్యవస్థలో ఇలాంటి అవినీతి ఆరోపణలు ముసురుకోవడం ప్రజలకు ఆందోళన కలిగిస్తోంది, సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల్లో 50 శాతం మంది అవినీతిపరులే అని సుప్రీం కోర్టు న్యాయమూర్తి మార్కండేయ కట్జూ గతంలో వ్యాఖ్యానించడం ఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది. అలహాబాద్ హైకోర్టులోని న్యాయమూర్తుల్లో అవినీతికి పాల్పడుతున్న వారి వివరాలను బయటపెట్టడానికి ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. జస్టిస్‌వర్మ కూడా అలహాబాద్ హైకోర్టులో పనిచేసినప్పుడు ఒక ప్రయివేట్ సుగర్ మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కయి ఒక ప్రయివేట్ బ్యాంకు రుణాల భాగోతంలో పాలు పంచుకున్నారని ఆరోపణలు 2018 లో వచ్చాయి. ఆనాడు అలహాబాద్ హైకోర్టు కూడా జస్టిస్ వర్మపై విచారణకు పూనుకుంది. ఈ కారణం వల్లనేమో జస్టిస్ వర్మ భాగోతం తెలిసిన అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్‌వర్మను తమ వద్దకు బదిలీ చేయరాదన్న డిమాండ్‌తో ఆందోళన సాగిస్తున్నారు. ఈ సంఘటన తనను ఎంతగానో బాధపెట్టిందని ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్, జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై చర్చించడానికి పార్టీల ఫ్లోర్‌లీడర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలీజియమ్ వ్యవస్థ లోని లోపాలను తీర్చిదిద్దడానికి జాతీయ న్యాయనియామకాల కమిషన్ (ఎన్‌జెఎసి)చట్టాన్ని తిరిగి అమలు లోకి తీసుకురావలసిన అవసరాన్నిప్రస్తావించారు. కార్య నిర్వాహక , న్యాయవ్యవస్థ, శాసనసభలు ఒకదానికొకటి వ్యతిరేకంగా పోటీ పడుతున్నట్టు భావించరాదని సూచించారు. న్యాయమూర్తుల నియామక ప్రక్రియలో కార్యనిర్వాహక వర్గానికి ఎక్కువ ప్రాధాన్యత కల్పించే ఈ చట్టాన్నిపార్లమెంట్ ఉభయ సభలూ 2014 లో దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించినా 2015లో సుప్రీం కోర్టు కొట్టివేసింది. న్యాయమూర్తుల నియామకంలో బంధుప్రీతి, పక్షపాతం వంటి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున ఎన్‌జెఎసి చట్టాన్ని ఇప్పుడు తెరపైకి తీసుకువస్తున్నారు. 2018 నుంచి గత ఏడేళ్లలో వివిధ హైకోర్టుల్లో నియామకమైన జడ్జీల్లో 78 శాతం లాలఉన్నత కుకు చెందినవారేనని గత వారం పార్లమెంట్ ఒక ప్రశ్నకు సమాధానం చెప్పడం గమనార్హం. న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తి, ప్రతిష్ఠ దెబ్బతినడానికి కొందరు న్యాయమూర్తుల తీరుతెన్నులే కారణమవుతోంది. పదవీ విరమణ తరువాత న్యాయమూర్తులు మరే పదవిని ఆశించరాదని 1958 లోనే లా కమిషన్ సూచించినప్పటికీ ఆ సూచనలు బేఖాతరు అవుతున్నాయి. జస్టిస్ రంజన్ గగోయ్ తన పదవీ విరమణ కాగానే రాజ్యసభ పదవి వరించింది. అలాగే జస్టిస్ అబ్దుల్ నజీర్ పదవీ విరమణ కాగానే గవర్నర్ అయ్యారు. ఇలాంటి సంఘటనలు జరుగుతుంటే న్యాయవ్యవస్థ పై ప్రజల్లో , న్యాయార్థుల్లో ఎంతవరకు పారదర్శకత, నమ్మకం, గౌరవం కలుగుతుందో ఆలోచించాల్సిందే !

## సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు అభినందనీయం: నూతన కార్యవర్గం సభ్యులను అభినందించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





కుత్బుల్లాపూర్ (అరుణ ప్రభ న్యూస్ ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో "కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్" నూతన కార్యవర్గం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కుత్బుల్లాపూర్ గ్రామ సమస్యలను తమ సమస్యలుగా భావించి సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సీనియర్ సిటిజన్స్ సభ్యుల సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్. నరసింహారెడ్డి, సలహాదారులు జి. బలవంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి ఆర్. మురళి గౌడ్, ముఖ్య ఉపాధ్యక్షులు లింగం గౌడ్, ఉపాధ్యక్షులు ఎన్. నాగేష్ కుర్మ, సమీక కార్యదర్శి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణాచారి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక భరోసానిచ్చేది సీఎం సహాయనిధి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ (అరుణ ప్రభ న్యూస్ ) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం 125 డివిజన్ ఇందిరా నగర్ ప్రాంతానికి చెందిన అల్లుకుటూర్ విజయ్ కుమార్ తండ్రి అల్లుకుటూర్ ముత్తు స్వామి (58) ఆరోగ్య పరిస్థితిపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని ఆశ్రయించగా వారి ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితిపై చలించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అల్లుకుటూర్ విజయ్ కుమార్ తండ్రి అల్లుకుటూర్ ముత్తు (2,00,000/-) కి ఎల్ఓసీ మంజూరు చేయించగా ఈరోజు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ లబ్ధిదారునికి ఎల్ఓసీ చెక్కును పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది, ఆరోగ్య భరోసానిచ్చేది ముఖ్యమంత్రి సహాయనిధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, కుత్బుల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు ఎర్వ సాయికిరణ్, ఇమ్రాన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో ఘనంగా కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త జస్వంత్ రావు జన్మదిన వేడుకలు ముఖ్యఅతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్




కూకట్పల్లి (అరుణ ప్రభ న్యూస్ ) : కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త గొట్టిముక్కల జస్వంత్ రావు (దేశాల్) పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై జస్వంత్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశాల్ మరెన్నో పుట్టినరోజులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యంతో జరుపుకోవాలని, పార్టీ కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొనాలని ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రవీణ్, ఫణికుమార్, బచ్చుమల్లి, శివా చౌదరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం



శేరిలింగంపల్లి (అరుణ ప్రభ న్యూస్ ) : రూ.23,24,000/- ఇరవై మూడు లక్షల ఇరవై నాలుగు వేల రూపాయల %జవీ=ఖీ% చెక్కులను పంపిణీ చేసిన %ూూజ% చైర్మన్ ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 57 మంది లబ్ధిదారులకు (%జవీ=ఖీ%) ద్వారా మంజూరైన 23,24,000/- ఇరవై మూడు లక్షల ఇరవై నాలుగు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి బాధిత కుటుంబాలకి అందచేసిన గౌరవ %ూూజ% చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. . పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను %జవీ=ఖీ% ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని ,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని %ూూజ% చైర్మన్ గాంధీ అన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన %ూూజ% చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి ,నాయినేనీ చంద్రకాంత్ రావు, పోతుల రాజేందర్,చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి, అనిల్ కావూరి, రాజు నాయక్, గణపతి చంద్రమోహన్ సాగర్,పవన్ గౌడ్, శివ సాగర్, శ్రావణి రెడ్డి, మంజుల , చర్ల రామకృష్ణారెడ్డి,మాయ బాల నరసింహ,ఈరెడ్డి దేవేందర్ రెడ్డి,ఎడ్ల సంపత్ రెడ్డి,సందీప్ గుప్త, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ్ జువెలర్స్ షోరూం ను ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి (అరుణ ప్రభ న్యూస్ ) : చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణ్ జ్యువెలర్స్ షో రూమ్ వారి 425 వ నూతన శాఖ ను కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన %ూూజ% చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , భవాని, నరేందర్ బల్లా, అనిల్ కావూరి, ప్రవీణ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తోనే క్రీడలకు ప్రోత్సాహం..




శేరిలింగంపల్లి (అరుణ ప్రభ న్యూస్ ) : హైదరాబాద్ వేదికగా 2027లో జరిగే ఆసియా కరాటే పోటీలను నిర్వహించేందుకు కృషి చేస్తాం.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలనే ఏకైక లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రం ముందడుగు వేస్తుంది.. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి .పొన్నం ప్రభాకర్ శాసనసభసభాపతి గడ్డం ప్రసాద్ ,%ూఖణూ% అధ్యక్షులు,పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ .బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ,కియో అధ్యక్షులు భరత్ శర్మ,వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో బాక్సర్ నిఖత్ జరీన్ ,ఓబీసీ దేవేలెప్మెంట్ చైర్మన్ .జేరిపేటి జైపాల్ ,లింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు .వజ్రేష్ యాదవ్ తో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా ముఖ్యఅతిధులు మాట్లాడుతూ..

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్పోర్ట్స్ ను ప్రోత్సహించే విధంగా మండల స్థాయి,జిల్లా స్థాయి,నియోజకవర్గ స్థాయిలో క్రీడలను నిర్వహించడం జరుగుతుందని,క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా అవసరమైన అన్ని చర్యలనూ తీసుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని శాసనసభాపతి .గడ్డం ప్రసాద్ తెలిపారు.. క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రోత్సహిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలు అందిస్తుందని,గడిచిన 10సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో ఇంతటి గొప్ప పోటీలు నిర్వహించుకోకపోవడం చాలా శోచనీయమన్నారు, దేశవ్యాప్తంగానే క్రీడలన్నింటికీ తెలంగాణ రాష్ట్రం సెంటర్ పాయింట్‌గా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర,జాతీయ,




అంతర్జాతీయ క్రీడలను నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు .పొన్నం ప్రభాకర్ . తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ వేదికగా 2027లో జరిగే ఆసియా కరాటే పోటీలను నిర్వహించేందుకు కృషి చేస్తామని అందుకు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఈరోజు ఉదయం తెలిపారని తెలంగాణ రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం నందు 29 రాష్ట్రాలు,8 కేంద్ర పాలిత ప్రాంతాలు నుండి 1500 మంది క్రీడాకారులతో ఘనంగా ఈ కరాటే పోటీలను నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ .శివసేన రెడ్డి ఈ పోటీల ద్వారా మన అథ్లెట్ల అంకితభావం మరియు నైపుణ్యాన్ని భారత్ దేశం అంతటా కరాటే సమాజాన్ని బలోపేతం చేస్తుందని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి .ఏ.రేవంత్ రెడ్డి క్రీడాకారులకు చాలా ప్రోత్సాహం అందిస్తున్నారని, కరాటే పోటీలను ఇంత గొప్పగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో బాక్సర్ నిఖత్ జరీన్ అన్నారు.. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి,గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంత రోగులు ఉపయోగించుకోవాలి

### ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అజయ్ మిశ్రా





శివంపేట (అరుణ ప్రభ న్యూస్ ) : గ్రామీణ ప్రాంత పేద రోగులు ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర రెడ్ సొసైటీ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ మిశ్రా అన్నారు మెదక్ జిల్లా శివంపేట మండలంలోని దొంతి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది పేద రోగులు ఆరోగ్యం గురించి జాగ్రత్తలు తీసుకొని ఉచితంగా ఉన్న వైద్య శిబిరాల ద్వారా ఆరోగ్యాన్ని బాగు చేసుకోవాల్సిన అవసరము ఉన్నదని ఆయన రోగులకు విజ్ఞప్తి చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలను సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని కూడా ఆయన చెప్పారు దంత వైద్య పరీక్షలు రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పేద ప్రజల కోసం నిరంతరంగా సేవలు అందించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో దొంతి గ్రామంలో లోని పాఠశాలలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేదలకు రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఆపరేషన్లు కూడా ఉచితంగా చేస్తామని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ ప్రాంత చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ మిశ్రా పేర్కొన్నారు. ముందుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి అందుబాటులో ఉండి



సేవలందించినందుకు గాను కృషి గ్రామీణ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఆర్ లక్ష్మి కాంతారావును. ప్రముఖ వైద్యులు డాక్టర్ సాయి సౌమ్య పవన్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణం గారి శ్రీనివాస్. శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు ఏఎన్ఎం లకు చీరలు కూడా ఉచితంగా చీరలు వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి ఏ రాములు. మెదక్ జిల్లా చైర్మన్. ఏలేటి రాజశేఖర్ రెడ్డి. కోశాధికారి శ్రీనివాస్ శర్మ. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు సుభాష్ చంద్రబోస్ డిసి శ్రీనివాస్ శర్మ ఎం యాదగిరి సతీష్ రావు ఎం రమేష్ శ్రీనివాస్ దామోదర్ రావు . కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణం గారి శ్రీనివాస్ బి శ్రీనివాస్ గౌడ్ కొడకంచి శ్రీనివాస్ గౌడ్. మోహన్ గౌడ్ భాస్కర్ రెడ్డి సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శి శంకర్ గౌడ్. రోగులు పేద ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో దొంతిలో మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**గ్రామీణ ప్రాంత పేద రోగులు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది.**

**తెలంగాణ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ మిశ్రా**



శివంపేట (అరుణ ప్రభ న్యూస్ ) : ప్రజలు రోగులు ఉచిత వైద్య శిబిరాల ద్వారా తమ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు మెదక్ జిల్లా శివంపేట మండలంలోని దొంతిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో గ్రామీణ పేద రోగులకు ప్రజలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ మిశ్రా చెప్పారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని అనే ప్రారంభించిన తన మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఉచితంగా తమ సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్ని జిల్లాల్లో కూడా సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు ఈ సమస్య స్వచ్ఛందంగా పనిచేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ముందుగా ఉచిత వైద్య శిబిరంలో అందించిన సేవలను గుర్తించి ఖుషి గ్రామీణ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఆర్ లక్ష్మీ కాంతారావు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భావన గారి శ్రీనివాస్ .శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సాయి సౌమ్య. పవన్. నాయకులను వైద్య సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి ఏ రాములు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుభాష్ చంద్రబోస్ కోశాధికారి డిసి శ్రీనివాస్ శర్మ ఎం యాదగిరి సతీష్ రావు ఎం రమేష్ శ్రీనివాస్ దామోదర్ రావు నాయకులు మోహన్ గౌడ్ భాస్కర్ రెడ్డి సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శి శంకర్ గౌడ్ వైద్య సిబ్బంది రోగులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



శివంపేట (అరుణ ప్రభ న్యూస్ ) : శివంపేట మండలంలోని దొంతి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ మిశ్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసమే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థగా పని చేస్తుందని చెప్పారు పేద రోగుల కోసమే ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి వారి ఆరోగ్యాలు బాగోలు కోసమే పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు వచ్చిన రోగులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని తెలంగాణ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ మిశ్రా చెప్పారు ఈ కార్యక్రమంలో కృషి గ్రామీణ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఆర్ లక్ష్మీ కాంతారావు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భావన గారి శ్రీనివాస్. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మెదక్ జిల్లా అధ్యక్షులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజశేఖర్ రెడ్డి శ్రీనివాసరావు సుభాష్ చంద్రబోస్ కోశాధికారి డిసి శ్రీనివాస్ శర్మ ఏ యాదగిరి సతీష్ రావు ఎం రమేష్ శ్రీనివాస్ దామోదర్ రావు వైద్యులు డాక్టర్ సాయి సౌమ్య. పవన్. వైద్య సిబ్బంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు బి శ్రీనివాస్ గౌడ్ కొడకంచి శ్రీనివాస్ గౌడ్. భావన గారి శ్రీనివాస్. మోహన్ గౌడ్ భాస్కర్ రెడ్డి సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శి శంకర్ గౌడ్. వైద్య సిబ్బంది గ్రామీణ పేద రోగులు ప్రజలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



శివంపేట (అరుణ ప్రభ న్యూస్ ) : మెదక్ జిల్లా శివంపేట మండలంలోని రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా ఆయనను మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి నివాసంలో శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి తెలిపారు. మరెన్నో జన్మదిన వేడుకలను నిర్వహించి ప్రజలకు మరింత సేవా కార్యక్రమాలు నిర్వహించవలసిన అవసరం ఉన్నదాన్ని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి చెప్పారు ఆయన వెంట మండల సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి నాయకులు రవి నాయక్ నాయకులు తదితరులు ఉన్నారు

## కూకట్‌పల్లిలో మద్రాసి మిలిటరీ మెస్ ను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్




కూకట్పల్లి (అరుణ ప్రభ న్యూస్ ) : కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ బండి రమేష్ మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా వ్యాపారం నిర్వహించడం అభివృద్ధికి దారి తీస్తుందని అన్నారు. కేపిహెచ్బి కాలనీలో భాస్కర్ రావు మూడో ఫేజ్ ఎంఐజి బస్టాప్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మద్రాసి మిలిటరీ మెస్ ను శుక్రవారం ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హోటల్ నిర్వహణ కత్తి మీద సాములాంటిదని, కేవలం రుచికరమైన భోజనం, నాణ్యతతో కూడిన సేవల ద్వారా వినియోగదారులను ఆకర్షించగలమని బండి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రవీణ్, అప్పారావు, శివా చౌదరి, బచ్చుమల్లి, ఫణికుమార్, రమణ, వాసు, రజిత, వనజ తదితరులు పాల్గొన్నారు.

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శనివారం - 29 - మార్చి - 2025

## కూకట్‌పల్లిలో లబ్ధిదారులకు రూ. 1,80,000 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్







కూకట్పల్లి మార్చి 28 (అరుణ ప్రభ) కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ కు చెందిన గొలుసుల నర్సింగరావు, రఫియా బేగం, అలాగే బాలానగర్ కు చెందిన బాతుల చంద్రకళ లకు మొత్తం రూ. 1,80,000/- ముఖ్యమంత్రి సహాయనిది మంజూరైంది. వీరిలో ప్రతి ఒక్కరికీ రూ. 60,000/- చొప్పున చెక్కులను అందజేశారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ బండి రమేష్ ఆధ్వర్యంలో లబ్ధిదారులు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా, రూ. 1,80,000/- ఆర్థిక సహాయం మంజూరైంది. శుక్రవారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, శ్రీ బండి రమేష్ చేతులమీదుగా చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, కుక్కల రమేష్, షకీల్, మధు తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి మరియు శ్రీ బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల కార్మికుల జీవితాలు దారుణం

బి ఆర్ టి యు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్.



**(అరుణ ప్రభ న్యూస్ )** : మేడ్చల్ జిల్లా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల కార్మికుల జీవితాలు దారుణంగా తయారయ్యాయని ఎమ్మెల్యే, కార్మిక సంఘం సహాదారులు పల్ల రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్ లో బి ఆర్ టి యు, రాష్ట్ర ఆధ్యక్షులు రాంబాబు యాదవ్ అధ్యక్షతన బి ఆర్ టి యూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మేడ్చల్ జిల్లా నుండి బి ఆర్ టి యు నాయకులు భారీ సంఖ్యలో తరలివెల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేసిస్తూ పల్ల రాజేశ్వర్ రావు ప్రసంగించారు. కేసిఆర్ ప్రభుత్వం హాయాంలో కార్మికుల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్, బి ఆర్ టి యు సహకారంతో పోరాటాలు నిర్వహించి కార్మికులకు జీతాలు పెంచడం, ఓటీలు అమలు, ఇన్సురెన్స్, సెలవులు, ఉద్యోగ భద్రత తదితర సమస్యల పరిష్కారానికి ఉద్యమించడానికి అందరి మద్దతు కోరుతూ తీర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు రాష్ట్ర ఆధ్యక్షులు రాంబాబు యాదవ్, బి ఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్, బి ఆర్ టి యు నాయకులు నారాయణ, రూప్ సింగ్, మారయ్య, రాణి ఇంజన్ వాల్స్ యూనియన్ నాయకులు నర్సింహాచారి, యాదగిరి, రాష్ట్రంలోని కార్మికులు పాల్గొన్నారు.

## వైన్స్ ను తనిఖీ చేసిన ఎక్సైజ్ అధికారులు




**(అరుణ ప్రభ న్యూస్ )** : మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలోని నిజాంపేట ఎల్లమ్మ వైన్స్ ను రామాయంపేట ఎక్సైజ్ సిఐ నరేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో శుక్రవారం వైన్స్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మద్యం విక్రయించాలన్నారు. అలాగే నౌకరినామ రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు విజయ్ సిద్ధార్థ, హరీష్,లు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయం వద్ద దాత సహకారంతో చలివేంద్రం ఏర్పాటు ఇన్చార్జ్ తహసిల్దార్ రమ్యశ్రీ...



**(అరుణ ప్రభ న్యూస్ )** : మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో స్థానిక తాహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఇంచార్జ్ తాహసిల్దార్ రమ్యశ్రీ, చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూగ్రామానికి చెందిన పాక మైసయ్య జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు నాగరాజు చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. తాహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన వారికి చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఆదేశాల మేరకు తాహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ద్విచక్ర వాహనాదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని కార్యాలయం వద్ద ఫ్లెక్సీ బోర్డును ఏర్పాటు చేశామని. తప్పకుండా హెల్మెట్ ధరించి ఆఫీస్ కు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలోతహసిల్దార్ సీనియర్ అసిస్టెంట్ రమేష్, ఆర్ఐ ప్రీతీ, సర్వేయర్ ప్రశాంత్, నాగమణి, రమణమ్మ, జూనియర్ అసిస్టెంట్ రమేష్, కంప్యూటర్ ఆపరేటర్ వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం ఎమ్మెల్యే కాలే యాదయ్య



నవాబుపేట్**(అరుణ ప్రభ న్యూస్ )** : సిఎంఆర్ఎఫ్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన 11,64,000/- రూపాయలు పదకొండులక్షల అరవై నాలుగువేలు ,%జవీ=ఖీ% చెక్కులను పంపిణీ చేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య గారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ. ప్రజాప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తుందన్నారు. లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందని తెలియజేశారు. పేదలకు సీఎంఆర్ పథకం వరం లాంటిదని, సీఎంఆర్ఎఫ్ పథకాన్ని అర్హులైన పేదలు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్కిల్లో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను కూల్చేయ్యండి

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ డిమాండ్**






కుత్బుల్లాపూర్ **(అరుణ ప్రభ న్యూస్ )** : కుత్బుల్లాపూర్ మరియు గాజులరామారం సర్కిల్లో అనుమతులు లేకుండా ప్రభుత్వ మరియు ప్రైవేటు భూములలో అనేక నిర్మాణాలు వెలుస్తున్నాయని, వీటివల్ల ప్రభుత్వం ఆదాయానికి గండిపడటమే కాకుండా రానున్న రానున్న రోజుల్లో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని కాబట్టి సర్కిల్లో అక్రమంగా నిర్మాణం అవుతున్నటువంటి ఇండ్లను అదేవిధంగా మున్సిపల్ పర్మిషన్ ప్రకారం రెండంతస్తులు కాకుండా ఒక్కొక్కరు నాలుగు, ఐదు అంతస్తులను నిర్మిస్తున్నారని, అంతేకాకుండా కొంతమంది రోడ్డుపైకి గల్లీల లోపలికి స్లాబులు వేసి అంబులెన్సులు, ఫైర్ కంట్రోల్ వాహనాలు లాంటివి రాలేని పరిస్థితి ఏర్పడ్డాయని, గత ప్రభుత్వ హాయంలో ఇటువంటి నిర్మాణాలు రాజకీయ లేక ప్రజాప్రతినిధుల అండ తో బాగా వెలిశాయని నేడు అదే కొనసాగుతుందని దానిని వెంటనే అరికట్టాలని నేడు సిపిఐ నాయకత్వం గాజులరామారం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి కి, కుత్బుల్లాపూర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ నరసింహ కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ప్రతినిత్యం ఏదో ఒక విధంగా మున్సిపల్ సిబ్బంది అన్ని ప్రాంతాలలో పర్యటిస్తూనే ఉంటారని అటువంటి సమయంలో వారి దృష్టికి వచ్చినటువంటి అక్రమ నిర్మాణాలను తెలుసుకొని ఎవరు ఫిర్యాదు చేసినా చేయకపోయినా వెంటనే ఆ నిర్మాణదారునికి నోటీసులు పంపించి తగు చర్యలు తీసుకోవాలని ఒకవేళ అలాంటి చర్యలు తీసుకోకపోతే ఆ నిర్మాణదారులతో మున్సిపల్ అధికారులు కుమ్మక్కు అయ్యారని సిపిఐ భావిస్తే మాత్రం దానిపైన మున్సిపల్ జోనల్ కమిషనర్ కి అధికారుల పైనే ఫిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కొంతమంది కిందిస్థాయి మున్సిపల్ సిబ్బంది నిర్మానుదారుల తోటి ఫిర్యాదు చేసిన వారి సమాచారాన్ని ఇచ్చి వారితో మాట్లాడుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని చెప్పడం వల్ల కొంతమంది దళారులు అదేపనిగా నిర్మాణాల పైన ఫిర్యాదు చేసి ప్రజల నుంచి డబ్బులు డిమాండ్ చేసి అందులో కొంత మొత్తం ఆ సిబ్బందికి కూడా ఇస్తున్నారని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. కావున మున్సిపల్ సిబ్బందికి అందరికీ సరైన ఆదేశాలు జారీ చేసి అటువంటి అక్రమాలకు పాల్పడకుండా భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని అక్రమ నిర్మాణాలను అరికట్టాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, గుట్ట శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు ఇమామ్, ప్రభాకర్, జంబు పాల్గొన్నారు.

# అనారోగ్యాలకు చెక్ పెట్టే పచ్చి కొబ్బరి

**మీ. ముత్తన్న గారి మహిపాల్ రెడ్డి. బస్వాపూర్. కామారెడ్డి జిల్లా.**






**(అరుణ ప్రభ న్యూస్ )** : మన ఇంట్లోనే ఆయుర్వేదం పచ్చి కొబ్బరిలో మన శరీరానికి అవసరమైన ఎన్నో కీలక పోషకాలు ఉంటాయి. దీన్ని చాలా మంది వంటల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. కేవలం రుచి మాత్రమే కాదు, పచ్చి కొబ్బరి వల్ల మనకు ఎన్నో రకాల ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయి. దాని వల్ల మనం పొందగలిగే లాభాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

1). పచ్చి కొబ్బరిని నిత్యం ఏదో ఒక విధంగా తింటూ ఉంటే దాంతో శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు రాకుండా ఉంటాయి. యాంటీ వైరల్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ పారాసైట్ గుణాలు పచ్చి కొబ్బరిలో పుష్కలంగా ఉండడం వల్ల క్రిములు, బాక్టీరియలు, వైరస్‌ల నుంచి మనకు రక్షణ లభిస్తుంది. అవి మన శరీరంలోకి ప్రవేశిస్తే ఏ మాత్రం బతకవు.

2). క్రీడాకారులకు, నిత్యం వ్యాయామం చేసే వారికి, శారీరక శ్రమ చేసే వారికి పచ్చి కొబ్బరి ఎంతగానో మేలు చేస్తుంది. పచ్చి కొబ్బరి తినడం వల్ల శక్తి వేగంగా అందుతుంది. దీంతో మరింత సేపు శ్రమించినా పెద్ద అలసట రాదు. ఎక్కువ శక్తి అందుతుంది.

3). జీర్ణాశయ సమస్యలు దూరమవుతాయి. జీర్ణాశయం శుభ్రమవుతుంది. గ్యాస్, అసిడిటీ, అజీర్ణం, మలబద్దకం వంటి సమస్యలు ఉండవు. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది.

4). డయాబెటిస్ సమస్యతో బాధపడే వారు పచ్చి కొబ్బరి తింటే మేలు జరుగుతుంది. దీంతో వారి రక్తంలోని షుగర్ స్థాయిలు అదుపులోకి వచ్చి డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుంది.

5). పలు రకాల క్యాన్సర్లకు వ్యతిరేకంగా పోరాడే ఔషధ గుణాలు పచ్చి కొబ్బరిలో ఉన్నాయి. పచ్చి కొబ్బరిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణతుల వృద్ధిని అడ్డుకుంటాయి.

6). చెడు కొలెస్ట్రాల్ పోయి మంచి కొలెస్ట్రాల్ తయారవుతుంది. దీంతో గుండె సంబంధ సమస్యలు రావు. రక్త సరఫరా మెరుగు పడుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు పోతాయి.

7). థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు పచ్చికొబ్బరిని తినడం అలవాటు చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. థైరాయిడ్ సమస్య తగ్గుతుంది. తద్వారా కలిగే ఇతర అనారోగ్య సమస్యలకు కూడా చెక్ పెట్టవచ్చు.

8). మూత్రాశయ సమస్యలు ఉన్న వారికి కూడా పచ్చి కొబ్బరి మేలు చేస్తుంది. మూత్రం సాఫీగా వస్తుంది. బ్లాడర్ ఇన్‌ఫెక్షన్లు నయం అవుతాయి. కిడ్నీలు సరిగ్గా పనిచేస్తాయి.

9). అధిక బరువు సమస్యతో బాధ పడుతున్న వారు పచ్చి కొబ్బరిని తమ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇలా చేస్తే కొవ్వు కరుగుతుంది. తద్వారా అధిక బరువు తగ్గుతారు.

10). చర్మం, వెంట్రుకలు ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా మారుతాయి. చర్మంపై వచ్చే ముడతలు పోతాయి. వెంట్రుకలు ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి.

మీ. ముత్తన్న గారి మహిపాల్ రెడ్డి. బస్వాపూర్. కామారెడ్డి జిల్లా.

# ఉగాది కవి సమ్మేళనము






**(అరుణ ప్రభ న్యూస్ )** : శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని చందానగర్ లో గల శ్రీ విశాఖ శారదా పీఠ పాలిత వేంకటేశ్వర స్వామివారి దేవాలయము ప్రాంగణంలో పాలకమండలి వారి సహకారముతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కవి సమ్మేళనాన్ని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ సుదర్శన సత్యసాయిగారు జ్యోతి ప్రదీపనము చేసి ప్రారంభించారు. ఈ కవి సమ్మేళనానికి కళాసింధు డాక్టర్ ఆలపాటి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా హాస్య బ్రహ్మ మరియు పాత్రికేయుడు డాక్టర్ శంకరనారాయణ అలాగే అతిథులుగా ఆచార్య బాశెట్టి లతగారు తెలుగుశాఖ, హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ, డాక్టర్ ములుగు అంజయ్య శతావధాని, చిత్రకవితా సామ్రాట్ శ్రీ చింతా రామకృష్ణారావు, సంచాలక చక్రవర్తి శ్రీ కటకం వెంకటరామశర్మ, ఆర్కిటిక్ యెండూరి సురేష్ బాబుగారులు హజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ " ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనాలను నిర్వహించడం అనాదిగా వస్తున్న సనాతన సాంప్రదాయం. ఉగాది నక్షత్ర గమనానికి ప్రతీక. తన ఊహాశక్తి, కల్పనాశక్తులనే మనో నేత్రాలతో దేనినైన దర్శించి ముగ్ధ మనోహరముగా, సరళంగా, భావయుక్తంగా, వచన, పద్యరూపాలలో వెల్లడించే వాడే కవి. కవి నిత్య నూతన సృష్టి చేస్తూ ఉంటాడు. ఈ వసంతఋతువు నిత్య నూతనానికి ప్రతీక. వసంతకాలమున కలిగేటటువంటి సహజసిద్ధమైన, ప్రకృతి పరమైన మార్పులకు అనుగుణంగా నూతన ఉత్తేజంతో ప్రతిక్షణం కవిత్వాన్ని పండిస్తాడు. ఈ వసంతంలో మావిచిగురు తినిన కోయిల ఎలా హృద్యంగా కూస్తూ ఉంటుందో, కవి కూడా నిరంతరము తన రసాత్మకమైన కవితాగానం చేస్తూ అందరినీ ఆనందడోలికలలో ముంచెత్తుతూ హృదయాలను పరవశింప జేస్తుంటాడు" అని అన్నారు. ఈ సందర్భంగా సుప్రసిద్ధులైన కవికోకిలలు 63 మంది తమ కవితా మాధుర్యాన్ని వినిపించి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. తదనంతరం అతిథులను, కవులను సాంప్రదాయ బద్ధంగా వేదమంత్రాలతో శాలువా, పగిడి, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమం ఆర్కిటిక్ యెండూరి సురేష్ బాబుగారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి, వాణి సాంబశివరావు, అమ్మయ్య చౌదరి, పాలం శ్రీను, జనార్ధన్, జిల్ మల్లేష్, నందూరి వెంకటేశ్వర రాజు, శివరామకృష్ణ, %+.ఎ%. రావు, సత్యనారాయణ, భమిడిపాటి అలాగే దేవాలయ పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్య ప్రదాత సంగీతమే !

(29 మార్చి "ప్రపంచ పియానో దినం" సందర్భంగా)



**(అరుణ ప్రభ న్యూస్ )** : అన్ని సంగీత వాయిద్యాల్లో రారాజుగా పియానోకు పేరుంది. గ్రెగోరియన్ క్యాలండర్‌లో 88వ రోజు, అనగా మార్చి 29న (పియానో వాయిద్యానికి 88 కీస్ ఉన్న కారణంగా) "ప్రపంచ పియానో దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. అన్ని వయస్సుల పినానో ప్రేమికులు, పియానో అభిమానుల ముందు పబ్లిక్ ప్రదేశాల్లో ఈ రోజున పియానో వాయించడం ఒక ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. 2015లో నిల్స్ ఫ్రామ్ చొరవతో ప్రపంచ పియానో దినం పాటించడం ప్రారంభమైంది.

పియానో ప్రయోజనాలు:

1700 ఏడాదిలో బార్టొలోమియో క్రిస్టొఫోరీ కనుగొన్న పియానో కాలక్రమం తన ఆకారాన్ని మార్చుకుంటూ నేడు ఈ రూపంలోకి వచ్చింది. ఆనందం, వినోదం పంచడానికి పియానో వాయిద్యం వినియోగపడుతున్నది. పియానో వాయించడం లేదా పియానో వినడం వలన జ్ఞాపకశక్తి పెరగడం, చేతులు-నేత్రాల మధ్య సమన్వయం మెరుగుపడడం, మానసిక ఆందోళన లేదా ఉద్రేకం తగ్గడం జరుగుతుంది. ప్రపంచ పియానో దినం రోజున ప్రముఖ పియానో వాయిద్యకారులు ఉచితంగా పియానో వాయిస్తూ సంగీతాభిమానులకు వీనుల విందు చేస్తారు. పియానో వాయిద్యానికి తోడుగా సంపోజర్స్, పెర్ఫామర్స్, పియానో ప్రేమికులు, ట్యూనర్స్, బిల్డర్స్ సమన్వయంతో సంగీత విభావరి ఆద్యంతం ఆకట్టుకుంటుంది. ప్రపంచ పియానో దినం రోజున పియానో నేర్చుకోవడం మొదలు పెట్టడం, పియానో టీచర్స్‌ను సన్మానించడం లేదా కృతజ్ఞతలు చెప్పడం, బహిరంగ ప్రదేశాల్లో వాయించడం, పియానో సంగీత ప్రదర్శనలకు హాజరుకావడం, ఆన్‌లైన్‌లో పియానో సంగీతాన్ని ఆస్వాదించడం లాంటివి చేయవచ్చు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## రంజాన్ పండుగకు ఇబ్బందులు లేకుండా వసతుల కల్పన.... జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి




శేరిలింగంపల్లి **(అరుణ ప్రభ న్యూస్ )** : రంజాన్ పండుగను పురస్కరించుకొని మసీదు వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు వసతులను కల్పిస్తామని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు ,వేడుకల నిర్వహణకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలను జిహెచ్ఎంసి పరంగా కల్పిస్తామన్నారు. జోన్ పరిధిలోని మాదాపూర్ డివిజన్ కాకతీయ హిల్స్ అలంగీర్ మసీదును అధికారుల బృందం, మసీద్ ట్రస్ట్ సభ్యులతో కలిసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మసీదు వద్ద ప్రత్యేక పారిశుధ్య చర్యలను చేపట్టాలని ,పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు .వీధి దీపాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ,గుంతలు పడ్డ రహదారులకు తక్షణ మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో మసీదుకు ప్రార్థనలు చేసేందుకు ముస్లింలు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. కాకతీయ హిల్స్ రోడ్ నెంబర్ 11 నుంచి శ్రావణి హాస్పిటల్ గుట్టల బేగంపేట్ వరకు అనుసంధాన రహదారి నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని ,నాణ్యతతో సకాలంలో పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు. పనులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని పేర్కొన్నారు . అలాగె మియాపూర్ లో ఉన్నటువంటి చెరువులు పెదకుడి చెరువు, పటేల్ చెరువు, కుడికుంట చెరువులను పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ మోహన్ రెడ్డి ,ఏసిపి నాగిరెడ్డి ,డి ఈ శ్రీదేవి ,వైద్యాధికారి డాక్టర్ రవి ,ఏఈ ప్రశాంత్ ,ఈద్గా కమిటీ ప్రతినిధులు రియాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

## వీర శైవ జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం అధ్యక్షులు. మడుపతి సంతోష్ స్వామి





**(అరుణ ప్రభ న్యూస్ )** : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో వీరశైవ జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం మరియు శ్రీ శ్రీ శ్రీ 108 శివయోగి శివచార్య మహాస్వామి ఆధ్వర్యంలో బ్రహ్మ శ్రీ నందుల మఠం శశిభూషణ సిద్ధాంతి గారిచే గుణించబడిన శ్రీ విశ్వవాసు నామ సంవత్సర కొలనుభారతి పంచాంగము శివయోగి శివాచార్య మహాస్వామి చేతులమీదుగా ఆవిష్కరించబడినది ఇటి కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం అధ్యక్షులు మడుపతి సంతోష్ స్వామి ప్రధాన కార్యదర్శి మడుపతి అడివయ్య స్వామి ఉపాధ్యక్షులు బసవలింగం స్వామి సహాయ కార్యదర్శి మడుపతి రమేష్ స్వామి సలహాదారుడు మడుపతి నాగేష్ స్వామి మడివల్లయ్య స్వామి శివ కోటి స్వామి మహేష్ స్వామి సంగమే స్వామి. కాశీనాథ్ స్వామి . విజయ్ స్వామి . రిపోర్టర్ శివకుమార్ స్వామి నరేష్ స్వామి . రాజు స్వామి ప్రవీణ్ కుమార్ స్వామి మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఇస్కాన్ కరీంనగర్ ఆధ్వర్యంలో శ్రీ రామ కథ రసామృతం - శ్రీమద్ రామాయణ సప్తాహం



**(అరుణ ప్రభ న్యూస్ ) :** ఇస్కాన్ కరీంనగర్ శ్రీ శ్రీ రాధా గోవిందుల బాలాలయం (ఎన్టీఆర్ చౌరస్తా, సిరిసిల్లా బైపాస్ రోడ్డు, డీ మార్ట్ పక్కన) ఆధ్వర్యంలో శ్రీ రామ నవమి శుభ సందర్భంగా 31 మార్చి 2025 నుంచి 06 ఏప్రిల్ 2025 వరకు 7 రోజులపాటు ప్రతి రోజు సాయంత్రం 5:30 నుంచి రాత్రి 8:00 గంటల వరకు శ్రీమద్? రామాయణ ప్రవచనాలు నిర్వహిస్తున్నామని శ్రీ నారహరి దాస్ ప్రభు జీ పత్రికాముఖంగా వెల్లడించారు. డిజిటల్ యుగపు యువతలో జీవన విలువలు, భాద్యతలు, ఆరోగ్యకర జీవనశైలి, సత్ప్రవర్తన, సద్భావనలు కొరవడుతున్నాయని విచారం వ్యక్తం చేస్తూ శ్రీమద్? రామాయణ పాత్రలు మనకు జీవన ప్రయాణాన్ని మార్గదర్శనం చేస్తున్నాయని అన్నారు. నేటి పౌర సమాజం మన ఇతిహాసాల నుంచి ఎంతో నేర్చుకోవాల్సిన ఉందని, ఈ సప్తాహం కూడా ప్రజల్లో చైతన్యం జాగృతం చేయడానికి ఉపకరిస్తుందని నమ్మకంగా తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు ఈ సప్తాహంలో పాల్గొని సీతారాముల కృపకు పాత్రులు కావాలని కోరారు. ఇస్కాన్ మందిర నిర్మాణానికి ప్రభుత్వం 3 ఎకరాల స్థలం కేటాయించడం శుభ పరిణామమని, దాదాపు 50 కోట్ల వ్యయంతో అందమైన శ్రీ శ్రీ రాధా గోవిందుల మందిరం నిర్మితం అవుతుందని సంతోషంగా తెలిపారు. కరీంనగర్ ఇస్కాన్ భక్త కమిటీ అధ్యక్షులు కన్న కృష్ణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కరీంనగర్ పురవీధుల్లో వైభవోపేతంగా జగన్నాథ రథ యాత్రను నిర్వహించడం సంతోషదాయకమని అన్నారు. 2024 మే మాసం నుంచి బాలాలయంలో భక్తులకు జగన్నాథుడి దర్శన భాగ్యం కలుగుతున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో శ్రీ శ్రీ రాధా గోవిందుల బాలాలయం నిర్మించి నిత్య పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డా: ఎల్ రాజభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్నేండ్లుగా శ్రీ నరహరి దాస్ ప్రభు జీ చొరవతో ప్రతి ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి 8 వరకు భగవద్గీత ప్రవచనం నిర్వహిస్తున్నామని అన్నారు.

భక్తి గీతాలు, రామాయణ వేషధారణ, ప్రసాద వంటకాల పోటీల నిర్వహణ:

కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సప్తాహంలో భాగంగా 05 ఏప్రిల్ 2025 ఉదయం 10 గంటలకు రామాయణ మహాభారత ఆధారిత భక్తి గీతాలాపన పోటీలు ఇస్కాన్ బాలాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని, అన్ని వయస్సుల వారు పాల్గొనాలని కోరారు. అదే విధంగా 06 ఏప్రిల్ 2025 సాయంత్రం స్వామి వారికి ప్రసాద వంటకాల పోటీతో పాటు రామాయణ పాత్రల వేషధారణ పోటీ కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల్లో అన్ని వయస్సుల భక్తులు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల రమేష్ రెడ్డి, పి శ్రీహరి రెడ్డి, కొమురవెల్లి వెంకటేశం, గుండా రాధా కిషన్, ప్రేమానంద తదితర ఇస్కాన్ భక్త బృందం పాల్గొన్నారు. పూర్తి వివరాలకు 98494 45012 లేదా 94408 51408లో సంప్రదించగలరు.

## ఏజెన్సీ గ్రామ రైతులకు తొలగనున్న కరెంటు కష్టాలు

### ఫలించిన ఎమ్మెల్యే మురళీ నాయక్ పోరాటం



మహబూబాబాద్**(అరుణ ప్రభ న్యూస్ ) :** స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు దాటినా గూడూరు మండలం మాచెర్ల ,మట్టేవాడ,నెలవంచ ఏజెన్సీ గ్రామల రైతులకు కరెంట్ కష్టాలు తీరలేదు.చుట్టూ అటవీ ఉండడం మూలంగా ఫారెస్ట్ అధికారులు క్లియరెన్స్ ఇవ్వకపోవడం తో పంట పొలాలకు కరెంటు సరఫరా లేదు.దీంతో పంట పొలాలకు నీరు అందక పంటపొలాలు ఎండిపోతున్నాయి. అని ఈ అంశంపై గ్రామ గిరిజన రైతులు ఎమ్మెల్యే మురళీ నాయక్ దృష్టి కి తీసుకెళ్లగా వెంటనే దీనికి స్పందించిన ఎమ్మెల్యే మురళి నాయక్ జిల్లా అటవీ శాఖ అధికారులు చుట్టు కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగారు అయిన పలితం లేదని స్వయంగా తానే రాష్ట్ర అరణ్య భవనానికి వెళ్ళి దాన్ని పలుసార్లు తిరిగి పార్వష్ అప్ అప్లోడ్ చేయించారు.కానీ అది సాంక్షన్ కావాలి అంటే 7 కోట్ల రూపాయలు విద్యుత్ శాఖ కు ఫారెస్ట్ అధికారులు కేటాయించాలని తెలియజేశారు.దీంతో ప్రభుత్వం వద్ద నిధులు లేకపోవడంతో సందిగ్ధంలో పడ్డ ఎమ్మెల్యే మురళి నాయక్ ఈరోజు హైదరాబాద్ సచివాలయంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేల సమీక్ష సమావేశంలో మళ్ళీ రైతుల బాధను తెలిపాడు. దీనికి ఆమె స్పందించి అటవీ,దేవాదాయ శాఖ మంత్రి స్పందించి అటవీ శాఖ అనుమతులు తన స్వంత నిధులనుండి ఇప్పించి,రూ.7 కోట్ల తో రైతులకు శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. దీనితో గిరిజన గ్రామాల్లో ప్రజలు ,రైతులు హర్షము వ్యక్తం చేస్తున్నారు.

## బహిరంగ వేలం ప్రకటన

మహబూబాబాద్ అర్బన్ **(అరుణ ప్రభ న్యూస్ ) :** సి.డి.పి.ఓ, ఐ.సి.డి.యస్ ప్రాజెక్టు మహబూబాబాద్ నందు 1998 సం.నకు చెందిన ప్రభుత్వ వాహనం నెం. ఏపీ 36 ఈ 6254 (జీపు) మార్కెట్ వాల్యూ ప్రకారం రూ/. 29,000/- లకు ఆర్ టి ఓ మహబూబాబాద్ వారితో ధర నిర్ధారించనైనదని ఆసక్తి కలవారు తేదీ .02.04.2025 నాడు ఉదయం గం. 11.30 లకు వేలంలో పాల్గొనుటకు సి.డి.పి.ఓ.ఐ.సి.డి.యస్ ప్రాజెక్టు మహబూబాబాద్ కార్యాలయములో సంప్రదించగలరని, సిడిపిఓ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 9642174243, 9494249940, 9618699815. ఫోన్ నెంబర్లలో సంప్రదించగలరని అన్నారు.

## నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫ, దుస్తుల పంపిణీ

### దాత ఖాజా బాబును అభినందించిన స్నేహితులు శ్రేయోభిలాషులు



మహబూబాబాద్ అర్బన్**(అరుణ ప్రభ న్యూస్ ) :** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 21వ వార్డులో మహ్మద్ ఖజా బాబు ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా లక్ష రూపాయల తోఫ, చీరలు రెండు వందల మంది పేద ముస్లిం మహిళలకు పంపిణీ చేశారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ముస్లిం ఇంట్లో పండగ ఘనంగా నిర్వహించుకోవాలని పంపిణీ చేశాము. ఈ తోఫ ప్రతి ఒక్క పేద మహిళలకు ఇవ్వడంతో అల్లా మాకు ఎంతో సంతోషాన్ని ఆనందాన్ని ఇచ్చాడని , తోఫ పొందిన ప్రతి పేద మహిళలు దీవెనలతో ప్రతి సంవత్సరం ఇలా పంపిణీ చేయడం ద్వారా మాకు ఎంతో ఆనందాన్నిస్తుందని అలాగే ఖాజా బాబు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రతి ఒక్కరిని తన వంతు సాయంగా పేదలకు సహాయం చేశానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఖలీల్ వాజిద్ యూసుఫ్ సాదిక్ రఫీ షఫీ ఈనా ఇమామ్ ఖలీం షబ్బీర్ జావీద్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని



కేసముద్రం (అరుణ ప్రభ న్యూస్) : మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చాగంటి కిషన్ కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని ఈరోజు కేసముద్రం మండల తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ, 1) తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరినీ ప్రభుత్వం తరపున స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి సత్కరించాలి. 2) తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, 10 లక్షల పరిహారం అందించి ఆదుకోవాలి 3) ప్రభుత్వం ద్వారా గుర్తించిన ఉద్యమకారులకు మండల కేంద్రంలో 250 చదరపు గజాల నివాస స్థలము కేటాయించి, డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలి 4) నెలకు 25 వేల రూపాయలు పింఛన్ అందించాలి 5) అర్హత గల ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి 6) ఉద్యమకారులందరికీ ప్రభుత్వ ధ్రువీకరణ పత్రం మరియు గుర్తింపు కార్డులు అందించాలి 7) రాజీవ్ యువ శక్తి స్కీంలో ప్రాధాన్యత ఇవ్వాలి 8) ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, విద్యార్థి, యువజన జెఎసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, చిట్యాల వీరన్న, మోడెం రవీందర్ గౌడ్, దార్ల రామ్మూర్తి, శివారపు శ్రీధర్, వేల్పుల రేవంత్, బాలు మోహన్, వేం నరసింహారెడ్డి, జనిగల పరమేశ్వర్, వంగాల అశోక్, షేక్ ఇమాం, గాడిపెల్లి వెంకట్ ఖన్నా పాల్గొన్నారు.

## భారత వ్యవసాయాన్ని సామ్రాజ్యవాద శక్తులకు అప్పగించే ఇండో-అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి అమెరికా ప్రతినిధి బృందం భారతదేశాన్ని సందర్శించడాన్ని అఖిల భారత విప్లవ రైతు సంఘం( ఏఐకేకేఎస్) తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది

### ధనకుదరం రంగనాథం ఏఐకేఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు



అమరావతి **(అరుణ ప్రభ న్యూస్ ) :** విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, అమెరికా ప్రభుత్వ అధికారిక వాణిజ్య ప్రతినిధి బృందం ఐదు రోజుల పాటు భారతదేశంలో పర్యటిస్తోన్నది. అత్యున్నత సామ్రాజ్యవాద శక్తి ఆయన అమెరికన్ సామ్రాజ్యవాద ప్రతి బృందాన్ని అఖిల భారత విప్లవ రైతు సంఘం (ఏఐకే కేఎస్ ) 'వెనక్కి వెళ్ళండి, అమెరికన్ ప్రతినిధి బృందం!' అనే నినాదాన్ని లేవనెత్తింది. ఈ సమాచారాన్ని ఆ సంస్థ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు అఖిల భారత విప్లవ రైతు సంఘం జాతీయ నాయకుడు శ్రీ ధనకదరం రంగనాథం ఒక ప్రకటన ఇస్తూ, ఈ ప్రతినిధి బృందం లక్ష్యం ఇండో-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడమేనని, దీని కింద అమెరికన్ వస్తువులపై దిగుమతి సుంకాలు గణనీయంగా తగ్గుతాయని చెప్పారు. ఏప్రిల్ 2 నుండి భారతదేశం నుండి దిగుమతి చేసుకునే వస్తువులపై భారీ పన్నులు విధించాలని అమెరికా ఇప్పటికే ప్రకటించింది. అటువంటి ఒత్తిడి ద్వారా భారత ప్రభుత్వం యొక్క చేతిని తిప్పికొట్టడం ద్వారా ఈ సామ్రాజ్యవాద ఒప్పందాన్ని ముగించనున్నారు. సామ్రాజ్యవాద అనుకూల స్వభావం కారణంగా, మోడీ ప్రభుత్వం అమెరికన్ సామ్రాజ్యవాదానికి తలవంచుతోంది. భారత వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ తన 7 రోజుల అమెరికన్ పర్యటన సందర్భంగా ఈ ఒప్పందం గురించి చర్చించారు మరియు అప్పుడప్పుడు దానిని ప్రశంసిస్తున్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన వస్తువుల ఎజెండా ఈ ఒప్పందంలో అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. ఈ ఒప్పందం ముగిసిన తర్వాత, భారతదేశం మాంసం, గింజలు, విస్కీ, కొవ్వు రహిత పాలు, సోయాబీన్స్, మొక్కజొన్న మరియు గోధుమలు, పౌల్ట్రీ మరియు పాల ఉత్పత్తులు మొదలైన అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తులపై పన్నులను తగ్గించాల్సి ఉంటుంది మరియు ఈ వ్యవసాయ ఉత్పత్తులు భారత మార్కెట్లో సామ్రాజ్య ఆధిపత్యాన్ని కలిగి ఉంటాయి. దోచుకోబడకుండా కాపాడుకోవడానికి భారతదేశం భారతదేశంలోకి ప్రవేశించకుండా నిషేధించిన అనేక పంటలు కూడా ఉన్నాయి. ఈ ఒప్పందం ద్వారా ఈ ఉత్పత్తులకు భారత మార్కెట్‌ను తెరవడం అంటే దేశ వ్యవసాయ రంగంలో సంక్షోభం మరింత తీవ్రమవుతుంది. రైతుల పంటలను తక్కువ ధరలకు గుడ్డిగా దోచుకోవడం జరుగుతుంది. ఇప్పటికే రైతులు మరియు కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడేలా చేస్తున్న వ్యవసాయ రుణాలలో మరింత భారీ పెరుగుదల ఉంటుంది. మోడీ ప్రభుత్వం తన ప్రజా కార్యక్రమాలలో మోడీ ప్రభుత్వం యొక్క దేశభక్తిని బహిర్గతం చేస్తుందని రైతు నాయకులు తెలిపారు.అటువంటి సామ్రాజ్యవాద ప్రతినిధి బృందాన్ని స్వాగతించడం ద్వారా అమెరికన్ సామ్రాజ్యవాదానికి తలొగ్గడానికి మోడీ ప్రభుత్వం తీసుకున్న దేశ వ్యతిరేక చర్యను ప్రస్తావిస్తూ. సామ్రాజ్యవాద దేశాలతో ఇటువంటి కొత్త ఒప్పందాలను ఆపడానికి మరియు గతంలో చేసుకున్న దేశ వ్యతిరేక ఒప్పందాలను రద్దు చేయడానికి బలమైన స్వరం వినిపిస్తుంది.

జారీ చేసినవారు:-

**ధనకుదరం రంగనాథం- అఖిల భారత విప్లవ రైతు సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు.౦91 83408 91576**

## ఏకశిలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు









ఐనవోలు **(అరుణ ప్రభ న్యూస్ ) :** హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం,ఖమ్మం హైవేలోని ఏకశిల సి.బి. ఎస్.ఇ.అండ్ స్టేట్ స్కూల్స్ లోని ప్రీ ప్రైమరీ విద్యార్థులు గ్రాడుయేషన్ డే సెలబ్రేషన్ లో అద్భుతమైన ప్రతిభ పాటవాలు కనబరిచి,అందరి మన్ననలు పొందారని ఏకశిల విద్యా సంస్థల అధినేత డా.గౌరు తిరుపతి రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏకశిల విద్యా సంస్థల చేర్మన్ డా.శ్రీ గౌరు తిరుపతి రెడ్డి లేలేత వయసులో నున్న చిన్నారుల్ని అభినందించి,గోల్డ్ మెడల్ మరియు అప్రిసియేషన్ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.అనంతరం మాట్లాడుతూ...చిన్నారుల్ని తక్కువ అంచనా వేయొద్దని,ఇపుడు పిల్లలు 5 జి జ్ఞానంతో పుడుతున్నారని,ఇలాంటి వేడుకలు జరిపి చిన్న పిల్లల్లో దాగిన వివిధ కలల్ని వెలికితీసి,ప్రపంచానికి చాటాలన్నారు.ప్రిన్సిపాల్ ఎం.డి.బాబా ప్రసంగిస్తూ,భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ప్రీ ప్రైమరీ పిల్లల్ని సైతం ఆట,పాత,మాటల్లో తర్ఫీదు ఇవ్వాలని,ఆ మహా సంకల్పంతో చేసిన కార్యక్రమమే ఇదన్నారు.గ్రాడుయేషన్ డే సెలబ్రేషన్ చేద్దామని ప్రణాళిక తెలియజేయగానే ముందుకు వచ్చి శ్రమతో పిల్లల్ని కార్యోన్ముఖులుగా తయారుచేసిన యు.కె.జి.మథర్ టీచర్ శ్రీమతి జయ కుమారి,ప్లే వె ఇన్చార్జ్ శ్రీమతి నసీమా బేగం,శ్రీమతి వి.అనూష,కొరియోగ్రాఫర్ కందిక రాజు తదితరులను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కె.రవి కిరణ్,రెసిడెన్షియల్ ఇన్ చార్జ్ కొండేటి శ్రీనివాస్,అమర్,అరుణ్,పిఇటిలు,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## పారస్తులు తమ వ్యాపార ప్రదేశంలో నేరుగా కొనుగోలు జరుపకూడదు

### వ్యాపారస్తులకు, వేబ్రిడ్జి వారికి నోటీసులు జారీ చేయాలి

### మార్చి 24 న అరణ ప్రజల వచ్చిన వార్తకు స్పందన



కేసముద్రం (అరుణ ప్రభ న్యూస్) : శుక్రవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కేసముద్రం నందు శ్రీ గంట సంజీవరెడ్డి చైర్మన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కేసముద్రం ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ మహబూబాబాద్ రూరల్ సర్వయ్య సమక్షంలో వ్యవసాయ మార్కెట్ బయట వ్యాపారస్తుల వ్యాపార ప్రాంగణంలో నేరుగా కొనుగోలు చేయు క్రమంలో రైతులకు మరియు ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నందున వాటి సమస్యలను అధిగమించు విషయమై వ్యాపారస్తులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరు కూడా తమ వ్యాపార ప్రదేశంలో నేరుగా కొనుగోలు జరుపకూడదని తెలియజేయడమైనది. అదే విధంగా కేసముద్రం ఎస్ఐ కి వ్యాపారస్తులకు మరియు వేబ్రిడ్జి వారికి నోటీసులు జారీ చేయమని తెలిపి ఉన్నారు, అదేవిధంగా సిఐ మార్కెట్ యార్డ్ ను సందర్శించి మిర్చి రైతులతో చర్చించడం జరిగినది. ఇట్టి సమావేశంలో మార్కెట్ కమిటీ మెంబర్ చిదురాల వసంతరావు గారు, కేసముద్రం %ూ.×%. మురళీధర్ రాజ్ మరియు వ్యాపారస్తులు, కార్మిక సంఘ నాయకులు, దడువాయి సంఘ నాయకులు, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



సమాజ హితం - మా అభిమతం
www.arunaprabha.com
అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
24 Mar 2025 - Page 8

మార్కెట్ ఆదాయానికి గండి రోడ్డుపైనే కాటలు పెట్టి కొనుగోలు
కేసముద్రం వ్యవసాయ మార్కెట్ రాబోయే రోజుల్లో క్రీడా మైదానం గా మారుతుందా
గత వారం నుండి మొక్కల జీరో దందా నిద్రపోతున్న అధికారులు
రోడ్డుకు ఆనుకొని వే బ్రిడ్జ్ లారీలు ట్రాక్టర్లతో ట్రాఫిక్ జామ్
రెండు రోజుల నుండి మార్కెట్ బందు ఇదే అదునుగా భావించిన వ్యాపారులు

## డోర్నకల్ ఎమ్మెల్యే కు మంత్రి పదవి కల్పించాలి

### మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోత్ నరేష్





(అరుణ ప్రభ న్యూస్) : లంబాడి సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోత్ నరేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో తమ లంబాడ సామాజిక వర్గానికి చోటు కల్పించాలని కోరుకుంటున్నాము,రాష్ట్రంలో 32 లక్షల జనాభా ఉన్న లంబాడీలకు మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాల్సిందే,త్వరలో మంత్రి మండలి విస్తరణ జరగనున్న నేపథ్యంలో మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే గత అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల పైచిలుకు మెజారిటీ తో గెలుపొంది నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటు పడుతూ ఆనతి కాలంలోనే నియోజక వర్గ ప్రజలతో పాటు జిల్లా ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. గడచిన బిఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ జిల్లా అన్నిరంగాల్లో ఎనుకబాటుకు గురైంది కావున సీఎం రేవంత్ రెడ్డి యువకుడైన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు మంత్రి పదవి ఇచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని, పార్టీ అధిష్టానాన్ని కోరారు.

## సర్వమతాలకు నిలయం మన భారతదేశం

### హిందూ ముస్లింల సోదర భావానికి చిహ్నం

### మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు





తొర్రూర్ (అరుణ ప్రభ న్యూస్) : పట్టణ కేంద్రంలోని స్థానిక జమా మసీదులో మాజీ జెడ్పిటిసి,జెడ్పిఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ ఇఫ్తార్ సమయంలో ముస్లిం సోదరులకు వివిధ రకాల పండ్లను అందజేసి ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని తెలుపుతూ, ఇలాంటి కార్యక్రమాల వల్ల హిందూ,ముస్లింల మధ్య సోదర భావానికి చిహ్నంగా ఉంటుందని,భారతదేశం సర్వ మతాలకు నిలయమని, భిన్నత్వంలో ఏకత్వం కలిగిన ఏకైక దేశం కేవలం భారతదేశం అని తెలిపారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర, సోదరీమణులు ఎంతో నిష్ఠతో ఉపవాసాలు ఉంటూ, భక్తిశ్రద్ధలతో ఐదు పూటల నమాజ్ కార్యక్రమాలను చేపడుతూ మహమ్మద్ ప్రవక్త చూపిన మంచి మార్గంలో నడుస్తారని పేర్కొంటూ ముస్లిం సోదరులందరికీ ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు ప్రతినిధులు వెల్తూరి పూర్ణ రామచందర్, రాయిశెట్టి ఉపేందర్,పెందోట కిషన్ రావు,పొన్నోజుయశ్వంత్, సామాజిక నాయకులు మహంకాళి శ్రీనివాస్,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల గోస పట్టించుకోరా

### కేసముద్రం లో కరోనా కంటే ముందు ఆగిన రైలు బండ్లు తిరిగి అగవ







కేసముద్రం (అరుణ ప్రభ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం శుక్రవారం గతంలో మహబూబాద్ తాలూకాలో ఉన్న కేసముద్రం 40 సంవత్సరాల క్రితమే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గుర్తింపు పొందిన ఆసియా ఖండంలోనే మొదటి మార్కెట్, వడ్ల మిల్లులు,నూనె మిల్లులు, ఇప్పుడు బియ్యం మొదలైన వాటితో గుర్తింపు కేసముద్రం ఆ రోజుల్లోనే పలు ప్యాసింజర్ రైళ్లకు, ఎక్స్ప్రెస్, ధూమ శకటం ఉన్న ఇంజన్లకు కేసముద్రం స్టేషన్లో ఇంజన్లకు దాహార్తిని తీర్చేది. నాడు ఇప్పుడు ఉన్నటువంటి ఆర్యవైశ్య భవనం పక్కనుండి రైల్వే వాళ్ల ఇప్పుడు బియ్యం కోసం, యూరియా కోసం, పలు సరుకుల ఎగుమతి, దిగుమతుల కోసం డక్కా రోడ్డు ఉండేది. కాలక్రమేనా అది ఏమైందో రైల్వే అధికారులే గుర్తించాలి. అంతటి





చరిత్ర గలిగిన కేసముద్రం రైల్వే స్టేషన్ లో రైతులకు, వ్యాపారులకు, మన జిల్లాల రాష్ట్రాల నుండి వచ్చేటువంటి వ్యాపారుల కోసం వారి సౌకర్యార్థం రైల్వే ఉన్నత అధికారులు సందర్శించి ఆ రోజులలోనే కేసముద్రం రైల్వే స్టేషన్లో కొన్ని రైళ్లకు ఆగేవిధంగా చర్యలు తీసుకున్నారు. కానీ నేడు కరోనా కంటే ముందున్నటువంటి ట్రైన్లను కేసముద్రం రైల్వే స్టేషన్ లో ప్యాసింజర్ రైళ్లు, ఎక్స్ప్రెస్ రైళ్లు యధావిధిగా నడపాలి.. లింక్ ఎక్స్ప్రెస్,తిరుపతి నుంచి సికింద్రాబాద్ పద్మావతీ ఎక్స్ ప్రెస్,మచిలీపట్నం, సికింద్రాబాద్ నుంచి మణుగూరు వెళ్లే సూపర్ ఫాస్ట్ బెల్లగా%శీ% నుంచి మణుగూరు వెళ్లే ఎక్స్ప్రెస్, మణుగూరు నుండి కాజీపేట ప్యాసింజర్, ఆప్ అండ్ డౌన్... విజయవాడ ుండి కాజీపేట మధ్య నడిచే ప్యాసింజర్ రైలు, తో పాటు కొత్తగా ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ హల్టింగ్ కల్పించాలి..జర్నలిస్ట్ ల,వృద్ధులు సబ్సిడీపై ఇస్తున్న రాయితీ కల్పించాలి.. ప్యాసింజర్ రైళ్లను ఎక్స్ప్రెస్ రైళ్లు మార్చి ఎక్స్ప్రెస్ చార్జీలను వసూలు చేస్తున్నారు. మళ్ళీ ప్యాసింజర్ చార్జీల ను అమలు పర్చాలి. అంటూ రైలు ప్రయాణ ప్రియులు, వివిధ గ్రామాల ప్రజలు, ప్రయాణికులు కోరుచున్నారు.

## లాల్ బహుదూర్ గంజ్ వ్యవసాయ మార్కెట్మార్కెట్ కు శనివారం నుంచి సెలవులు

### వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయము,కేసముద్రం









కేసముద్రం (అరుణ ప్రభ న్యూస్) : మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కు ఈనెల 29 నుంచి ఏప్రిల్ 1 వరకు వరుసగా నాలుగు రోజుల పాటు సెలవులు ప్రకటించారు. సంబంధిత శాఖ జారీ చేసిన ఆదేశాల మేరకు మార్కెట్ కార్యాలయం ధ్రువీకరించింది. ఈ నెల 29 శనివారం అమావాస్య, 30 ఆదివారం ఉగాది, 31 సోమవారం రంజాన్, ఏప్రిల్ 1మంగళవారం రంజాన్ మరుసటి రోజు సెలవులుగా పేర్కొన్నా-రు. తిరిగి 2 వ, తేదీ బుధవారం మార్కెట్ యధావిధిగా కొనసాగుతుందని వెల్లడించింది .రైతులు గమనించి తమ ఉత్పత్తులను సెలవు రోజులలో తీసుకురావద్దని సూచించింది.

# 11మంది రైతులకు 10 లక్షల సన్నకార రుణాలు చెక్కులు పంపిణీ:చిన్న గోల్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గౌరవ చైర్మన్ బొమ్మ దవనకర్ గౌడ్



శంషాబాద్(అరుణ ప్రభ న్యూస్):శంషాబాద్ మండల చిన్న గోల్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గౌరవ చైర్మన్ బొమ్మ దవనకర్ గౌడ్ అధ్యక్షతన మహాజనసభ నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో ప్యాక్స్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 11మంది రైతులకు 10 లక్షల సన్నకార రుణాలు చెక్కులను అందించడం జరిగిందన్నారు.అదేవిధంగా సరైన పత్రాలు లేనిది ఐదు మంది రైతులను ఓటు జాబితా నుండి తొలగించడం జరిగినదన్నారు.అదేవిధంగా 191 మంది స్వర్గస్తులైన రైతులను ఓటరు జాబితా నుండి తొలగించడం జరిగిందని తెలిపారు.బొమ్మ రావణాకర్ గౌడ్ మాట్లాడుతూ...సంఘం అందించే సేవలను ప్రతి రైతు సంఘం ఇచ్చే ప్రతి రుణాన్ని తీసుకోవాలని ప్రతి రైతు బాగుపడాలని తెలపడం జరిగిందన్నారు.బంగారంపై రుణాలు ఇదివరకు 40000/- 10 గ్రాములకు గాను 50 వేల రూపాయలు10 గ్రాములకు ఇచ్చేంతకు తీర్మానం చేయడం జరిగింది.అదేవిధంగా ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతుల సూచనలు సలహాలు తీసుకొని వారిని సమాధానపరుస్తూ సభను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మ%శీ%చర్ల మోహన్ రావు,పాలకవర్గ సభ్యులు ఏనుగు దేవేందర్ రెడ్డి, బాల్య నాయక్,ప్రశాంత్ రెడ్డి,విజయలక్ష్మి,రూప సీఈవో యాదయ్య,మధుమతి,సురేష్,జగపతి,వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు బాల్రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సురేష్ కుమార్,కుమ్మరి నరసింహ,నారాయణరెడ్డి వట్టెల మల్లేష్ యాదవ్ నవారు అనంతరెడ్డి యాదిరెడ్డి ప్రభాకర్ పాండురంగారెడ్డి తదితరులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నా ఆలోచన ఎల్లప్పుడూ నియోజకవర్గ అభివృద్ధిపైనే ఉంటుంది:షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



షాద్ నగర్,(అరుణ ప్రభ న్యూస్):షాద్ నగర్ ఫరూఖ్ నగర్ ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి కల్యాణ లక్ష్మి,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో కేశంపేట్ లో సహా 5 మండలాల సంబంధించిన 218 మంది కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు 2కోట్ల 18 లక్షల5288 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 65 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 24 లక్షల 5 వేలరూపాయల చెక్కులను మొత్తం 2 కోట్ల 42లక్షల 30,288 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కేశంపేట మండల మాజీ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాసన సభలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపించడం పై హర్షం వ్యక్తం చేసిన గిరిజనులు

-మండల సేవాలాల్ సేన అధ్యక్షులు బాదావత్ సురేష్



చిన్నగూడూరు (అరుణ ప్రభ న్యూస్) : బంజారా జాతి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ గొప్ప హర్షించదగ్గ విషయం రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో బంజారా లు మాట్లాడే భాష గోర్బోలిని రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసులు పంపించడం దానికి హర్షం వ్యక్తం చేస్తూ..బంజారాలు అనేక ప్రాంతాల్లో వేరువేరు రాష్ట్రాల్లో నివసిస్తున్న మేము మాట్లాడే భాష ఒకటే కల్చనటువంటి భాషగా ఇన్ని రోజులు రాజ్యాంగంలో గుర్తింపు లేదు అనేక సంఘాలుగా అనేక సంవత్సరాలుగా మా భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని చెప్పిన డిమాండ్ చేస్తున్నాం. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం ముఖ్యమంత్రి కి అలాగే మంత్రులకు అందరికి కూడా బంజారా ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తూ వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తూ యావత్ బంజారా జాతి బిడ్డలు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

# కోటి రూపాయలు పైన విలువైన గంజాయి దహనం

మాదకద్రవ్యాల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం – జిల్లా ఎస్పీ సురేంద్రనాథ్ కేకన్





మహబూబాబాద్ అర్బన్(అరుణ ప్రభ న్యూస్) : మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా సీజ్ చేయబడిన ఒక కోటి ఇరవై ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల నాలుగు వందల రూపాయలు (1,28,29,400/-) విలువైన



513 కేజీ 176 గ్రాముల గంజాయిని మహబూబాబాద్ జిల్లా పోలీసులు ధ్వంసం చేశారు. కాకతీయ మెడిక్లీన్ ఏజెన్సీ, ఉప్పుగల్లు, హన్మకొండలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మరియు మాదకద్రవ్యాల నిరోధక శాఖ ఆధ్వర్యంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ సభ్యుల సమక్షంలో గంజాయి దహనం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ గంద్రతి మోహన్,టౌన్ డీఎస్పీ తిరుపతి రావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, గూడూరు సీఐ సూర్య ప్రకాష్, మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్,మరిపెడ సీఐ రాజకుమార్, అధికారులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు గత కొంతకాలంగా చేపట్టిన విస్తృత తనిఖీల్లో పట్టుపడి 9 కేసులలో స్వాధీనం చేసుకున్న గంజాయిని జిల్లా మద్యకద్రవ్యాల నిరోధక చట్టం నిబంధనల ప్రకారం ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లాలో మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని,యువతను డ్రగ్స్ మాయలోకి దూరనీయకుండా అవగాహన కార్యక్రమాలు, కఠినమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎవరైనా మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం గురించి సమాచారం అందిస్తే ఆ వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు

# కేసముద్రం మార్కెట్లో మిర్చి లాట్ గోల్ మాల్, అస్త వ్యవస్థ



కేసముద్రం(అరుణ ప్రభ న్యూస్) : కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో వ్యవసాయ మార్కెట్లో ఈరోజు ఉదయం ఒక రైతు మిర్చి బస్తాలు 14 తీసుకురాగా ఎస్ టి సి (ట్రేడర్స్) వాళ్ళు టోకెన్స్ ఇచ్చినారు, ఈ కార్యక్రమంలో ఒక్క సరైన వ్యక్తి ఆ బస్తాలను బయటికి తీసుకువెళ్లి వాటిని మార్చి మళ్లీ అదే స్థానంలో పెట్టినాడు ఇది మధ్యాహ్నం జరిగిగా మార్కెట్ సెక్యూరిటీ గార్డు పట్టించుకోకపోవడం వల్లనే సంఘటన జరిగిందని (ట్రేడర్స్) యాజమాన్యం ఆందోళన చేస్తున్నారు, ఇట్టి విషయము మార్కెట్ యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది తెలియాల్సి ఉంది.

# జనగామ చౌరస్తాలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన

జనగామ(అరుణ ప్రభ న్యూస్) : రైతులపై పంజాబ్ ప్రభుత్వం [illegible]



# వానాకాలం 2025 పంటకాలానికి కావల్సిన విత్తనాలు, సరఫరా మరియు లభ్యతపై సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల

- విత్తనోత్పత్తి రైతుల ప్రయోజనాలు కాపాడేవిధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశాలు
- అన్ని పంటల విత్తనాలను ముందస్తుగానే రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు
- నాణ్యమైన విత్తనాల ఎంపికలో, కొనుగోళ్లలో రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి %-% మంత్రి తుమ్మల



(అరుణ ప్రభ న్యూస్) : 28.03.2025 సెక్రటేరియట్ లో, గౌరవ వ్యవసాయశాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు వానాకాలం 2025కు సంబంధించి విత్తనాల అవసరం, లభ్యత మరియు సరఫరాపై రాష్ట్రస్థాయి వ్యవసాయాధికారులతో విత్తన కంపెనీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. [illegible]

# మైదానాల ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజం

క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వం

జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలకు హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్





(అరుణ ప్రభ న్యూస్) : క్రీడల ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించవచ్చని, క్రీడలను ప్రోత్సహించడం అంటే భవిష్యత్ తరాలను నిర్మించడమేనని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న , 4 వ కియో జాతీయ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలకు ఆయన ముఖ్య అతిథి గా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడా మైదానాల ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని, అన్ని వయసుల వారికి వర్షాల వారికి క్రీడలు ఎంతో అవసరమని రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న క్రీడా మైదానాలను క్రీడాకారులు విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. బీసీ సంక్షేమ శాఖ %-% రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడ ల పై ఆసక్తి ఉండి కాబట్టే క్రీడలకు అధిక బడ్జెట్ కేటాయించడం జరిగిందని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రీడా మైదానాల వైపు మళ్ళీ దిశగా ప్రభుత్వము వివిధ క్రీడా కార్యక్రమాలు చేపడుతుందని ఆయన అన్నారు. శాసనమండలి సభ్యులు తెలంగాణ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కరాటే క్రీడకు తెలంగాణలో పల్లె పల్లెలో ఎంతో ఆదరణ ఉందని, అనేక మండల కేంద్రాల్లో కరాటే శిక్షణ కేంద్రాలు విరివిగా ఉన్నాయని ఆయన అన్నారు. ,జాతీయ కరాటే ఛాంపియన్షిప్ దిగ్విజయంగా నిర్వహిస్తున్న తెలంగాణ లో భవిష్యత్ లో ఆసియన్ కరాటే ఛాంపియన్షిప్ కూడా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిలాష అని , త్వరలోనే ఆసియన్ కరాటే ఛాంపియన్షిప్ ను హైదరాబాద్ లో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో మరెన్నో జాతి అంతర్జాతీయ పోటీలు హైదరాబాదులో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని అన్ని క్రీడా ఫెడరేషన్లు హైదరాబాద్ వైపు చూస్తున్నాయని అన్నారు. గ్రామస్థాయి నుండి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాల్లో భాగమే ఈ క్రీడా పోటీల నిర్వహణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఎండి శ్రీమతి సోనీ బాలాదేవి, భారతక్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్, ఒలంపియన్ భాస్కర్ నికత్ జరీన్, కరాటే ఇండియా ఆర్గనైజేషన్ అధ్యక్షులు భరత్ శర్మ కార్యదర్శి సంజీవ్ జాంగ్ర, కోశాధికారి బంటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కీర్తన్ వివిధ రాష్ట్రాల కరాటే అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
శనివారం - 29 - మార్చి - 2025

# ఉప్పల్లో దళితుని భూమి పై కన్నేసిన నాయకులు

2 ఎకరాల 12 గుంటల భూమి పై కన్ను

మాకు ఆ భూమి జీవనాధారం తిరుపతి

దళితుని అనే కారణంగా తాసిల్దారు కక్ష సాధింపు మానుకోవాలి



(అరుణ ప్రభ న్యూస్) : ఉప్పల్‌లోని హైకోర్టు కాలనీని ఆనుకుని ఉన్న చిల్కానగర్‌లోని అరటితోటలోని భూస్వాముల చట్టబద్ధమైన నిజమైన యజమానులం మా ప్రయోజనాలకు హాని కలిగించే రెవెన్యూ అధికారుల మోసాలపై మాకు తగిన న్యాయం చేయాలి ఎం. తిరుపతి మాట్లాడుతూ సర్వే నంబర్ 789, 58 ఎకరాల 9 గుంటల భూమి ఈ సర్వే నెంబర్ పైన ఉన్నది, ఈ భూమిని మా తాతలు కొమ్ము ఎల్లయ్య, కొమ్ము మారయ్య, మా నాన్న కొమ్ము స్వామి గత 70 సంవత్సరాల నుండి మేము ఈ భూమిని కాపాడుతున్నాము మాకు ఈ భూమిని నిజాం సర్కారు మేము డబ్బులు వాయిస్తామని కొమ్ము కాస్తామని ఈ భూమిని ఈనాముంగా ఇచ్చారు అలాంటి భూమిని మాకు దక్కకుండా తాసిల్దారు మాపై కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారు, ఈ భూమిపైనే జీవనాధారం అలాంటి భూమిని ఉప్పల్ తాసిల్దారు మా యొక్క పాసుబుక్కును రద్దు చేయడం బ్లాక్లిస్టులో పెట్టడం ఎంతవరకు సమంజసం, మా పాసుబుక్కులో 2 ఎకరాల 12 గుంటలు ఉన్నది, ఆ భూమిలో మేము అరటి తోట ఆకుకూరలు పండించుకుని జీవనోపాధి కల్పించుకుంటున్నాము అలాంటి భూమిని తాసిల్దారు కన్ను వేసి మాకు దక్కకుండా చేస్తున్నది, ఇక్కడ కౌలుదారులు ఉల్లు రాజయ్య, ఉల్లు యాదయ్య 20 గుంటలు ఉన్నది వారు కూడా జీవనోపాధి వ్యవసాయం చేస్తున్నారు, మా తాతగారి మొత్తము 58 ఎకరాల 9 గుంటల భూమిని అందరు కబ్జా చేసి మాకు మిగిలింది 2 ఎకరాల 12 గుంటల మాత్రమే మిగిలింది రికార్డు నుండి తొలగించిన ఉప్పల్ తహసిల్దార్, పట్టా భూమిలో ప్రభుత్వ భూమి అంటూ సూచిక బోర్డును ఏర్పాటు చేశారు, ఈ భూమిపైన మాకు సర్వాధికారులు ఉన్నాయని మమ్మల్ని దళితులని అని చిన్న చూపు చూస్తున్నారని వాపోయారు, ఈ భూమి ఉన్న పాస్ బుక్ ఇవ్వాలని బ్లాక్లిస్టు నుంచి తొలగించాలని లేని పక్షంలో పై అధికారుల కు ఫిర్యాదు చేస్తామని, మేము మాదిగలమని మమ్మల్ని చిన్నచూపు చూస్తున్నారని లేనిపక్షంలో మాకు తగిన న్యాయం జరగకుంటే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి ఫిర్యాదు చేస్తామని దళితులకు తగిన న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రిజర్వేషన్లు కల్పించడంలో మాకు దోచిపెడుతారని మాకు ముఖ్య మంత్రి ద్వారానైనా మా యొక్క భూమి మాకు దక్కుతుందని భావిస్తున్నాము అని తిరుపతి తెలియజేశారు.

## కుత్బుల్లాపూర్‌లో "జై బాపు జై భీమ్ జై సంవిధాన్"

# సన్నాహక సమావేశం హాజరైన

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి





కుత్బుల్లాపూర్ మార్చి 28 (అరుణ ప్రభ) ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మరియు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు, ప్రజాస్వామ్య పరిరక్షణ, మహాత్మా గాంధీ, డా.బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలను ప్రజలకు చేరువ చేసే కార్యక్రమం "జై బాపు జై భీమ్ జై సంవిధాన్". ఈ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి సూచనల మేరకు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సన్నాహక సమావేశానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్వారెడ్డి భూపతిరెడ్డి హాజరై, ముఖ్య ప్రసంగం అందించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కొనసాగించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నేతలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి (అరుణ ప్రభ న్యూస్) : పవిత్ర రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఈద్గా లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న %ూాజ% చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని %ూాజ% చైర్మన్ గాంధీ అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని , అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని , ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు, ముస్లిం సోదరులు, మహిళ సోదరీమణులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



జనగామ (అరుణ ప్రభ న్యూస్) : కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలలో గీత కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలలను అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి డిమాండ్ చేశారు.జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కమిటీ సమావేశంలో గోపి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18మాసాలు గడుస్తున్నా కల్లు గీతా కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మీనా వేశాలు వేస్తుందని అన్నారు.జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టడానికి కూడా మీనావేశాలు వేస్తుందని దుయ్యబట్టారు.ఇచ్చిన హామీలను అమలు చేసి గీతా కార్మికుల సంక్షేమానికి బడ్జెట్లో 5000 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక గ్రంథాల పఠనంతో మనశ్శాంతి,వ్యక్తిత్వ వికాసం



సీతానగరం (అరుణ ప్రభ న్యూస్) : ఆధ్యాత్మిక గ్రంథాల పఠనం ద్వారా మనస్సు ప్రశాంతత,మానసిక ఒత్తిడి నివారణ,వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతాయని అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ వంగలపూడి మసీదు గురువు ముహమ్మద్ అక్బర్ పేర్కొన్నారు.శుక్రవారం సీతానగరం మండలం వంగలపూడి అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ మసీదు లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.ఖురాన్ ముస్లింలకు అత్యంత పవిత్ర గ్రంథం అని,ఇది దైవం నుండి ప్రవక్త ముహమ్మద్ పై అవతరించబడిన దివ్య సందేశం అని వివరించారు.ఖురాన్ గ్రంథం నేర్చుకోవడం మరియు కంఠస్థం చేయడం ముస్లింల పవిత్ర బాధ్యతని ఖురాన్ నేర్చుకొని,ఇతరులకు నేర్పే వాడు మీలో ఉత్తముడు అని ప్రవక్త ముహమ్మద్ బోధించారని అన్నారు.ఖురాన్ చదవిన ప్రతిసారి,ప్రతి అక్షరానికి పదింతల పుణ్యం లభిస్తుందని అదే విధంగా,పిల్లలను చిన్న వయస్సు నుంచే ఖురాన్ కంఠస్థం చేయడం ప్రోత్సహించాలని,ఖురాన్ పఠనంతో మానసిక ప్రశాంతత,కుటుంబ సౌభ్రాతృత్వం,సమాజ శ్రేయస్సు సాధ్యమవుతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖురాన్ నేర్చుకున్న వారిని ప్రోత్సహిస్తూ సన్మానించారు.ఈ సందర్భంగా వంగలపూడి మసీదు ప్రెసిడెంట్ షేక్ ఖాసీం ఫారూఖ్ మాట్లాడుతూ..ఖురాన్ పఠనం మనసును ప్రశాంతంగా,దుఃఖాన్ని తొలగించే ఔషధంగా పనిచేస్తుందని గృహాల్లో ఖురాన్ పఠనం వల్ల శాంతి వాతావరణం ఏర్పడుతుందని ఖురాన్ నేర్చుకున్న వారికి పరలోకంలో ఉన్నత స్థానం లభిస్తుందని,కంఠస్థం చేసిన వారికి పరలోకంలో ప్రత్యేకమైన గౌరవం ఉంటుందని ఇస్లాం బోధిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమం ఆధ్యాత్మికత,సమాజ శ్రేయస్సు,మత సామరస్యాన్ని ప్రోత్సహించేందుకు ఒక మైలురాయి అని అహ్మదీయ ముస్లిం మత పెద్దలు అభిప్రాయపడ్డారు.ఖురాన్ అధ్యయనం,ఆచరణ ద్వారా సమాజం మొత్తం ఒక శాంతిమయమైన దిశగా సాగాలి అని పలువురు పేర్కొన్నారు.

# నిర్మాణ పనులు అడ్డుకుంటున్న పంచాయతీ కార్యదర్శి

అన్ని అనుమతులు ఉన్నాయని బాధితులు ఆరోపణ.





ఐనవోలు (అరుణ ప్రభ న్యూస్) : హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం, పంతిని గ్రామంలో నూతన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి అన్ని అనుమతులు ఉన్నప్పటికీ గ్రామ కార్యదర్శి కావాలని ఆటంకాలు సృష్టిస్తూ అభివృద్ధి అడ్డుకుంటున్నారని ఫంక్షన్ హాల్ బాధితుడు మెరుగు రమేష్ ఆరోపించారు. బాధితులు మెరుగు రమేష్ తెలిపిన వివరాల ప్రకారం 323. సర్వేనెంబర్. భూమిని నాలా కన్వెన్షన్ చేసుకుని కూడా పర్మిషన్ తీసుకున్నట్లు చెప్పారు.పంచాయతీ కార్యదర్శి ఫంక్షన్ హాల్ కు కూడా, అనుమతి లేదంటూ నోటీసులు జారీ చేసి కావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు చెప్పారు. ఇరిగేషన్ అధికారులు, కూడా అధికారులు రెవెన్యూ మండల తాసిల్దార్, అగ్నిమాపక అధికారుల పర్మిషన్ అనుమతులు తీసుకున్నట్లు చెప్పారు. నిర్మాణంపై పై బ్యాంకులో లోన్ తీసుకున్నట్లు. చెప్పారు పూర్తి డాక్యుమెంట్ లేనట్టయితే లోన్ మంజూరు ఎలా అవుతుంది. కావాలని గ్రామ అధికారి నాపై ఒత్తిడి చేస్తుంది. ఫంక్షన్ హాల్ ప్రాజెక్టుపై 1. పర్సెంట్ కమిషన్ గ్రామ కార్యదర్శి అడుగుతున్నట్లు ఆరోపించారు. కమిషన్ ఇవ్వని కారణంగా నోటీసులు జారీచేసి గ్రామ సిబ్బందితో నిర్మాణ పనులకు ఆటంకాలు కలిగిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు బాధితుడు మెరుగు రమేష్ ఆరోపించారు. లెవెల్ వన్, లెవల్ టు మాన్యువల్ గా పర్మిషన్ డాక్యుమెంట్ గ్రామ కార్యదర్శి సబ్మిట్ చేసినప్పటికీ టెక్నికల్ పర్మిషన్ రావాలి అని కుంటి సాకులు చెబుతూ పనులకు ఆటంక%శీ% కలిగిస్తున్నారని అధికారులు ఆఫీసులో టెక్నికల్ ప్రాబ్లం వల్ల ఆన్లైన్ అనుమతి పత్రాలు ఇవ్వలేకపోయామని మ్యానువల్ గా లేఅవుట్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అనుమతి పత్రాలు జారీ చసిన జిరాక్స్ ప్రజల పత్రిక విలేకరుల సమావేశంలో మెరుగు రమేష్ ఆరోపించారు.

పంతిని గ్రామ కార్యదర్శి వివరణ.

పంతిని గ్రామ కార్యదర్శిని వివరణ కోరగా ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులపై కూడా అధికారులు, ఎంపీడీవో కార్యాలయం నుండి నిర్మాణ పనులు నిలిపివేయాలని పై అధికారులు ఆదేశాలు జారీ చేశారని అందులో భాగంగానే. అధికారుల ఆదేశానుసారం ఫంక్షన్ హాల్ యజమానికి నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. తనకు ఎవరిపై కోపం ద్వేషం లేదని గ్రామ కార్యదర్శి వివరణ ఇచ్చారు.

# అందాల పోటీలు మహిళా సాధికారతకు సంకేతమాలి ?

72వప్రపంచ సుందరి పోటీలను వ్యతిరేకిద్దాం !

ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు పగడిపాల తిరుపతమ్మ




తొర్రూరు (అరుణ ప్రభ న్యూస్) : మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో శుక్రవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు మే 5 నుండి 31 వరకు హైదరాబాద్ ప్రాంతంలో జరిగే ప్రపంచ సుందరి పోటీలను వ్యతిరేకిస్తూ ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని తెలిపి కార్యాలయ ఏవో బాలకిషన్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. తదనంతరం ప్రగతిశీల సంఘం డివిజన్ సహాయ కార్యదర్శి ఉడుగుల కనకమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు,రాష్ట్ర కమిటీ సభ్యురాలు పగిడిపాల తిరుపతమ్మ మాట్లాడుతూ మే -31 జరుగుతున్న 72 వ ప్రపంచ సుందరిపోటీలు(మిస్ వరల్డ్) హైదరాబాద్ లో జరగడం ద్వారా ఉద్యోగాలు వస్తాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలకు తినడానికి తిండి తాగడానికి నీళ్లు, మౌలిక సదుపాయాలు కల్పించడం లో విఫలమైన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తానే అంటే తందనా అనడం ఇంకా గమ్మత్తుగా ఉందని దుయ్యబట్టారు.ప్రజలకు పింఛన్లు,ఇందిరమ్మ ఇళ్లు, సిసి రోడ్లు సైడ్ కాల్వలు నిర్మించాలని ఏడాదికి లక్ష ఉద్యోగాలు హుష్ కాకి, ఉద్యోగ కాలెండర్ ప్రకటించలేదేం? మరిచి మద్యం,మాదకద్రవ్యాలు నియంత్రణ, మహిళా భద్రత మహిళాహింస లపై చర్యలు తీసుకోవాలని సృహ లేని ప్రభుత్వం ఇది వదిలిపెట్టడం జరిగిందని పేర్కొంటూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడేది భారతమాత ముచ్చట్లు చేసేవి స్త్రీ ని అగండి సరుకుగా కొలతలు నగ్నంగా ప్రదర్శనలు చేయించడం ప్రజాస్వామ్య వ్యవస్థ అవమానించడమే అన్నారు.4 కోట్ల ప్రజల ముక్తా కంఠంతో ప్రపంచ సుందరి పోటీలు ఏక కంఠంతో వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఉడ్గుల ఐలమ్మ ,సుశీల, దుబ్బాక,భూపతి ,లక్ష్మి ,గోడిశాలకమలమ్మ,చంద్రకల చెల్లుమల్ల తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం..

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ సంక్షేమ ఫలాలను ప్రతి కార్యకర్తకు వరకు తీసుకువెళ్లాలి..




నిజామాబాద్ ప్రతినిధి.. ( అరుణ ప్రభ న్యూస్ ).. : శుక్రవారం నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని 23,24,25 డివిజన్ ఇంచార్జ్ అంతరెడ్డి విజయ్ పాల్ రెడ్డి ఆధ్వర్యంలో "జై బాపు, జై భీమ్,జై సంవిధన్" సన్నాహక కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బొబిల్లి రామకృష్ణ హాజరై ప్రసంగించారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం దిశగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణబద్ధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇందులో ముఖ్యంగా యువత ముందుండి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో 23 డివిజన్ కాంగ్రెస్ నాయకులు సాయరెడ్డి గారు, సంపత్ రెడ్డి మరియు 24 డివిజన్ కాంగ్రెస్ నాయకులు పోలాఉష, కస్తూరి గంగరాజు మరియు 25డివిజన్ కాంగ్రెస్ నాయకులు అంతరెడ్డి దేవేందర్ రెడ్డి, వేముల ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు సాయి ప్రదీప్ శివ నవీన్ రాజు సందీప్ కృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతుల గోస వినని మనసు లేని ప్రభుత్వం కాంగ్రెస్

విపరీతమైన ఎండలకు వరి పంట ఎండిపోతున్న సాగునీరు అందించడంలో రేవంత్ సర్కార్ విఫలం..

అర్బన్ ఎమ్మెల్యే దంపాల్ సూర్యనారాయణ గుప్తా ధ్వజం



నిజామాబాద్ ప్రతినిధి.. ( అరుణ ప్రభ న్యూస్ )... : విపరీతమైన ఎండలకు ఓవైపు పంటలు ఎండిపోయే దశకు వచ్చిన చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు అందుకే ఇవ్వకపోవడం ప్రభుత్వ వైఫల్యం అని ఆయన అన్నారు.బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ధర్నా చౌక్ లో నిర్వహించిన రైతు సత్యాగ్రహ దీక్షలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చిన వెంటనే లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని చేసిన హామీలు ఎక్కడిపోయాయని ప్రశ్నించారు. పంటలకు నీరు లేక రైతులు కష్టాల్లో ఉన్నా ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాం సుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభంపై ప్రభుత్వం మౌనంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు ఒక్క రూపాయి కూడా ఆర్థిక సాయం అందించలేదని, ప్రభుత్వం నిర్వాకం వల్ల రైతులు కంట నీరు పెడతున్నారని మండిపడ్డారు. అకాల వర్షాలు, కరెంట్ కొరత కారణంగా పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇటీవల నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుపై కాంగ్రెస్ నేతలు అసహనం చూపుతున్నారని, కానీ పసుపు రైతులకు ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు. గతంలో పసుపు రైతుల కోసం రోడ్డెక్కిన కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు మౌనంగా ఉండటం దురదృష్టకరమన్నారు. రైతుల కష్టాలను పట్టించుకోని ఈ ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసి, సమస్యలను పరిష్కరించాలి అని ఎమ్మెల్యే ధన్ పాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,ఈ మండల నాయకులు, కిసాన్ మోర్చా రాష్ట్ర, జిల్లా, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు వివిధ మోర్చాల జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 9 కేజీల ఎండుగంజాయి పట్టివేత

ఒరిస్సా రాష్ట్రం నుండి మహారాష్ట్రకు తరలిస్తున్న క్రమంలో పట్టుబడిన నిందితులు

గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసిన పోలీసులు



తొర్రూరు (అరుణ ప్రభ న్యూస్) : తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణంలోగంజాయినీ పట్టుకున్న పోలీసులు మహారాష్ట్రకు చెందిన ఇద్దరు వ్యక్తుల నుండి సుమారు 9. కేజీల గంజాయి ఒరిస్సా రాష్ట్రం నుండి 9.5 కేజీలు 2.5 లక్షల విలువ గల ఎండు గంజాయిని మహారాష్ట్ర తీసుకెళు తున్న క్రమంలోతొర్రూరు బస్టాండ్ ఆవరణంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసు వారికి అనుమానాస్పదంగా కనిపించగా వారిని ప్రశ్నించగా గంజాయి తీసుకెళ్తున్నామని చెప్పగా పట్టుకున్న పోలీసులు గంజాయి తరలిస్తున్న 1 వికాస్ పీతాంబర్ మోతె 2 నరేష్ పాండురంగ అను ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని,గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై ఉపేందర్ ఒక ప్రకటనలోతెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే భర్త రఫ్ చేయాలి

రైతు ఉద్యమాన్ని అణచివేయడంలో ఏకమైన ఆమ్ ఆద్మీ పార్టీ బిజెపిలు

ఎస్ కే యం ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో జరిగిన ధర్నా




వరంగల్ (అరుణ ప్రభ న్యూస్): పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే బర్త్ రఫ్ చేయాలని ఆ రాష్ట్ర గవర్నర్ ను ఎస్ కే యం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు.ఈ నెల 19వ తేదీన పంజాబ్ ముఖ్యమంత్రి, భగవంతు సింగ్ మాన్ ప్రభుత్వం పంజాబ్, ఢిల్లీ సరిహద్దుల్లో రైతు సంఘాల నాయకులపై లాఠీచార్జి చేసి వారిని అరెస్టు చేయడానికి ఖండిస్తూ శుక్రవారం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారంవరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో రైతు సంఘాల నాయకులు నల్ల జెండాతో ధర్నా చేశారు. కేంద్ర ప్రభుత్వానికి పంజాబ్ రాష్ట్ర , రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గతంలో జాతీయ రైతు సంఘాల నాయకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి బృందంతో మాట్లాడి వస్తున్న క్రమంలో రైతు సంఘాల నాయకులైన జగ్జిత్ సింగ్ దలేవాల్ మరియు శ్రవణ్ సింగ్ పాంతర్ లతో సహా 400 మంది రైతు నాయకులు కార్యకర్తలను అరెస్టు చేసి అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారు.గత 13 నెలలుగా మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కనౌరి, శంభు జాతీయ రహదారులపై నిరవధికంగా ఆందోళన చేస్తున్న రైతు నాయకుల రైతుల టెంట్లను పీకి వేసి వేదికలను బుల్డోజర్లతో కూల్చివేసి వారి వంట సామాగ్రిని నాశనం చేశారు.రైతులు,ఆరుగాలం కష్టపడి పండించే పంటలకు కనీస మద్దతు ధర హక్కు చట్టం చేయాలని, రైతులకు రుణమాఫీ తప్పనిసరిగా చేయాలని, బడా కార్పొరేట్ల బహుళ జాతి సంస్థల సామ్రాజ్యవాదుల దోపిడీకి అనుకూలంగా ఉండే వ్యవసాయ నూతన వ్యవసాయ జాతీయ ముసాయిదా బిల్లును ఉపసంహరించుకోవాలని, ఎఫ్ సి ఐ, సీసీఐ,నా ఫేడ్ సంస్థల, ఎత్తివేసే ప్రయత్నాలను ఆపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే యం నాయకులు రాచర్ల బాలరాజు సోమిడి శ్రీనివాస్ ఎండి ఇస్మాయిల్ ఇంద్రసేన సుధమల్ల భాస్కర్ అయిత నగేష్ హంసల్ రెడ్డి మైదంపాని బి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నగర శివారులో మహిళ హత్య..

కారు డిక్కీలో వేసుకుని దాస్ నగర్ వైపు వెళ్తుండగా పోలీసులకు చిక్కిన నిందితులు..



నిజామాబాద్ ప్రతినిధి.. ( అరుణ ప్రభ న్యూస్).. : నిజామాబాద్ నగర శివారులోని కంటేశ్వర్ బైపాస్ రోడ్డులో ఒక మహిళ దారుణ హత్యకు గురైంది. కమల (50) అనే మహిళను హత్య చేసి కాలువలో పారేసేందుకు వెళ్లగా పోలీసులకు దొరికారు. కమల అనే మహిళను హత్య చేసి డెడ్ బాడీని మాక్లూర్ మండలం దాస్ నగర్ శివారులోని నిజాంసాగర్ కేనాల్లో పడేసేందుకు %ఖుఖు% పోలీసులు గుర్తించారు. డీమార్ట్ వెనక మహిళను హత్య చేసిన తర్వాత శవాన్ని కారులో ఎక్కించుకొని తీసుకెళ్లి వేరే దగ్గర పడేస్తామని చూశారు. ముబారక్ నగర్ దగ్గర పోలీసుల తనిఖీలు నిర్వహిస్తున్నారు. పోలీసులను చూసి కారు ఆపకుండా వేగంగా వెళ్లడంతో వెంబడించి పోలీసులు పట్టుకున్నారు. దగ్గరలోని కాలువలో పడేస్తున్న సమయంలో పోలీసులు వచ్చి పట్టుకున్నారు. హత్య గల కారణాలు విచారిస్తున్నారు. తెలియలేదు పోలీసులు

## ఉత్కంఠ బరితంగా సాగిన బార్ అసోసియేషన్ ఎన్నిక

### బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఏ ప్రేమ్ చందర్

### స్వల్ప మెజార్టీతో ఓటమిపాలైన కుమారస్వామి



(అరుణ ప్రభ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కోర్టులో ఈరోజు 2025 - 26 సంవత్సరానికి గల మహబూబాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో ద్విముఖ పోటీ నడిచినప్పటికీ స్వల్ప మెజార్టీతో ప్రెసిడెంట్ గా ఏ ప్రేమ్ చందర్,జనరల్ సెక్రటరీ జే.సిద్ధార్థ,ట్రెజరర్ డి.చిన్న మహేందర్,వైస్ ప్రెసిడెంట్ కే సురేష్,జాయింట్ సెక్రెటరీ వి.హరికృష్ణ,లైబ్రరీ సెక్రెటరీ కె దర్గయ్య,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ కె.మున్నా,ఈసీ మెంబర్స్ గా కే.మౌనిక,జి.సునీత, బి.భాస్కర్,ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారులు జి.కమల్ కుమార్,వి.సుభాష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టులోని అడ్వకేట్ లందరూ హాజరై తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## నగరంలో బాలుడి మృతదేహం లభ్యం..



నిజామాబాద్ ప్రతినిధి.. ( అరుణ ప్రభ న్యూస్).. : నగరంలోని మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని బాలుడి మృతదేహం లభ్యమయింది. మృతి చెందిన బాలుడికి సుమారు రెండు సంవత్సరాలు ఉంటుంది. స్థానికుల సమాచారం తో సంఘటన స్థలానికి మూడవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ హరిబాబు, నగర సీఐ శ్రీనివాసరాజ్ చేరుకున్నారు. ఘటన స్థలంలో మృతదేహాన్ని పరిశీలించారు. పక్కనే ఉన్న బండతో కొట్టి చంపి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. అసలు బాలుడిని ఎవరు తీసుకువచ్చి చంపి ఉంటారని కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు బృందాలుగా విభజించి రెండు నిందితులను పట్టుకునేందుకు చర్యలు చేపట్టినట్టు నగర సిఐ శ్రీనివాసరాజ్ తెలిపారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మామిళ్ళ సాయిరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక..



నిజామాబాద్ ప్రతినిధి.. (అరుణ ప్రభ న్యూస్).. : నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గా సీనియర్ న్యాయవాది మామిల్ల సాయరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు జె.వెంకటేశ్వర్,ఆర్.ఎస్.ఎల్ గౌడ్, ఎర్రం విగ్నేష్, బిట్ల రవి,మధుసూదన్ గౌడ్ తెలిపారు. నామినేసన్ల స్వీకరణ, పరిశీలన అనంతరం సాయరెడ్డి ఒకరే నామినేషన్ వేశారని, నామినేషన్ పత్రాలను పరిశీలించిన పిదప, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఉన్నందున ఆమోదించి అధ్యక్ష ఎన్నికను ధృవీకరించినట్లు వారు తెలిపారు. ఉపాధ్యక్ష పదవికి సురేష్, దిలీప్, ప్రధాన కార్యదర్శి పదవికి మానిక్ రాజు, భాస్కర్ రెడ్డి, బాలరాజ్ నాయక్, సంయుక్త కార్యదర్శి గా ఝూన్సీరాణి, సత్యనారాయణ గౌడ్ ల నామినేషన పత్రాలు సక్రమంగా ఉన్నందున ఆమోదించామని తెలిపారు. అట్టి పదవులకు ఎప్రిల్ 11 న ఎన్నికలు నిర్వహిస్తామని వారు వెల్లడించారు. పాఠశాల విద్యాబ్యాసం చందూర్ లోనే కొనసాగింది. నిజామాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసి, ప్రభుత్వ గిరిరాజ్ కళాశాలలో డిగ్రీ ఉత్తీర్ణులయ్యారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 1995 సంవత్సరంలో న్యాయశాస్త్ర పట్టభద్రులై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ లో 1996 లోన్యాయవాదిగా పేరు నమోదు చేసుకుని, నిజామాబాద్ బార్ అసోసియేషన్ సభ్యత్వం తీసుకుని న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. యువజన కాంగ్రెస్ లో పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మాజీమంత్రి, దివంగత ఇంద్రారెడ్డి తెలంగాణ ఉద్యమ సమితిలో కీలకపాత్ర పోషించారు. అనంతరం టి.ఆర్.ఎస్ లో చేరి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తో కలిసి నడిచారు. కొన్నేళ్లకు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజెందర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు ఆకుల రమేష్, కృపాకర్ రెడ్డి, రాజ్ కుమార్ సుబేదార్, రాజలింగం,కృష్ణనంద్, రమాగౌడ్,కుమార్ దాస్, వి. భాస్కర్, ఎర్రం గణపతి తదితరులు సాయరెడ్డి కి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి




నిజామాబాద్ ప్రతినిధి..( అరుణ ప్రభ న్యూస్).. : నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య శుక్రవారం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం కృషి చేయాలి అని అన్నారు. గల్ఫ్ కు పంపుతాము అనే ఏజెంట్ ల పైన పటిష్టమైన నిఘా ఏర్పాట్లు చేయాలని, వారి ద్వారా నిరుద్యోగ యువత మోసపోకుండా చూడాలని అన్నారు. వీడీసీ ల పట్ల కఠినంగా ఉండాలని, ఎవరు కూడా చట్టాన్ని వారి చేతులోకి తీసుకోకుండా చూడాలని శాంతభద్రతలకు విఘాతం కలిగించేవారిని ని ఉపేక్షించ రాదని హెచ్చరించారు. రిసెప్షన్ సెంటర్ పనితీరును కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. 5ఎస్ విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఏసీపీ జె. వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎస్ఎచ్ పి.సత్యనారాయణ గౌడ్, ఎస్ఐలు మహేష్ పాల్గొన్నారు. ఇంద్రకరణ్ రెడ్డి లు

# బంజారాల గోర్ బోలి భాషను రాజ్యాంగంలో 8 వ షెడ్యూల్లో చేర్చడం పట్ల హర్షం వ్యక్తం..

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం..

నిజామాబాద్ ప్రతినిధి.. ( అరుణ ప్రభ న్యూస్).. : తెలంగాణ శాసనసభలో గిరిజన బంజారా బంజారా గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూలు చేర్చే విధంగా బిల్లును ఆమోదం తెలిపి వారి భాషకు గుర్తింపు లభించే విధంగా కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి జిల్లా గిరిజన బంజారా పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐ డి సి ఎం ఎస్ చైర్మన్ తారా చాంద్, ఆల్ ఇండియా సేవ సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి గిరిజన ,బంజారాల భాష అయిన గోర్ బోలికి రాజ్యాంగంలో చేర్చి ప్రాముఖ్య కల్పించాలని డిమాండ్ చేస్తున్న కూడా ఎవరు పట్టించుకోలేదని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజన బంజారాల పక్షాన నిలబడి గోర్ బోలీ భవన్ రాజ్యాంగ 8వ షెడ్యూల్ లో చేర్చినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము.గిరిజనులకు ,బంజారాల గతంలో కానీ ప్రస్తుతం కానీ అండగా నిలబడి వారి అభివృద్ధి కి కృషి చేసింది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే.తెలంగాణ శాసన సభలో బిల్లును ఆమోదించిన విధంగా పార్లమెంటు లో కూడా గోర్ బోలీ భాషను రాజ్యాంగంలో చేర్చే విధమగ్గ బిల్లును ఆమోదించాలని,అందుకు బీజేపీ ఎంపీ లు మద్దతు తెలపాలని ఆయన అన్నారు.దేశ మొత్తం ఉన్న దాదాపు 2 కోట్ల మంది



గిరిజనుల కొరకు వారికి వారి సంస్కృతికి ప్రాముఖ్యత లభించడం కొరకు పార్లమెంటులో కూడా ఈ బిల్లును ఆమోదం తెలపాలని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్ర నుండి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి పార్లమెంటులో గోర్ బోలీ భాషను గోర్ బోలీ భాషకు ప్రాముఖ్యత రావడం ద్వారా గిరిజన , బంజారాల భాష



సంస్కృతి,సంప్రదాయం అందరికీ తెలుస్తాయని, పట్య పుస్తకాలలో ప్రత్యేక సబ్జెక్ట్ ఉంటుందని,యువతకు ఉద్యోగ కల్పన ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తారా చాంద్ మాట్లాడుతూ తెలంగాణ శాసన సభలో గోర్ బోలీ భాషను రాజ్యాంగంలో 8 వ షెడ్యూల్ నందు చేర్చే బిల్లును ఆమోదించడం అనేది సంతోషకరమైన విషయమని,తెలంగాణ రాష్ట్ర గిరిజనులు,బంజారాలు ఈ బిల్లు పట్ల ఎంతో ఆనందంలో ఉన్నారని ఆయన అన్నారు. జనజీవనానికి దూరంగా ఉంటూ గిరిజనులు,బంజారాలు పశువులుమేపుతూ జీవనం సాగిస్తున్న తరుణంలో వారి పక్షమా నిలబడి రోడ్లు,ఇళ్లు ఇచిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. కానీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఎస్ టి ల రిజర్వేషన్ ను తొలగించే విధంగా కుట్రలు చేస్తుందని,రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యాంగ విలువలు తగ్గిస్తుంది అని, ఈ రోజు గిరిజనులు ,బంజారాలు ప్రజాప్రతినిధులుగా ఉన్నారు అంటే అది రాజ్యాంగం ఇచిన హక్కుల వల్లనే అని,ఆ హక్కులను కలుస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తూ బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చాంగు భాయ్ ,నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు సుభాష్ జాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంక్య నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలాజ్, చందర్ నాయక్, ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ సింగ్ నాయక్ ,మాజీ ఎంపీటీసీ వెంకట్రామ్ నాయక్, సూర్య, సుధాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సుంకాలపై బింకం తగదు




అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి పదవీ బాధ్యతలు చేపట్టిన రెండు నెలలకే డొనాల్డ్ ట్రంప్ 'టారిఫ్ యుద్ధం' ప్రారంభించి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో కల్లోలం సృష్టిస్తున్నారు. అమెరికా వస్తువులపై 'మీరెంతా సుంకం విధిస్తారో నేనూ అంతే విధిస్తా' అంటూ అనిశ్చిత ఆర్థిక పరిస్థితులకు ఆజ్యం పోస్తున్నారు. ముఖ్యంగా భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై ఈ విషయం లో కన్నెర్ర చేస్తున్నారు. భారత్‌ను 'టారిఫ్ కింగ్' గా అభివర్ణించారు. ప్రపంచంలో భారత్ అంత భారీగా మరెవ్వరూ సుంకాలు విధించడం లేదని తేల్చి చెప్పారు. 'భారత్ మాపై 100 శాతం కంటే ఎక్కువ సుంకాలను వసూలు చేస్తోంది. మా ఉత్పత్తులపై చైనా సగటు సుంకం మనం వసూలు చేసే దానికంటే రెండింతలు ఎక్కువ. ఇక దక్షిణ కొరియా సగటు సుంకం నాలుగు రెట్లు ఎక్కువగా ఉంది. ఇప్పుడు మనకు సమయం వచ్చింది. ఏప్రిల్ 2 నుంచి ఆయా దేశాలపై ప్రతీకార సుంకాలు ఉంటాయి. ఆయా దేశాలు మన ఉత్పత్తులపై ఎంత టారిఫ్‌లు విధిస్తే మనమూ తిరిగి అంతే వసూలు చేస్తాం' అని ట్రంప్ స్పష్టం చేశారు. భారత్ తమకు వ్యూహాత్మక భాగస్వామ్య దేశమే అని, భారత ప్రధాని నరేంద్ర మోడీ తనకు మంచి మిత్రుడు అని చెబుతూనే సుంకాల అసమతుల్యం విషయంలో మాత్రం సహించేది లేదని చెబుతూ వస్తున్నారు. ఆయన చేపట్టిన విస్తృత 'అమెరికా ఫస్ట్' విధానానికి అనువుగానే టారిఫ్ యుద్ధం ప్రారంభించారని చెప్పవచ్చు. తద్వారా తమ ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరచుకొనే ప్రయత్నాలు చేస్తున్నారు. 2024లో, అమెరికా వాణిజ్య లోటు 784.9 బిలియన్ల డాలర్ల నుండి 918.4 బిలియన్ల డాలర్లకు పెరిగింది. అతిపెద్ద లోటు చైనాతో 295.4 బిలియన్ల డాలర్లుగా నమోదైంది. భారతదేశం కేవలం 45.7 బిలియన్ల డాలర్ల వాటాను కలిగి ఉంది. అయితే, ట్రంప్ తరచుగా భారతదేశపు అధిక సుంకాలు అమెరికన్ వస్తువులపై వాణిజ్య అడ్డంకులను విమర్శిస్తూ భారతదేశాన్ని 'టారిఫ్ కింగ్' అంటూ ఓ దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవలి అమెరికా పర్యటన సందర్భంగా, ట్రంప్ సుంకాల విషయంలో నిర్మొహమాటంగా తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ విషయంలో భారత్‌కు ఎటువంటి మినహాయింపు ఉండబోదని తేల్చి చెప్పారు. గతంలో ఓ సందర్భంలో ఆయన మాట్లాడుతూ భారత్ పన్నులు తగ్గించేందుకు అంగీకరించిందని, అదంతా తన ఘనతే అని చెప్పుకొచ్చారు. అయితే, తాజాగా తమ వస్తువులపై విధించే వాణిజ్య సుంకాలను న్యూఢిల్లీ తగ్గిస్తుందని విశ్వసిస్తున్నట్లు చెప్పారు. మరోవంక, అమెరికా ఉత్పత్తులపై సుంకాల తగ్గింపునకు ఆ దేశానికి భారత్ ఎలాంటి హామీ ఇవ్వలేదని కేంద్ర వాణిజ్య కార్యదర్శి సునీల్ బార్త్వాల్ పార్లమెంటరీ ప్యానెల్‌కు స్పష్టం చేశారు. 'టారిఫ్‌లను తగ్గించడానికి భారత్ అంగీకరించింది' అంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనపై ఆయన పార్లమెంటరీ కమిటీకి వివరణ ఇచ్చారు. ఈ విషయంపై ఇరుదేశాల మధ్య ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని, ఆ దేశానికి ఎలాంటి హామీ ఇవ్వలేదని, ఎలాంటి ఒప్పందం జరగలేదని ఆయన తెలిపారు. ఈ విధంగా సుంకాల విషయమై అమెరికా %-% భారత్‌ల మధ్య ఓ రాజకీయ వివాదం కొనసాగుతోంది. అయితే అమెరికా అన్ని వస్తువులపై భారత్ సుంకాలను తగ్గించాలని పట్టుబడుతుందా? లేదా రంగాల వారీగా, వస్తువుల వారీగా కోరుతుందా? అన్న విషయమై స్పష్టత లేదు. ట్రంప్ ప్రారంభించిన సుంకాల యుద్ధం ఈ దేశ ఆర్థిక వ్యవస్థపైననే ప్రతికూల ప్రభావం చూపుతుందనే ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు.ఈ సమస్యను ఆ దేశం ఏ విధంగా పరిష్కరించుకొంటుందో చూద్దాం. కానీ, భారతదేశానికి సంబంధించినంత వరకు అత్యధిక సుంకాల పేరుతో కొద్ది మంది వ్యాపారుల ప్రయోజనాలు కాపాడేందుకు అనుసరిస్తున్న అత్యధిక సుంకాల విధింపు విషచక్రం నుండి బయటపడి, నికార్సయిన పోటీతత్వం దేశంలో పెరిగేందుకు ఈ సుంకాల వివాదం దారితీస్తుందని ఆశిద్దాం. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) గణాంకాల ప్రకారం భారతదేశం అమెరికా కంటే గణనీయంగా ఎక్కువ సుంకాలను విధిస్తుంది. అన్ని వస్తువులపై సాధారణ సగటు రేటు 17%. అమెరికా విధిస్తున్న దాదాపు 3.3 శాతంతో పోలిస్తే ఈ అంతరం ఏమేరకు ఉందో స్పష్టం అవుతుంది. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తుల విషయంలో ఈ అంతరం అత్యధికంగా ఉంటూ వస్తోంది. సాధారణ సగటు సుంకం 39% కాగా, అమెరికాలో 4% మాత్రమే ఉంది. అందుచేత సుంకాల విషయమై భారత్ అమెరికా ఒత్తిడులకు తగ్గాల్సి వస్తే వ్యవసాయ ఉత్పత్తులపై ప్రధానంగా చెప్పుకోదగిన ప్రభావం చూపే అవకాశం ఉంది. భారత్‌కు అమెరికా అతిపెద్ద వ్యవసాయ ఎగుమతి మార్కెట్. 2023- 24లో ఈ రంగంలో 3.46 బిలియన్ల డాలర్ల వాణిజ్య మిగులు ఉంది. భారతదేశ ఎగుమతుల్లో ముఖ్యమైనవి రొయ్యలు, బాస్మతి బియ్యం, ప్రాసెస్ చేసిన ఆహారాలు, తేనె ఉన్నాయి. అమెరికా భారత దేశానికి చేసే ఎగుమతుల్లో బాదం, పత్తి, ఇథనాల్, సోయాబీన్ నూనె ఉన్నాయి. ట్రంప్ సుంకాల బెదిరింపులు నిజమైతే, భారత వ్యవసాయ ఎగుమతులు, ముఖ్యంగా రొయ్యలు వంటి సుంకం లేని వస్తువులు పోటీపడలేకపోవచ్చు. అదే సమయంలో అమెరికా నుండి దిగుమతులు పెరిగే అవకాశం ఉంటుంది. ఇది అమెరికాతో భారతదేశ వ్యవసాయ- వాణిజ్య మిగులును కుదించవచ్చు లేదా తుడిచి పెట్టవచ్చు. అందువల్ల, భారతదేశం తులనాత్మక ప్రయోజనాన్ని కలిగి ఉన్న అనేక వ్యవసాయ వస్తువుల మార్కెట్ యాక్సెస్‌ను అడగడం ద్వారా, అమెరికా భారత దేశానికి ఎగుమతి చేయాలనుకునే ఇతర వస్తువులను సుంకాలను తగ్గించడం ద్వారా భారత దేశం తన లాభాలను పెంచుకోవడానికి వీలుగా చర్చలు జరపాల్సి ఉంటుంది. భారత దేశంలో 150% సుంకాన్ని ఆకర్షించే విస్కీని, 100 శాతం సుంకాన్ని ఆకర్షించే వాల్‌నట్‌లు, చికెన్ లెగ్‌లను, 60 శాతం సుంకాన్ని ఆకర్షించే స్కిమ్డ్ మిల్క్ పౌడర్‌ను, 40 శాతం ఆకర్షించే గోధుమ, సోయాబీన్, మొక్కజొన్నలను, భారతదేశంలో జిఎం పంటల నాన్-టారిఫ్ అడ్డంకులను ఎగుమతి చేయడం అమెరికా ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తుంది. భారతదేశం ముందున్న సవాల్ ఏమిటంటే, తన రైతులను రక్షించడం, అత్యంత లాభదాయకమైన ఎగుమతి మార్కెట్‌ను తెరిచి ఉంచడం మధ్య సమతుల్యతను సాధించడం. 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ల డాలర్లకు పెంచడం లక్ష్యంగా పెట్టుకున్న ప్రతిష్టాత్మక 'మిషన్ 500' తో విస్తృత వాణిజ్య ఒప్పందం కోసం భారతదేశం, అమెరికా ఇప్పటికే చర్చలు జరుపుతున్నాయి. భారతదేశానికి మార్కెట్ యాక్సెస్ లభిస్తే, అమెరికాకు భారత్ వ్యవసాయ ఎగుమతులను పెంచడానికి చాలా అవకాశం ఉంది. అమెరికాతో ఏర్పడిన సుంకాల వివాదాన్ని పరిష్కరించుకొని, మన విదేశీ వాణిజ్యాన్ని పరిపుష్టి కావించుకోవడం భారత్ ముందున్న తాత్కాలిక సమస్య మాత్రమే. అసలు మన ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ పడేవిధంగా చేసుకోవడం, భారత్ మార్కెట్‌లను అంతర్జాతీయ ఉత్పత్తులకు ఆకర్షణీయంగా మార్చి మన ఉత్పత్తి రంగాన్ని పోటీపడే విధంగా మలచడం మనముందున్న అసలైన సవాల్. 1991 నుండి ఆర్థిక సంస్కరణలను అమలు చేస్తున్నా వాటిల్లో నిజాయితీ లోపిస్తుంది. అర్థవంతమైన పోటీతత్వాన్ని మన మార్కెట్లలో అమలు పరచలేక పోతున్నారు. కొందరు స్వదేశీ ఉత్పత్తిదారులు, వ్యాపారుల ప్రయోజనాలు కాపాడే విధంగా మాత్రమే మన సుంకాల విధానం ఉంటుంది. అందువల్లనే మన ప్రజలకు నాణ్యమైన వస్తువులను, అందుబాటు ధరలలో అందించలేకపోతున్నాం. అంతర్జాతీయ మార్కెట్‌లలో చవకగా దొరుకుతున్న నాణ్యమైన వస్తువులను మన వ్యాపారులను ప్రోత్సహించడం కోసం అత్యధిక ధరలలో నాణ్యత లోపించిన వస్తువులను కొనే విధంగా ఎందుకు బలవంతం చేయాలి? ఈ విషయమై మనం ఓ స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి. మన మార్కెట్‌లను, వ్యాపారాలను పోటీపడే విధంగా చేయడం కోసం మొదట, పరిశోధన, అభివృద్ధి పెట్టుబడులపై దృష్టి సారించాలి. మన కార్పొరేట్ రంగం పరిశోధనల కోసం చేస్తున్న పెట్టుబడులు నామమాత్రమే అని గమనించాలి. ప్రస్తుతం, కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ పెట్టుబడులు కలిసి వ్యవసాయ- జిడిపిలో 0.5% కంటే తక్కువగా ఉన్నాయి. అందువల్లనే మనం ప్రపంచంలో పోటీపడలేక పోతున్నాము. భారీ సుంకాలతో రక్షణ కల్పించుకోవాల్సి వస్తుంది. భారత దేశం తన వ్యవసాయ -జిడిపిలో కనీసం 1 శాతం పరిశోధన, అభివృద్ధిలో పెట్టుబడి పెట్టాలి. ఎగుమతులు వాణిజ్య రక్షణపై ఆధారపడకుండా పోటీగా ఉండేలా చూసుకోవాలి. అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి ధర లభిస్తున్న సమయంలో స్వదేశీ పరిశ్రమలకు రక్షణ కల్పించడం కోసం ఎగుమతులపై ఆంక్షలు విధించి మన రైతులకు చెప్పుకోదగిన ధరలు లభించకుండా ప్రభుత్వం అడ్డుకోవడం దారుణమని గుర్తించాలి. రక్షణ రంగంలో, మీడియా రంగంలో నూరు శాతం విదేశీ పెట్టుబడులను అనుమతిస్తున్న ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్‌లలో మాత్రం ఎందుకు విదేశీ వ్యాపారాలు ప్రవేశించి, పోటీ పడి మన రైతులకు మంచి ధరలు లభించే విధంగా కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించడం లేదు? వ్యవసాయ మార్కెట్‌లను కొద్దిమంది కార్పొరేట్ కంపెనీల దయాదాక్షిణ్యాలపై ఆధారపడే విధంగా ప్రభుత్వమే ఎందుకు చేస్తుంది? క్రమంగా సుంకాలను తగ్గించుకురావడం ద్వారా మన మార్కెట్‌లను మరింత పారదర్శకంగా పనిచేసే విధంగా ప్రభుత్వం దోహదపడాలి. తద్వారా నిజమైన ఆర్థికాభివృద్ధికి మార్గం ఏర్పరచాలి. 'ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవలి అమెరి కా పర్యటన సందర్భంగా, ట్రంప్ సుంకాల విషయంలో నిర్మొహమాటంగా తన అభిప్రా యం వ్యక్తం చేశారు. ఈ విషయంలో భారత్‌కు ఎటువంటి మినహాయింపు ఉండబో దని తేల్చి చెప్పారు. గతంలో ఓ సందర్భంలో ఆయన మాట్లాడుతూ భారత్ పన్నులు తగ్గిం చేందుకు అంగీకరించిందని, అదంతా తన ఘనతే అని చెప్పుకొచ్చారు. అయితే, తాజాగా తమ వస్తువులపై విధించే వాణిజ్య సుంకాల ను న్యూఢిల్లీ తగ్గిస్తుందని విశ్వసిస్తున్నట్లు చెప్పారు. మరోవంక, అమెరికా ఉత్పత్తులపై సుంకాల తగ్గింపునకు ఆ దేశానికి భారత్ ఎలాంటి హామీ ఇవ్వలేదని కేంద్ర వాణిజ్య కార్యదర్శి సునీల్ బార్త్వాల్ పార్లమెంటరీ ప్యానెల్‌కు స్పష్టం చేశారు.'

# సినిమా చిత్రం



## మూవీ రివ్యూ : వీర ధీర శూర సామి..

**మూవీ రివ్యూ : వీర ధీర శూర 'వీర ధీర శూర' రివ్యూ**
**నటీనటులు: విక్రమ్-దుషారా విజయ్-ఎస్.జె.సూర్య-సూరజ్-పృథ్వీ తదితరులు**
**సంగీతం: జి.వి.ప్రకాష్ కుమార్**
**ఛాయాగ్రహణం: తేని ఈశ్వర్**
**నిర్మాత: రియా షిబు**

రచన-దర్శకత్వం: ఎస్.యు.అరుణ్ కుమార్ సామి.. పితామగన్.. అపరిచితుడు చిత్రాలతో ఒకప్పుడు మామూలు హిట్లు కొట్టలేదు విక్రమ్. కానీ ఆ తర్వాత రెండు దశాబ్దాల్లో ఆ స్థాయి విజయం ఒక్కటీ అందుకోలేకపోయాడు. గత ఏడాది వచ్చిన 'తంగలాన్' సైతం అనుకున్నంతగా ఆడలేదు. ఇప్పుడు తన నుంచి వచ్చిన కొత్త చిత్రం.. వీర ధీర శూర. ప్రామిసింగ్ ప్రోమోలతో ఆకట్టుకున్న ఈ సినిమా.. విక్రమ్ నిరీక్షణకు తెరదించేలా ఉందా? తెలుసుకుందాం పదండి.

కథ: కాళి (విక్రమ్) ఒక మామూలు మధ్య తరగతి మనిషి. అతను కిరాణా కొట్టు నడుపుతుంటాడు. తనకు భార్య (దుషారా విజయన్) ఇద్దరు పిల్లలు ఉంటారు. ఇంటి అవసరాల రీత్యా ఆమె కూడా చిన్న ఉద్యోగం చేస్తూ ఉంటుంది. ఐతే ఒక రోజు రాత్రి కాళి మాజీ యజమాని అయిన రవి (పృథ్వీ).. ఓ అవసరం మీద కాళిని కలుస్తాడు. ఎస్పీ నుంచి కాపాడి తన కొడుకు కన్నా (సూరజ్)ను తీసుకు రావాలని కోరతాడు. తప్పనిసరి పరిస్థితుల్లో కాళి ఆ పనికి ఒప్పుకుంటాడు. ఐతే ఈ పనికి కాళినే అడగడానికి కారణం ఉంటుంది. పదేళ్ల ముందు కాళికి ఒక భయానక గతం ఉంటుంది. అప్పుడు అతనేం చేశాడు.. తర్వాత ఎందుకు మారిపోయాడు.. ఇప్పుడు తిరిగి పాత దారిలోకి వెళ్లిన అతను అనుకున్నది సాధించాడా లేదా అన్నది మిగతా కథ.

కథనం-విశ్లేషణ:

కమర్షియల్ సినిమాల్లో హీరోను అనేక రకాల పాత్రల్లో చూశాం. సాధారణంగా కనిపిస్తూ అసాధారణమైన పనులు చేయడం 'బాషా' రోజుల నుంచి ఉన్నదే. ఐతే 'వీర ధీర శూర' కోసం ఇప్పటిదాకా ఏ స్టార్ హీరోనూ చూడని ఒక కొత్త పాత్రలో చూపించాడు దర్శకుడు ఎస్.యు.అరుణ్ కుమార్. హీరో ఇందులో కిరాణా కొట్టు నడుపుకుంటూ ఉంటాడు. అలాంటి పాత్రలోనూ హీరోయిజం పండించవచ్చన్న ఆలోచన సూపర్. ఈ ఐడియా అనే కాదు.. 'వీర ధీర శూర'లో దర్శకుడు ఎగ్జిక్యూట్ చేసిన కొన్ని సీన్లు చూసి వావ్ అనుకుంటాం. 'పార్టులు పార్టులుగా చూస్తే ఇది కూడా బాగుందే' అనే డైలాగుని గుర్తుకు తెచ్చేలా.. ఈ చిత్రంలోనూ కొన్ని సీన్లను విడివిడిగా చూస్తే భలేగా అనిపిస్తాయి. కానీ ఒక సినిమాగా చూస్తే మాత్రం 'వీర ధీర శూర' మిశ్రమానుభూతిని కలిగిస్తుంది. అసలు విషయం ఏంటో క్లారిటీగా చెప్పకుండా.. హీరో నేపథ్యం సహా సినిమాలో కాన్ఫ్లిక్ట్ కు దారి తీసే విషయాలను విడిపించి విడిపించనట్లు చూపించిన దర్శకుడు.. ప్రేక్షకులను ఆరంభం నుంచి చివరిదాకా కన్ఫ్యూజ్ చేస్తూనే ఉంటాడు. ఈ గందరగోళం వల్ల సినిమాను సరిగా ఆస్వాదించలేం. సినిమా అయ్యాక కొన్ని సీన్లు గుర్తుండిపోతాయి కానీ.. ఓ సంతృప్తికర సినిమాను చూశాం అనే ఫీలింగ్ మాత్రం కలగదు. ఇప్పుడొచ్చిన 'వీర ధీర శూర'ను పార్ట్-2 పేరుతో రిలీజ్ చేయడం విశేషం. పార్ట్-1 తర్వాత వస్తుందట. ఐతే ఇది అర్థం కావాలంటే పార్ట్-1 చూసి తీరాల్సిందే అని చాటి చెప్పడం కోసమే దర్శకుడు ఈ సినిమాలో ఎక్కడ లేని గందరగోళాన్ని నింపేశాడేమో అనిపిస్తుంది. సినిమాలో అత్యంత కీలకమైన విషయాలను విడమరిచి చెప్పకపోవడంలో ఆంతర్యమేంటో దర్శకుడికే తెలియాలి. ఉదాహరణకు హీరో ట్రిగ్గర్ అయి తన విశ్వరూపం చూపించడానికి ఒక సంఘటన దారి తీస్తుంది. తన మిత్రుడిని ఒక పోలీస్ చంపేస్తే.. అతను బదులుగా తన ఉగ్రరూపం చూపిస్తాడు. పోలీస్ స్టేషన్లోకి అర్ధనగ్నంగా వెళ్లి హీరో రెచ్చిపోయే సీన్ ప్రేక్షకులకు షాకిస్తుంది. దీన్ని ఎగ్జిక్యూట్ చేసిన తీరు సూపర్. కానీ ఆ మిత్రుడు ఎలా చనిపోయాడో దృశ్యరూపంలో చూపించకపోగా.. కనీసం మాటల్లో కూడా క్లారిటీ ఉండదు. ఇక ఆ ఫ్రెండు హీరోకు ఎంత ముఖ్యం అన్నది కూడా ఎస్టాబ్లిష్ చేయలేదు. ఈ ఎస్టాబ్లిష్మెంట్ జరగనపుడు హీరో రివోల్ట్ లో ఎమోషన్ ఎక్కడి నుంచి వస్తుంది? కథను.. పాత్రలను కనెక్ట్ చేయకుండా కేవలం సన్నివేశాలు బాగా తీసినంత మాత్రాన




ప్రేక్షకులు ఎగ్జైట్ అయిపోరు కదా? ఈ సమస్య సినిమా అంతా కొనసాగుతుంది. తన గతాన్ని అంతా పక్కన పెట్టేసి పదేళ్లుగా కిరాణా కొట్టు నడుపుకుంటున్న హీరో.. మళ్లీ తన పాత అవతారంలోకి మారడానికి కూడా సరైన కారణం కనిపించదు. అసలు తన ఉద్దేశమేంటో సరిగా చూపించలేదు. ద్వితీయార్ధంలో హీరో ఒక టాస్క్ మీద వచ్చాక తనతో పాటు అతను టార్గెట్ చేయాల్సిన ఎస్పీ.. హీరోను ముగ్గులోకి దింపిన విలన్ గ్యాంగ్.. ఇలా అందరూ డబుల్ గేమ్ ఆడుతున్నట్లు చూపించి కథను రక్తి కట్టించడానికి ప్రయత్నించాడు కానీ.. ఎవరు ఎందుకు అలా చేస్తున్నారన్న దానిపై క్లారిటీ ఉండదు. దీంతో ఏ పాత్ర ఎందుకు అలా ప్రవర్తిస్తుందో అర్థం కాదు. దీని వల్ల కథ మీద ప్రేక్షుకులకు ఏకాగ్రత కుదరదు. అంతకంతకూ ఆసక్తి తగ్గిపోతుంది. ఐతే ఈ గందరగోళాన్ని పక్కన పెడితే.. చివరి అరగంటలో ఎపిసోడ్లు మాత్రం అదిరిపోతాయి. అప్పటిదాకా కామ్ గా కనిపించే హీరో.. ఉన్నట్లుండి విజృంభించడం మొదలయ్యాక అన్నీ మరిచిపోయి తెరకు కళ్లప్పగించేస్తాం. కథలో వచ్చే మలుపులు.. యాక్షన్ ఘట్టాలు ఆకట్టుకుంటాయి. విక్రమ్ పెర్ఫామెన్స్ పీక్స్ అనిపిస్తుంది. బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా పతాక సన్నివేశాల్లో అదిరిపోయింది. ఒక దశలో పూర్తిగా ట్రాక్ తప్పేసిన 'వీర ధీర శూర' చివరి అరగంటలో మాత్రం ఎంగేజ్ చేస్తుంది. కానీ చివరికి వచ్చేసరికి సమాధానాలు లేని ప్రశ్నలు మాత్రం వెంటాడుతాయి. అసలీ కథలో లాజిక్కులే కుదరలేదు. బహుశా భవిష్యత్తులో వచ్చే 'పార్ట్-1'తో అన్ని ప్రశ్నలకూ సమాధానాలు లభిస్తాయేమో. కానీ 'పార్ట్-2'లోని గందరగోళం ఈ సినిమాకు ఎలాంటి ఫలితాన్నిస్తుందన్నదే ప్రశ్న.

నటీనటులు: తన సినిమాలు ఫెయిలైనా నటుడిగా విక్రమ్ ఫెయిలవడం అరుదు. పాత్ర కోసం ఏం చేయడానికైనా సిద్ధపడే అతను.. క్యారెక్టర్ కు తగ్గట్లు తనను తాను గొప్పగా మలుచుకోవడం.. అందులో ఒదిగిపోవడంలో దిట్ట. 'వీర ధీర శూర'లోనూ విక్రమ్ అదే చేశాడు. కిరాణా కొట్టు నడుపుకునే ఒక సాధారణ వ్యక్తిగా విక్రమ్ ప్రేక్షకులను కొన్ని నిమిషాల్లోనే ఒప్పిస్తాడు. అదే సమయంలో అవసరం వచ్చినపుడు తన వీరత్వాన్ని చూపించే సన్నివేశాల్లోనూ అదరగొట్టాడు. తనకు జోడీగా నటించిన దుషారా విజయన్ కూడా బాగా చేసింది. ఎస్పీ పాత్రలో ఎస్.జె.సూర్య జస్ట్ ఓకే అనిపిస్తాడు. తన విలక్షణతను చాటే అవకాశం ఈ క్యారెక్టర్ ఇవ్వలేదు. సూర్య మీద అంచనాలు పెట్టుకున్న వాళ్లకు నిరాశ తప్పదు. మలయాళ నటుడు సూరజ్ కీలక పాత్రలో మెప్పించాడు. తెలుగు నటుడు పృథ్వీకి ఈ చిత్రంలో అత్యంత కీలకమైన పాత్ర దక్కింది. ఎక్కువగా కామెడీ చేసే పృథ్వీ సీరియస్ పాత్రలోనూ ఆకట్టుకున్నాడు.

సాంకేతిక వర్గం: జి.వి.ప్రకాష్ కుమార్ నేపథ్య సంగీతం ఈ సినిమాకు పెద్ద అసెట్. ప్రేక్షకులకు ఒక మూడ్లోకి తీసుకెళ్లేలా ఆర్ఆర్ సాగుతుంది. కీలకమైన సన్నివేశాల్లో ఇంటెన్సిటీని పెంచిన తీరు ఆకట్టుకుంటుంది. పాటలకు సినిమాలో పెద్దగా ప్రాధాన్యం లేదు. ఉన్న రెండు పాటలు సోసోగా అనిపిస్తాయి. తేని ఈశ్వర్ ఛాయాగ్రహణం కూడా బాగుంది. నిర్మాణ విలువలు బాగున్నాయి. రైటర్ కమ్ డైరెక్టర్ ఎస్.యు.అరుణ్ కుమార్ విక్రమ్ ను ఇలాంటి పాత్రలో చూపించాలనుకోవడం మంచి ఎత్తుగడే. కాన్సెప్ట్ కూడా బాగానే రాసుకున్నాడు. కానీ ఎగ్జిక్యూషన్లో గందరగోళం సినిమాను కిందికి లాగేసింది. చివరి అరగంటను మినహాయిస్తే రేసీ స్క్రీన్ ప్లే లేకపోవడం మైనస్ అయింది. కొన్ని సీన్ల వరకు బాగా డీల్ చేసినా.. సినిమా అంతా ఒక ఫ్లోలో సాగేలా చూసుకోలేకపోయాడు.

చివరగా: వీర ధీర శూర.. సీన్లు బావున్నాయ్ కానీ సినిమానే!

రేటింగ్- 2.25/5

## రకుల్ హై వోల్టేజ్ గ్లామర్ డోస్.. బెడ్డుపై అలా..



రకుల్ప్రీత్ సింగ్ టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ సినిమాల్లో తన నటనతో మెప్పించి, వరుస విజయాలతో ఒకప్పుడు నెంబర్ వన్ రేసులో కొనసాగింది. నాన్నకు ప్రేమతో, సరైనోడు, ధృవ లాంటి బ్లాక్బస్టర్లతో తెలుగులో స్టార్డమ్ అందుకున్న రకుల్, బాలీవుడ్లోనూ పలు క్రేజీ సినిమాలు చేసింది. కానీ ఈ మధ్య అమ్మడికి సౌత్ లో పెద్దగా అవకాశాలు రావడం లేదు. నటనతో పాటు మోడ్రన్ ట్రెండీ లుక్స్, ఫిట్నెస్, స్టైలింగ్లో ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉంది. సోషల్



మీడియాలో కూడా తన గ్లామర్ లుక్స్తో అలరిస్తుంటుంది. ఇప్పుడు తాజాగా రకుల్ప్రీత్ మరోసారి తన స్టన్నింగ్ గ్లామర్తో అభిమానులను ఆశ్చర్యపరిచారు. వర్సేస్ కలెక్షన్లో ఉన్న పింక్ బాడీకాన్ డ్రెస్లో బెడ్పై ముద్దుగా, ట్రెండీగా పోజులిచ్చారు. ఈ డ్రెస్ లో ఆమె అందం మరింత హైలైట్ అయింది. డ్రెస్లో గ్లామర్ పర్ఫెక్ట్గా ఉండేలా డిజైన్ చేయడం, షోల్డర్ పై డబ్బుల బకుల్స్ లుక్ ఓ డిఫరెంట్ టచ్ ఇచ్చింది. దానికి మ్యాచ్ అయ్యేలా హెయిర్ స్టయిల్, మేకప్ సింపుల్ గానే ఉండి కూడా స్టైలిష్‌దనాన్ని ఎక్కువగా చూపించింది. ఈ ఫోటోల్లో రకుల్ బెడ్పై లూస్గా రిలాక్స్ అవుతూ సరదాగా నవ్వుతూ, ఎక్స్ప్రెషన్లతో



ప్యూర్ ఫన్ వైబ్ ఇస్తోంది. నవ్వుతో కూడిన క్యాప్షన్ పెట్టిన ఆమె జీవితాన్ని ఎంజాయ్ చేయాలన్న ఆలోచనను పంచుకుంది. ఈ లుక్లో ఆమె ధరించిన జ్యూవెలరీ, రింగ్స్, ఫుట్‌వేర్ అన్నీ వర్సేస్ స్టైల్కు తగ్గట్టు ఉండడం ప్రత్యేక ఆకర్షణ. స్టైలింగ్ను అంషికా నిర్వహించగా, ఫోటోలు బ్యూటిఫుల్గా క్లిక్ చేశారు. ఇన్స్టాగ్రామ్లో ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. రకుల్ స్మైల్, స్టయిలిష్ పోజులు చూసిన నెటిజన్లు కామెంట్ సెక్షన్లో హార్ట్ ఎమోజీలతో, "క్యూటీ!", "గ్లామ్ గర్ల్!" అంటూ ఫ్లడ్ చేస్తున్నారు. సినిమాల్లోకి కాకుండా ఫ్యాషన్లో కూడా రకుల్ తనదైన ట్రెండ్ను కొనసాగిస్తోంది. ఆమె ఏదైనా లుక్ను కాన్ఫిడెన్స్తో మోస్తూ, అందులోనూ ఓ ప్రత్యేకమైన ఫీల్ ఇవ్వగలుగుతోంది. ప్రస్తుతం రకుల్ కొన్ని ప్రాజెక్టులు డిస్కషన్లో ఉంచగా, బాలీవుడ్లో ఓ యాక్షన్ డ్రామా షూటింగ్లో ఉన్నారు.

## 27 మంది టాప్ స్టార్స్ ఒకే సినిమాలో



మార్వెల్ స్టూడియోస్ నుంచి మోస్ట్ అవైటెడ్ మూవీ %-%అవెంజర్స్: డూమ్స్‌డే%-% రాక కోసం ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉత్కంఠగా వేచి చూస్తున్నారు. ఈ సినిమాకి సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానులను ఉర్రూతలూగించేదే. తాజాగా ఈ మూవీ తారాగణాన్ని ఎంసియు వెల్లడించింది. నిజానికి ఇందులో సుపరిచితమైన మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్ (%వీజఖ%) ముఖాలు -%శ%-మెన్, ఫెంటాస్టిక్ ఫోర్ ఫ్రాంచైజీల నుండి కొత్త నటీనటులను చిత్రబృందం ఎంచుకుంది. మొత్తం 27 మంది టాప్ స్టార్లు ఈ సినిమాలో నటిస్తుండడం నిజంగా సంచలనం. మార్వెల్ స్టూడియోస్ షేర్ చేసిన వివరాల ప్రకారం... తారాగణంలో క్రిస్ హెమ్స్వర్త్ (థోర్), టామ్ హిడిల్‌స్టన్ (లోకీ), ఆంథోనీ మాకీ (కెప్టెన్ అమెరికా), పాల్ రూడ్ (యాంట్-మ్యాన్), లెటిటియా రైట్ (బ్లాక్ పాంథర్), సిము లియు (షాంగ్-చి), విన్‌స్టన్ డ్యూక్ (ఎం బాకు) ఉన్నారు. ఇతర తారాగణంలో సెబాస్టియన్ స్టాన్ (ది వింటర్ సోల్జర్), ఫ్లోరెన్స్ పగ్ (యెలెనా బెలోవా), వ్యాట్ రస్సెల్ (యుఎస్ ఏజెంట్) వంటి త్వరలో రానున్న థండర్‌బోల్ట్స్ చిత్రం నుండి నటులు కూడా ఉన్నారు. ఈ చిత్రంలో ఎక్స్-మెన్ నటులు పాట్రిక్ స్టీవర్ట్ (ప్రొఫెసర్ %శ%), ఇయాన్ మెక్‌కెల్లెన్ (మాగ్నెటో), జేమ్స్ మార్స్‌డెన్ (సైక్లోప్స్), రెబెక్కా రోమిజ్న్ (మిస్టిక్) లను చేర్చినట్లు మార్వెల్ ప్రకటించింది. గతంలో గాంబిట్ సినిమాలో నటించిన చానింగ్ టాటమ్ కూడా ఈ చిత్రంలో కనిపిస్తారు. %-%ది ఫెంటాస్టిక్ ఫోర్%-% స్టార్లు పెడ్రో పాస్కల్ (మిస్టర్ ఫెంటాస్టిక్), వెనెస్సా కిర్బీ (ది ఇన్విజిబుల్ ఉమెన్), ఎబోన్ మోస్-బాచ్రాచ్ (ది థింగ్), జోసెఫ్ క్విన్ (ది హ్యూమన్ టార్చ్) తారాగణంలో చేరతారు. 2023లో లైంగిక దుష్ప్రవర్తన ఆరోపణలు ఎదుర్కొన్నా కానీ... %-%బ్లాక్ పాంథర్: వకాండ ఫరెవర్%-%లో నామోర్ పాత్ర పోషించిన టెనోచ్ హుయెర్టా మెజియా కూడా తారాగణంలో చేరుతున్నారు. హాలీవుడ్ రిపోర్టర్ కథనం ప్రకారం... ఎంసియు చిత్రంలో రాబర్ట్ డౌనీ జూనియర్ (డాక్టర్ డూమ్) చేరిక కూడా ఆశ్చర్యకరం. ఈ చిత్రంలో డౌనీ నటిస్తున్నారనే విషయం మొదట జూలైలో శాన్ డియాగో కామిక్-కాన్లో ప్రకటించారు. అవెంజర్స్: డూమ్స్‌డే 1 మే 2026న విడుదల కానుంది. తదుపరి చిత్రం %-%అవెంజర్స్: సీక్రెట్ వార్స్%-% 7 మే 2027న విడుదల కానుంది.

## స్టైల్‌లో బాలీవుడ్‌ను మించుతున్న మన స్టార్స్

ఒకప్పుడు బాలీవుడ్ స్టార్స్‌తో స్టైల్ విషయంలో సౌత్ స్టార్స్ పోటీ పడలేక పోయేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. గతంతో పోల్చితే ఇప్పుడు అంతా మారింది. టాలీవుడ్ స్టార్స్ స్టైలింగ్ ముందు బాలీవుడ్ స్టార్స్ సైతం దిగదుడుపే అన్నట్లుగా పరిస్థితి ఉంది. టాలీవుడ్‌కి చెందిన పలువురు స్టార్స్ యూత్ ఐకాన్‌గా, స్టైలిష్ ఐకాన్‌గా గుర్తింపు దక్కించుకుంటున్నారు. యంగ్ హీరోల్లో పలువురు స్టైలింగ్ విషయంలో అధిక ప్రాముఖ్యత ఇస్తున్నారు. విజయ్ దేవరకొండ ఏకంగా బాలీవుడ్ స్టార్స్‌ను మాత్రమే కాకుండా హాలీవుడ్ పాప్ స్టార్స్‌ను సైతం టార్గెట్ చేస్తూ స్టైలిష్ ఐకాన్‌గా కనిపించేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తూ ఉంటాడు.విజయ్ దేవరకొండ ఈ మధ్య కాలంలో ఎక్కడ కనిపించినా స్టైలిష్ లుక్‌తో చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఇటీవల ఒక షూటింగ్‌కి వెళ్తున్న సమయంలో ఎయిర్ పోర్ట్‌లో తీసుకున్న ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసి అందరిని సర్‌ప్రైజ్ చేశాడు. ఇతడి స్టైలిష్ లుక్ మామూలుగా లేదంటూ పలువురు కామెంట్ చేశారు. విజయ్ దేవరకొండ తాను స్టైల్‌గా ఉండటం మాత్రమే కాకుండా తన రౌడీ బ్రాండ్ తో తన అభిమానులను సైతం







స్టైలిష్‌గా మారుస్తున్నాడు. రౌడీ బ్రాండ్ దుస్తులు స్టైలింగ్ విషయంలో ఇండియాలోనే టాప్ బ్రాండ్స్‌లో చోటు సంపాదించింది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం కింగ్‌డమ్ సినిమాలో నటిస్తున్నాడు. ఆ సినిమాలో ఏ స్థాయిలో స్టైలిష్ లుక్‌లో కనిపిస్తాడో చూడాలి. %శ్రీలీల =ప్రేమ% - శ్రీలీల ప్రేమలో పడి పిచ్చోడైపోయిన యంగ్ హీరో హీరోలు సినిమాల్లో స్టైల్‌గా కనిపించినా కనిపించకున్నా ఈవెంట్స్, ఇతర కార్యక్రమాలకు హాజరు అయిన సమయంలో చాలా స్టైలిష్‌గా కనిపించడం మనం చూస్తూ ఉంటాం. ఇటీవల రామ్ చరణ్ డిఫరెంట్ హెయిర్ స్టైలింగ్‌తో, ఎక్కువ గడ్డంతో కనిపించాడు. ప్రస్తుతం బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న పెద్ది సినిమా కోసం రామ్ చరణ్ కొత్త లుక్‌కి మారాడు. సినిమాలో మాస్‌గా కనిపించినా ఆ హెయిర్ స్టైల్, గడ్డంతో బయట చాలా స్టైలిష్‌గా కనిపిస్తున్నాడని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. ఇటీవల ఎన్టీఆర్ 'దేవర' సినిమా ప్రమోషన్ కోసం జపాన్ వెళ్లాడు. అక్కడ ఎన్టీఆర్ చాలా స్టైలిష్ లుక్‌లో కనిపించాడు. ఎన్టీఆర్ సన్నగా నాజూకుగా భలే ఉన్నాడే అంటూ సోషల్ మీడియా వరల్డ్‌లో అంతా కామెంట్ చేశారు. ఎన్టీఆర్ మూడు విభిన్నమైన ఔట్ ఫిట్స్ లో జపాన్‌లో తెగ సందడి చేశాడు. ఎన్టీఆర్ హెయిర్ స్టైల్, ఇతర స్టైలిష్ లుక్ సైతం అందరి దృష్టిని ఆకర్షించింది. ఎన్టీఆర్ స్టైల్ విషయంలో బాలీవుడ్ హీరోలను వెనక్కి నెట్టే విధంగా ఉన్నాడంటూ అభిమానులు మాట్లాడుకున్నారు. వీళ్లు మాత్రమే కాకుండా అల్లు అర్జున్ మరికొందరు హీరోలు బాలీవుడ్ హీరోలను తలదన్నే విధంగా స్టైలిష్ అవతార్‌లో కనిపించిన సందర్భాలు చాలానే ఉన్నాయి. కేవలం హీరోలు మాత్రమే కాకుండా హీరోయిన్స్ సైతం స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తున్నారు. బాలీవుడ్‌లో కనిపించే హీరోయిన్స్‌తో పోల్చితే సౌత్ హీరోయిన్స్ ఏమాత్రం తగ్గకుండా స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తున్నారు. ముఖ్యంగా రష్మిక మందన్న, సమంతలు స్టైలిష్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. వారు బాలీవుడ్ ముద్దుగుమ్మలతో పోటీ పడుతున్నారు.

# ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామసభలు నిర్వహించాలి

**శాసనసభ్యులకు జవాబుదారి చట్టం తీసుకురావాలి**

**కోనసీమలో తాగునీటి సమస్య వెంటనే పరిష్కరించాలి**

(జి ఎన్ రావు :కోనసీమ జిల్లా :**(అరుణ ప్రభ న్యూస్ )** : గ్రామాల్లో ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామ సభలు నిర్వహించాలని గ్రామాల్లో నెలకొన్న సమస్యలు ఎప్పటిలోగా పరిష్కారం చేస్తారో శాసనసభ్యులు సమాధానం చెప్పి తీరాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి .శ్రీనివాసరావు అన్నారు. డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు భవన్ -అమలాపురం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ శాసనసభ్యులకు ప్రత్యేకంగా జవాబుదారీ చట్టం తీసుకురావాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజలు ప్రజా ప్రతినిధులను నిలదీయాలని ఆయన అన్నారు. గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం పేరుతో హంగామా సృష్టిస్తున్నారని కనీసం గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా మహిళా సమస్యలపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఎన్నికల్లోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం మెగాడీఎస్సీ పైనే అని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని నిరుద్యోగులు డీఎస్సీ కొరకు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారని శ్రీనివాసరావు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో పేద ప్రజలకు సన్న బియ్యం సరఫరా చేయాలని ఈ వసతి గృహాల్లో విద్యార్థులు ప్రస్తుత బియ్యంతో వండిన అన్నం తినలేక ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని శ్రీనివాసరావు అన్నారు. కోనసీమలో మంచినీటి పైప్ లైన్లు ఉన్నాయి గాని అన్నిచోట్ల కుళాయిలు లేవని కుళాయిలు ఉన్న చోట కూడా తాగునీటి సక్రమంగా సరఫరా కావడంలేదని పంట కాలువలు అన్ని కూడా మురికి కూపాలుగా డ్రైనేజీలుగా మారిపోయాయని




శ్రీనివాసరావు అన్నారు. కార్పొరేట్లకు రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే ఎర్ర తివాచిలు పరిచి ప్రభుత్వ భూములు ,వాటికి అనుమతులు, రాయితీలు ఇస్తుందని ప్రజలకు ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో రిలయన్స్ ఇతర చమురు సంస్థలు ఇక్కడ సంపదను దోచుకుని పోతున్నాయని వారిపై అధిక పనులు వేసి ఆ డబ్బులు పేద ప్రజలకు పెంచాలని అన్నారు. జిల్లాలో పలు మండలాల్లో సాగునీరు అందక వరిచేలు బీటలు వాడుతున్నాయని కౌలు రైతులు ఇప్పటికే అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టారని ఈ సమయంలో నీరు అందక తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆయన అన్నారు. అధికారులు వెంటనే సాగునీరు అందించి రైతులను కాపాడాలని అన్నారు. కార్పొరేట్లకు మేలు జరిగేలా గూగుల్ ఫేస్ బుక్ లో వచ్చే ప్రకటనలకు వసూలు చేసే 6 శాతం పన్ను కార్పొరేటర్ల ఒత్తిడితో కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. చమురు సంస్థల సిఎస్ఆర్ ఫండ్ కేవలం ప్రజాప్రతినిధులకే సరిపోవడం లేదని అవి పేద ప్రజలకు ఖర్చు చేసే అవకాశం లేదన్నారు. అమలాపురం కార్మిక నగర్ లో కనీసం అంగన్వాడి కేంద్రం లేదని అక్కడ అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని స్థానిక ఎమ్మెల్యే అధికారులు సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో పనిరోజులు పెంచాలని అలాగే ఉపాధి హామీ వేతనం పెంచాలని శ్రీనివాసరావు అన్నారు. హాస్టల్లో విద్యార్థులకు దోమతెరలు అందజేయాలని దోమలతో విద్యార్థులు అనే ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సంపన్నులతో లేనివారిని ఉద్ధరిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుందని సంపన్నులు రాష్ట్ర ప్రభుత్వానికి కట్టవలసిన పన్నులను కూడా ఎగవేస్తారని వారు పేద ప్రజలకు ఏమి ఉపకారం చేస్తారని శ్రీనివాసరావు అన్నారు. ఈ సంపన్నులు కరోనా సమయంలో కూడా చేసిన ఏ చిన్నపాటి సహాయం కూడా పేద ప్రజలకు లేదని శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బలరాం సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సైకిల్ యాత్రలో తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం తీసుక కృషి చేస్తామని అన్నారు. అలాగే ఏప్రిల్ ఒకటో తేదీన కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను ప్రజలు జయప్రదం చేయాలని కోరారు.

# ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలు ఆనందంగా వాడవాడలా టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**చిత్తూరు నియోజక వర్గంలో పండుగ వాతావరణం**

**టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు**

**చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

స్టేట్ బ్యూరో చీఫ్ అమరావతి **(అరుణ ప్రభ న్యూస్ )** : ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరూ ఆనందంగా కలసి మెలసి జరుపుకొనే పండుగ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు అని తెలుగు ప్రజలందరికీ తెలుగుదేశం పార్టీ తరపున మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి తరుపున ప్రత్యేకంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం శుభ్కాంక్షలు తెలుపుతున్నట్లు ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రజా సేవకుడు విద్యా వేత్త ఆరోగ్య ప్రదాత జిజెఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. నేడు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరూ సంబరాలు జరుపుకుంటూ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించనున్నారు. అని గురజాల జగన్ మోహన్ అన్నారు .



భారతదేశంలోని ఒక జాతీయ రాజకీయ పార్టీ , తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు తెలుగు ప్రజల ఆరాధ్యదైవం నందమూరి తారక రామారావు గారు 1982 మార్చి 29న ఆరంభించాడని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. అప్పటివరకు రాష్ట్రాన్ని ఏక పక్షంగా పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా ఒక ప్రాంతీయ పార్టీ ఉండాలనే ఆశయంతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీనీ స్తాపించాడని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా మరియు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు గారికి, నందమూరి బాలకృష్ణ




గారికి మరియు ఎన్టీఆర్ కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు అందరికీ పేరు పేరునా ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ అందరికీ భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. సామాన్య రైతు బిడ్డ స్థాయి నుండి కోట్లాది మంది అభిమానులు వెండితెర వేలుపుగా పూజించే తెలుగు సినీరంగ అగ్రశ్రేణి కథానాయకుడి స్థాయి వరకు పట్టుదల క్రమశిక్షణ, నిరంతర శ్రమలకు మారుపేరుగా శ్రీ నందమూరి తారక రామారావు గారు ఎదిగారు అని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. రాముడిగా కృష్ణుడిగా శ్రీనివాసుడుగా పలు పౌరాణిక పాత్రలో ఎన్టీఆర్ సినిమా తెరపై కనిపించే దేవుడుగా అభిమానుల దృష్టిలో నిలిచిపోతారని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. సినీపరిశ్రమలో ఉన్నప్పటి నుంచి కూడా తెలుగువారికి ఎప్పుడూ ఏ ఆపద వచ్చినా, దేశానికి ఎప్పుడూ ఏ అవసరం కలిగినా, సహ కళాకారులను కూడగట్టుకొని కళా ప్రదర్శనలు ఇచ్చి, జోలె పట్టి వీధుల్లో తిరుగుతూ విరాళాలు సేకరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్టీఆర్ అందించే వారని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. కళగానీ, కళాకారుడు గానీ ప్రజల కోసమే అనే మన నందమూరి తారక రామారావు భావన అని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు.

తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం: 9 నెలల్లోనే అధికారం

నాటి దివిసీమ సహాయ కార్యక్రమాలలో పాల్గొంటున్న సమయంలోనే నిరుపేదల కన్నీళ్ళు కష్టాలు చూసి చలించిపోయారు మన నందమూరి తారక రామారావు గారు, మూడు దశాబ్దాలుగా తనను నటుడిగా ఆదరించి వెండితెర వేలుపుగా పూజించి విశ్వ విఖ్యాతుని చేసిన ప్రజలకు ఏదైనా మంచి చేసి ఋునం తీర్చుకోవాలని నిర్ణయంచుకొన్నారు ఎన్టీఆర్ అని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. అదే సమయంలో డిల్లీ పెద్దల అహంకారపు చెరలో తెలుగువారి ఆత్మ గౌరవం అవమానాలు ఎదుర్కొవడం చూసి ఆ తెలుగు పౌరుషం రగిలిపోయింది. ఒక తెలుగుబిడ్డగా తెలుగువాడి తేజం సత్తా ఏంటో ప్రపంచానికి చూపించాలంటేలి తన రాజకీయ రంగ ప్రవేశం అనివార్యం అని భావించారు ఎన్టీఆర్. తెలుగువారి ఆత్మ గౌరవం తెలుగు ప్రజల అభిమానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిత్వం కలిగిన నాయకుడు మన నందమూరి తారక రామారావు గారు తెలుగు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించు కొన్నారు అని ప్రముఖ పారిశ్రామికవేత్త చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ముఖ్యం అని భావించి ప్రజల కోసం ప్రగతి కోసం పనిచేసిన చేస్తున్న ఏకైక నాయకుడుగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు




ప్రత్యేక గుర్తింపు పొందారు. పాలనా పరంగా ముందుకు సాగుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలు అభిమానించే ఏకైక పార్టీగా తెలుగుదేశం పార్టీకి గుర్తింపు తెచ్చిన ఘనత గొప్పదనం ఒక్క నారా చంద్రబాబు నాయుడు గారికి దక్కిందని వారికి ప్రత్యేక తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ వారికి శ్రీ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి అనుగ్రహం విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుతున్నట్లు ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రజా సేవకుడు విద్యా వేత్త ఆరోగ్య ప్రదాత జిజెఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. చిత్తూరు నియోజక వర్గం ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ వారికి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో జరగనున్నాయి. నియోజక వర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. వాడవాడలా టిడిపి జెండాలు ఎగరవేయడం వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటూ గురజాల జగన్ మోహన్ తో కలసి మెలసి జరుపుకొనే పండుగ టిడిపి ఆవిర్భావం. ఈ సందర్భంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో మరియు గ్రామ పంచాయతీలలో మండల కేంద్రాలలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలలో భాగంగా ఉదయం 10-00 గంటలలోగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ టిడిపి కుటుంబ సభ్యులకు విన్నవించారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలలో జెండా పండుగ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు యువత కార్మికులు కర్షకులు రైతులు ప్రజాసంఘాల నాయకులు ఐక్యవేదిక నాయకులు తెలుగుదేశం పార్టీ నీ ఆదరించి అభిమానించే ప్రతి ఒక్కరికీ తరలివచ్చి టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రజా సేవకుడు విద్యా వేత్త ఆరోగ్య ప్రదాత జిజెఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పేరుపేరునా ప్రతి ఒక్కరికీ పిలుపునిచ్చారు.

# ఆంధ్ర ప్రదేశ్ న్యూస్

## నేడు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కార్యక్రమాలు



స్టేట్ బ్యూరో చీఫ్ చిత్తూరు**(అరుణ ప్రభ న్యూస్ )** : చిత్తూరు నియోజక వర్గంలో శనివారం ఉదయం టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొని టిడిపి జెండాను ఆవిష్కరించనున్నారు. పలు సేవా కార్యక్రమాలు చేపట్టి సంబరాలు అంబరాన్ని తాకే విధంగా జరుకోనున్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ పతాకావిష్కరణ కార్యక్రమల వివరాలు. ఉదయం 7.00 గంటలకు గువ్వకల్లు పంచాయతీ గువ్వకల్లు గ్రామంలో పతాకావిష్కరణ. ఉదయం 7:30 గంటలకు కుర్చివేడు గ్రామ పంచాయతీ కుర్చివేడు గ్రామంలో పతాకావిష్కరణ. ఉదయం 8 గంటలకు బి.ఎన్.ఆర్ పేటలో పతాకావిష్కరణ. ఉదయం 9 గంటలకు 9వ డివిజన్ కొండారెడ్డిపల్లిలో ( కరుమరియమ్మ టెంపుల్ పక్కన) 42 అడుగుల ఎత్తుగల భారీపతాకావిష్కరణ. ఉదయం 9:30 గంటలకు 3వ డివిజన్ దొడ్డిపల్లిలో పతాకావిష్కరణ. ఉదయం 10.00 గంటలకు 42వ డివిజన్లో పతాకావిష్కరణ. ఉదయం 10:30 గంటలకు 43వ డివిజన్లో( బజారువీధి) పతాకావిష్కరణ. ఉదయం 11.00 గంటలకు 19వ డివిజన్ కాజూరు సర్కిల్ నందు 42 అడుగుల ఎత్తు గల భారీపతాకావిష్కరణ మధ్యాహ్నం 12.00 గంటలకు 15వ డివిజన్ గంగాసాగరంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(%గాూజూ%) కార్యాలయ ప్రారంభోత్సవం మరియు %గాువీ% సెంటర్ ప్రారంభోత్సవం మధ్యాహ్నం 12:30 గంటలకు గుడిపాల మండల కేంద్రంలో పతాకావిష్కరణ. పైన తెలపబడిన ప్రదేశాలలో ప్రియతమ శాసనసభ్యులు శ్రీగురజాల జగన్ మోహన్ గారు స్వయంగా పాల్గొంటారు.

ముఖ్య గమనిక:-

డివిజన్ మరియు గ్రామ పంచాయతీలలో,మండల కేంద్రాలలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా ఉదయం 10 గంటల లోపల తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించాలని విజ్ఞప్తి. ఈ జెండా పండుగలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు వందలాదిగా పాల్గొని జయప్రదం చేయగలరని ఎమ్మెల్యే గారి కార్యాలయం చిత్తూరు వారు తెలిపారు.

## మామిడి తోట దగ్ధం 2,50,000 ఆస్తి నష్టం







చౌడేపల్లి మార్చ్ 28( అరుణ ప్రభ న్యూస్ ) : అగ్ని ప్రమాదం సంభవించడంతో మామిడి తోట దగ్ధమైన సంఘటన చౌడేపల్లి మండలం పెద్దలకుంట్ల గ్రామ సమీపంలో చోటుచేసుకుంది చౌడేపల్లి కి చెందిన కడియాల మహేష్ బాబు, తవడ హరిబాబు ల కు చెందిన మామిడి తోట వద్ద గల గుట్టకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో మంటలు చెలరేగి మామిడి తోట కంచె తోటలోని చెట్లు అగ్నికి ఆహుతై దాదాపుగా వంద మామిడి మామిడి చెట్లకు అగ్ని కీలలు వ్యాపించి దాదాపుగా రెండు లక్షల 50 వేల మేర నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంత వారు వచ్చి మంటలను అదుపు చేశారు.

## బెట్టింగ్ యాప్స్‌పై యుద్ధం.. సజ్జనార్‌కు కీలక బాధ్యతలు



హైదరాబాద్: బెట్టింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కొందరు సెలబ్రిటీలను పోలీసులు విచారించారు. అయితే ఇలా చేయడం ద్వారా బెట్టింగ్ యాప్‌లను పూర్తిగా నిర్మూలించ లేమని సిఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇందుకోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం(సిట్)ను ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారు. ఈ క్రమంలో ఆర్టిసి ఎండి సజ్జనార్‌కు కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే టాక్ వినిపిస్తోంది. బుధవారం సిట్ గురించి అసెంబ్లీలో ప్రకటన చేసే ముందు సిఎం ఓ సమావేశం నిర్వహించారు. శాసనసభలోని ఆయన కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిజిపి జితేందర్, డిజి శివధర్ రెడ్డి, హైదరాబాద్ కమీషనర్ సివి ఆనంద్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్‌తో పాటు సజ్జనార్ కూడా పాల్గొన్నారు. దీంతో ఈ సిట్ ఏర్పాటులో సజ్జనార్‌కి కూడా కీలక బాధ్యతలు అప్పగిస్తారనే వార్తలు చెక్కర్లు కొడుతున్నాయి.

## మయన్మార్‌లో భూకంపం.. ఆందోళన వ్యక్తం చేసిన ప్రధాని



న్యూఢిల్లీ : మయన్మార్, థాయిలాండ దేశాల్ని భారీ భూకంపం కుదిపేసిన విషయం తెలిసిందే. శుక్రవారం మధ్యాహ్నం సంభవించిన ఈ భూకంపం ధాటికి భవనాలు కుప్పకూలిపోయాయి. రిక్టార్ స్కేలుపై దీని తీవ్రత 7.7గా నమోదైంది. అయితే ఈ భూకంపంపై ప్రధాని నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఆయన సోషల్‌మీడియా వేదికగా స్పందించారు. 'మయన్మార్, థాయ్‌లాండ్‌లో భూకంపం సంభవించడం ఆందోళన కలిగించింది. ప్రతి ఒక్కరి భద్రత కోసం ప్రార్థిస్తున్నను. ఇండియా తరపు నుంచి అన్ని విధాలుగా ఆదుకొనేందుకు సిద్ధంగా ఉన్నాము' అంటూ మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. భూకంప తీవ్రతకి కుప్పకూలిన భవనాల కింద ప్రజలు చిక్కుకుపోయినట్లు అధికారులు భావిస్తున్నారు. విపత్తు జరిగిన వెంటనే సహాయక చర్యలను ప్రారంభించారు. అయితే ఇప్పటివరకూ ప్రాణనష్టం జరిగినట్లు ఎలాంటి సమాచారం లేదు.

## ఎస్.కె.ఆర్ లో జాబ్ మేళా




గూడూరు **(అరుణ ప్రభ న్యూస్ )** : గూడూరు పట్టణంలోని ఎస్ కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జె.కె.సి ఆధ్వర్యంలో ఏపీ ఎస్.ఎస్.డి.సి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా లో శ్రీ సిటి లోని కొల్గేట్ పామో లివ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ , బ్లూ స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శివ ప్రసాద్ మాట్లాడుతూ వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ జాబ్ మేళా లో కంపెనీ ప్రతినిధులు 50 మందికి ఇంటర్వ్యూ లు నిర్వహించగా కోల్గేట్ కంపెనీ కి 12 మంది , బ్లూ స్టార్ కంపెనీ కి 14 మంది ఎంపికైనారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలశాల జె. ఏ.సి కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, ఏపీ ఎస్.ఎస్.డి.సి కో ఆర్డినేటర్ లక్ష్మి, అధ్యాపక , అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## హాస్టల్ వార్డెన్ ను వెంటనే సస్పెండ్ చేయాలి...



**(అరుణ ప్రభ న్యూస్ )** : నవోదయం పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు. గోవింద సురేష్ డిమాండ్..... కర్నూలు జిల్లా కోడుమూరు ఎస్సీ హాస్టల్లో చదువుకుంటున్న 8.9 తరగతి విద్యార్థులు విశక్షణా రహితంగా కొట్టుకోవడ పట్ల సమాజంలోని విద్యార్థులు మేధావులు . సబండ వర్గాల ప్రజలు. తీవ్ర అసంతృప్తికి గురి అవుతున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి. హాస్టల్లో విద్యార్థులు చదువులను పట్టించుకోని హాస్టల్ వార్డెన్ సస్పెండ్ చేయాలని నవోదయం పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు సురేష్ తెలియజేశారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తారని తెలియజేశారు

## తిరుమలరెడ్డిపల్లె గ్రామాన్ని సందర్శించిన ఎంపిడిఓ భానుప్రసాద్



రామసముద్రం,**(అరుణ ప్రభ న్యూస్ )** : రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామాన్ని శుక్రవారం ఎంపిడిఓ భానుప్రసాద్, సర్పంచ్ రెడ్డెప్పనాయుడు పంచాయతీ సెక్రటరీ సురేంద్ర బాబు, సీసీ రోడ్లు, మురుగు కాలువలు పరిశీలించి నిర్మాణానికి చర్యలు చేపట్టారు. తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో కాలువలు అస్తవ్యస్థంగా ఉన్నాయని, మురుగు వెళ్లేందుకు సరిగా నీటి కాలువ లేకపోవడంతో ఇళ్లలోని మురుగు నీరు అంతా అక్కడే నిల్వ ఉండి దుర్వాసన వస్తోందని గ్రామస్థులు ఎంపిడిఓకు తెలిపారు. వెంటనే స్పందిస్తూ. కాలువలను పరిశీలించి వెంటనే కాలువలు నిర్మించేందుకు త్వరగా మంజూరుకు చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ భానుప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ భానుప్రసాద్, సర్పంచ్ రెడ్డెప్పనాయుడు, సెక్రటరీ సురేంద్ర బాబు, వడ్డెర చంద్రప్ప, అమర తదితరులు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం



చౌడేపల్లి మార్చ్ 28 (అరుణ ప్రభ న్యూస్) : శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు ఉదయాన్నే అమ్మవారికి పసుపు కుంకుమ పంచామృతాభిషేకాలు అర్చకులు వేద పండితులు నిర్వహించి ప్రత్యేక అలంకరణ గావించారు రాహుకాల సమయంలో అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించారు రాహుకాల అభిషేకమునకు అధిక సంఖ్యలో దంపతులు హాజరయ్యారు అనంతరం పాత కళ్యాణ కట్టలో ఉచిత అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు అన్నదానానికి పలమనేరు కు చెందిన నవీన్ అతని మిత్రబృందం కూరగాయలను విరాళంగా అందించారు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆలయ అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
శనివారం - 29 - మార్చి - 2025

## పినరయి విజయన్, ఆయన కుమార్తెలపై పిటిషన్‌ల కొట్టివేత



తిరువనంతపురం: సిఎంఆర్‌ఎల్-ఎక్సలాజిక్ లావాదేవీలపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఆయన కుమార్తెపై దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లను శుక్రవారం కేరళ హైకోర్టు కొట్టివేసింది. సిఎం కుమార్తె టి. వీణ యాజమాన్యంలోని ఎక్సలాజిక్ సొల్యూషన్స్ లిమిటెడ్ (ప్రస్తుతం పనిచేయని) మరియు కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్ (సిఎంఆర్‌ఎల్)ల మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగాయన్న ఆరోపణలపై విజయన్, ఆయన కుమార్తెలపై దర్యాప్తు చేపట్టాలంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే మాథ్యూ కుజల్నాధన్, ఆర్‌టిఐ కార్యకర్త గిరీష్‌బాబు (లేటు) పిటిషన్లు దాఖలు చేశారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే కుజల్నాదన్ దాఖలు చేసిన పిటిషన్‌పై ముఖ్యమంత్రి విజయన్, ఆయన కుమార్తెలకు గతంలో కోర్టు నోటీసులు జారీ చేసింది. సిఎంఆర్‌ఎల్-ఎక్సలాజిక్ లావాదేవీలపై దర్యాప్తు కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రత్యేక కోర్టు నిఘా మరియు అవినీతి నిరోధక బ్యూరో (విఎసిబి) కొట్టివేసింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్యే కేరళ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎక్సలాజిక్‌కు సిఎంఆర్‌ఎల్ రూ.1.72 కోట్లు చెల్లించడంపై దర్యాప్తు చేయాలని విఎసిబికి దాఖలు చేసిన తన పిటిషన్‌లో ఆయన ఆరోపించారు. తోటపల్లి స్పిల్‌వే నుండి ఖనిజ ఇసుకను కేరళ మినరల్స్ అండ్ మెటల్స్ లిమిటెడ్ వెలికితీసిందని, ఈ సేకరణను సులభతరం చేయడానికి సిఎంఆర్‌ఎల్ చెల్లింపులు చేసినట్లు ఆరోపించారు. అయితే విఎసిబి ఈ పిటిషన్‌ను తిరస్కరించింది. కేరళ హైకోర్టుకు .. తన పిటిషన్‌లో విఎసిబి కేసును తప్పుగా అంచనా వేసి ఆదేశాలు జారీ చేసిందని కుజల్నాదన్ పేర్కొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్



ఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. అదనపు 2 శాతం డీఏ పెంపునకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.దీంతో ప్రస్తుతం ఉన్న డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ) 53 శాతం నుంచి 55 శాతానికి పెరిగినట్లైంది. రెండు శాతం డీఏ పెంపు ద్వారా 48.56 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 66.55 లక్షల మంది పెన్షనర్లకు లాభం చేకూరనుంది. తాజా కేబినెట్ నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంపై రూ.6వేల 614 కోట్ల భారం పడనుండగా.. పెరిగిన డీఏ జనవరి 2025 నుంచి అమల్లోకి రానుంది.

### రైతులపై భారం తగ్గించేందుకు

రైతులపై భారం తగ్గించేందుకు పోషక ఆధారిత ఎరువులపై సబ్సిడీ ఇస్తున్న కేంద్రం ఇస్తుంది. అయితే, ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పోషక ఆధారిత పీఅండ్‌కే ఎరువులకు సబ్సిడీ (రూ. 37,216 కోట్లు) మంజూరు చేసింది. న్యూట్రియంట్ బేస్డ్ సబ్సీడీ పథకం కింద 28 రకాల పోషక ఆధారిత ఎరువుల గరిష్ట చిల్లర ధరను తయారీదారులు/దిగుమతిదారులు తగినంత స్థాయిలో నిర్ణయించేందుకు అనుమతి ఇచ్చింది. కోవిడ్ సంవత్సరాల నుండి, అంతర్జాతీయ మార్కెట్‌లో అధిక స్థాయికి డీఏపీ ధరలు పెరిగాయి. తాజాగా, కేబినెట్‌లో రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు, ధరల అస్థిరత ప్రభావాన్ని తగ్గించేందుకు డీఏపీ గరిష్ట చిల్లర ధర 50 కిలోల బ్యాగ్‌కు రూ.1,350 కు పరిమితం చేసింది.

## వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ కొట్టివేత



అమరావతి : వైసిపి నేత వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఎస్సీ,ఎస్టి కోర్టు శుక్రవారం కొట్టివేసింది. ఆయనకు బెయిల్ మంజూరు చేస్తే సత్యవర్ధన్‌కు ప్రాణహాని వుందని బాధితుడి తరపున్యాయవాదులు కోర్టుకు తెలిపారు. వంశీ నుండి మరిన్ని వివరాలు రాబట్టాల్సి వుందని అన్నారు. ఇప్పటికే వంశీని రిమాండ్‌కు తీసుకున్నందున బెయిల్ మంజూరు చేయాలని అతడి తరపున న్యాయవాదులు కోర్టును కోరారు. ఇరువాదనలు విన్న కోర్టు వంశీ బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి కేసులో విజయవాడ సిఐడి కోర్టు కూడా వంశీకి బెయిల్‌ను నిరాకరించింది.

# మానవత్వంపై పుతిన్ యుద్ధం!

దేశాధ్యక్షులైనా, దేశ ప్రధానులైనా ఇంగిత జ్ఞానం, విచక్షణ, హేతుబద్ధత లేకపోతే జనం 'మూరు?లు' అని ముద్ర వేస్తారు. దేశంలోని అంతర్గత సమస్యలైనా, సరిహద్దు సమస్యలైనా, విదేశాంగ విధానాలైనా సామరస్యంగా పరిష్కరించుకోవాలి. ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఒప్పందా లుండాలి. అప్పుడే మానవ సమాజం వికసిస్తుంది. ప్రజలు, ప్రభుత్వాల మధ్య సంబంధాలు బలపడతాయి. అంతేగాని, యుద్ధం వినాశనానికి తప్ప దేనికీ ప్రత్యామ్నాయం కాదు. మానవ వినాశనం కోరుకునే పిరికి నియంతలు మాత్రమే తమ డెప్యూటీలను కూడా అనుమానిస్తారు. పది అడుగుల దూరం నుంచి మాట్లాడుతారు. 'యుద్ధం అంటే ఏమిటో నాకు తెలుసు. మనుషులు చనిపోవడం చూశాను. పిచ్చెత్తి పోవడం, ఆసుపత్రిలో నరకం అనుభవించడం చూశాను. కానీ, వీటన్నిటి కన్నా ఘోరాతి ఘోరమైన విషయం మరొకటి ఉంది. యుద్ధం అంటే వికృతమైన సామూహిక మానసిక వైకల్యం. నిజాలు చెప్పేవారిని నిలువునా శిలువ వేయడం, కళాకారుల చేతులు నరికి వేయడం, సంస్కరణలను, విప్లవాలనూ, సామాజిక శక్తులను పక్కదోవ పట్టించడం అని అన్నాడు కవి, విప్లవ రచయిత, జర్నలిస్టు జాన్ రీడ్ (1887 1920). ప్రస్తుతం ప్రపంచంలో ఏ దేశానికి ఆ దేశం స్వతంత్రంగా మనగలుగుతున్నాయి. సమస్యలేమైనా ఉంటే ఒకటికి రెండు సార్లు చర్చలు జరుపుకుని ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. మరి ఇలాంటి సమయంలో పుతిన్ చేపట్టిన ఈ యుద్ధ నేరానికి కారణమేమిటి? ఇది ఉక్రెయిన్‌తో ఆగిపోతుందా? లేక ఇతర దేశాలతో కొనసాగబోతోందా? రష్యా అధ్యక్షుడు పుతిన్ చెపుతున్న దేమిటి? "ఉక్రెయిన్ వేరే దేశం కాదు. అది మా రష్యాలోని అంతర్భాగం. మేమంతా ఒక్కటే" అని చెపుతున్నప్పుడు ఆ దేశంపై అక్రమంగా యుద్ధం ప్రకటించి నగరాల్ని నాశనం చేసి, పౌరుల్ని నిర్దాక్షిణ్యంగా మట్టుబెట్టి ఆ భూభాగాన్ని తమ దేశంలో కలుపుకోవాలన్న రాజ్యకాంక్ష, దురహంకారం అతనిలో ఎందుకు పెరిగినట్టు? అంతర్జాతీయ కోర్టు యుద్ధం తక్షణం ఆపేయమ'ని ఆదేశాలు ఇచ్చినా పుతిన్ ఎందుకు పట్టించుకోవడం లేదూ? ఇది కమ్యూనిజానికీ, మరో ఆలోచనా ధోరణికి మధ్య జరిగే యుద్ధం కాదు. పుతిన్ తనకు తాను బలవంతుడినని ఊహించుకుని చేస్తున్న ఉగ్రవాద యుద్ధం. ఇది మానవత్వంపై యుద్ధం. మానవ వినాశనానికి దారి. రష్యా అధ్యక్షుడు పుతిన్ గొప్ప నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వాడేమీ కాదు. అతి సాధారణ పేద కుటుంబం నుండి వచ్చాడు. తల్లి వీధులు ఊడ్చేది. ఫ్యాక్టరీ వర్కర్. తాత లెనిన్ స్టాలిన్‌ల దగ్గర వంట మనిషిగా పని చేసేవాడు. ఈ విషయాలు గుర్తు చేసుకోవడ మెందుకంటే సామాన్యుల జీవితాల్లోని సాధకబాధకాలు అతనికి తెలిసి ఉండాలి కదా? మంచితనం, మన్ననా తెలిసి ఉండాలి కదా? రష్యా అధ్యక్షుణ్ణ య్యానన్న దురహంకారంతో మానవత్వం మరవడమంటే అతనిలో మనిషి ఏమైపోయి నట్టు? ఏ రకంగా చూసినా యుద్ధం వాంఛనీయం కాదు గదా? యుద్ధం ప్రభావం ఉక్రెయిన్ ప్రజలపై నేరుగా పడితే, ఇతర ప్రపంచ పౌరులపై ముఖ్యంగా సామాన్యులపై అతి తీవ్రంగా ఉంటుంది కదా? ఇక్కడ మనం కొన్ని విషయాలు స్పష్టంగా అర్థం చేసుకోవాలి. ఒకప్పటి యుఎస్‌ఎస్‌ఆర్ వేరు. ఇప్పటి రష్యా యుఎస్‌ఎస్‌ఆర్ లాగా బలమైన దేశం కాదు. ఒకప్పటి సిద్ధాంతాలు, ఆలోచనా ధోరణులు ఇప్పుడున్నాయా? అన్ని దేశాలూ పెట్టుబడిదారీ వ్యవస్థలకు



దాసోహమన్నాయి. ఇంకా ఆ విలువలు, ఆ నిజాయితీ, ఆ నిబద్ధతా ఎక్కడా? ఏదీఏమైనా, వైజ్ఞానిక యుగంలో బతుకుతున్న మనుషులుగా మనం ఆలోచించాలి! నిర్దాక్షిణ్యంగా బాంబు దాడులు చేసి కాలుష్యాలు పెంచుకోవడం వల్ల అణ్వస్త్రాలు ప్రయోగించి ప్రపంచాన్ని ధ్వంసం చేసుకోవడం వల్ల మనిషి ఏం సాధిస్తాడూ? లోగడ ఎన్నో జంతు వృక్ష జాతులు కాలగర్భంలో కలిసిపోయినట్టు మనిషి కూడా సత్వరం అంతరించిపోతాడు. దాని కోసమేనా ఈ తహతహ? సహజంగా వచ్చే విపత్తుల వల్ల నశిస్తే, అదే వేరే విషయం మనిషే తెలిసి తెలిసి తనను తాను నాశనం చేసుకోవడం ఏమైనా విజ్ఞత అనిపించుకుంటుందా? ప్రపంచంలో శాంతి స్థాపించబడాలంటే ఎంతో మంది వివేకవంతులు, మేధావులూ అవసరమవుతారు. నాశనం చేయదల్చుకుంటే మానవత్వం, మానవ జాతి పరిరక్షణ.. లాంటి విషయాలపై అవగాహన లేని, విచక్షణ లేని పుతిన్ లాంటి అహంకారి ఒక్కడు చాలు! వివేకానికి హద్దులుంటాయేమో కాని మూర?త్వానికి ఉండవు. మామూలుగా ప్రపంచంలోని ఏ దేశమైనా రక్షణ శాఖ మీద అతి తక్కువ శాతం ఖర్చు చేస్తుంది. ఇలా యుద్ధాలు వస్తే ఏం చేస్తాయి? విద్య, ఆరోగ్యం, సంక్షేమం, అభివృద్ధి వంటి పనులకు ఉపయోగించే నిధులన్నీ మళ్లించి రక్షణ శాఖకు ఎక్కువ నిధులు కేటాయించుకుంటాయి. దాని వల్ల ప్రపంచ పౌరుల వినాశనం జరుగుతుందే తప్ప, మానవాళికి జరిగే మేలు ఏమీ ఉండదు. మనకు తెలుసు. భయస్థుడే ఎక్కువ ఉలికి పడుతాడు. ఇప్పుడు పుతిన్ ముందస్తుగా ఉలికి పడి బయటపడ్డాడు. అన అమానవీయ సంకల్పంతో ప్రపంచం దృష్టిలో దోషిగా నిలబడ్డాడు. ఉక్రెయిన్ నాటోలో చేరుతుందేమోననీ, చేరితే అమెరికా సైన్యాలు పక్కనే ఉన్న ఉక్రెయిన్‌లో మోహరించి రష్యాపై దాడి చేస్తాయేమోనని.. తన దేశ అంతర్గత భద్రత కోసం తను ఈ యుద్ధం చేస్తున్నానని పుతిన్ చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉంది. ఈ యుద్ధం ఎటు మలుపు తిరుగుతుందోనని ప్రపంచ దేశాలన్నీ జాగ్రత్తగా గమనిస్తున్నాయి. రష్యా గనుక ఉక్రెయిన్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకుంటే బలమైన దేశం బలహీనమైన చిన్న దేశాల్ని అక్రమంగా దెబ్బతీసి, తనలో కలుపుకోవచ్చన్నది రుజువవుతుంది. దీన్ని అనుసరిద్దామని మరి కొన్ని దేశాలు పథకాలు వేసుకుంటున్నాయేమో! అనాగరిక యుగం నుంచి అత్యాధునిక నాగరిక యుగంలోకి వచ్చి మళ్లీ అనాగరికంలో ధబీలుమని పడిపోతామన్న మాట! ఆటవిక న్యాయమే చట్టమవుతుందన్న మాట! హక్కులు, చట్టాలు మూసిపెట్టుకుని, ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం, స్వేచ్ఛ లాంటి పదాల్ని నిఘంటువుల నుండి తొలగించుకోవాలన్న మాట! అటు రష్యాలో వేల వేల మంది రష్యన్ యుద్ధం వద్దని ఆపేయాలని మాస్కో వీధుల్లో నిరసన ప్రదర్శనలిస్తున్నారు. బలవంతంగా పుతిన్ ప్రభుత్వం ఎంత మంది గొంతు నొక్కేయగలదూ? ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. సైనికులలో సైనికుడిలా, పౌరులలో పౌరుడిగా తిరుగుతూ, అటు సైన్యాన్నీ, ఇటు ప్రజలను ఉత్సాహపరుస్తున్నాడు. విదేశాల్లో స్థిరపడ్డ ఉక్రేనియన్ యువకులంతా స్వచ్ఛందంగా స్వదేశ రక్షణ కోసం వచ్చి ఆయుధాలు పట్టుకున్నారు. రాజకీయ నాయకులతో సహా స్త్రీలు, పురుషులు అందరూ ఆయుధాలు పట్టారు. చైతన్యవంతుల దేశం అది. అణ్వస్త్రాలు గల బలమైన దేశం. అయినా కూడా, ప్రపంచ శాంతి కోసం ఉక్రెయిన్ వాటిని వదిలేసింది. ఇంతకు మించిన మానవవాదం మరొకటి ఉంటుందా? అలాంటి దేశంపై యుద్ధం ప్రకటించడమంటే, అది మానవత్వంపై ప్రకటించిన యుద్ధంగానే భావించాలి! ఆ ఆత్మస్థైర్యం, ఆ నిజాయితీ, ఆ నిబద్ధత దేశాలకైనా, వ్యక్తులకైనా తప్పనిసరి కదా? తమ సైన్యాలు దాడి చేయగానే ఉక్రెయిన్ అధ్యక్షుడు భయంతో ఇతర దేశాలకు పారిపోయి తలదాచుకుంటాడనీ, తమ సైనిక బలగాల మీద ఉక్రెయిన్ పౌరులు పూల వర్షం కురిపించి స్వాగతం పలుకుతారని బహుశా పుతిన్ కలలుగని ఉంటాడు. ఇంత తీవ్రంగా ప్రతిఘటిస్తారని ఊహించి ఉండడు. ప్రపంచ దేశాలు ఏకమై అతణ్ణి ఏకాకిని చేస్తాయని కూడా ఊహించి ఉండడు. జెలెన్స్కీ హీరోగా నిలబెట్టడానికే పుతిన్ ఈ యుద్ధం చేస్తున్నట్లుంది. ఒకప్పటి రీల్ హీరో ఇప్పుడు రియల్ హీరో అయ్యాడు. ఆయుధాలు లేకుండా పౌరులు గుంపులుగా వెళ్లి, ప్రాణాలకు తెగించి రష్యన్ టాంక్‌లను ఆపడం అంటే మాటలు కాదు. 'రండి భోజనం చేసి వెనక్కి వెళ్లిపొండని' ఉక్రేనియన్ పౌరులు హితవు పలికారు. అలా చెప్పడానికి ఎంతటి ఔదార్యం, ఎంతటి మానవత్వం కావాలి? అందుకు భిన్నంగా రష్యన్ బలగాలు చేసిందేమిటీ? మిలిటరీ కేంప్‌లకు పరిమితమై పోకుండా, సామాన్య పౌరులుండే అపార్టుమెంట్‌ల మీద, ఆసుపత్రుల మీద, విద్యాలయాల మీద బాంబులు కురిపించాయి. అదేం యుద్ధనీతి? దేశాధ్యక్షులైనా, దేశ ప్రధానులైనా ఇంగిత జ్ఞానం, విచక్షణ, హేతుబద్ధత లేకపోతే జనం 'మూరు?లు' అని ముద్ర వేస్తారు. దేశంలోని అంతర్గత సమస్యలైనా, సరిహద్దు సమస్యలైనా, విదేశాంగ విధానాలైనా సామరస్యంగా పరిష్కరించుకోవాలి. ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఒప్పందాలుండాలి. అప్పుడే మానవ సమాజం వికసిస్తుంది. ప్రజలు, ప్రభుత్వాల మధ్య సంబంధాలు బలపడతాయి. అంతేగాని, యుద్ధం వినాశనానికి తప్ప దేనికీ ప్రత్యామ్నాయం కాదు. మానవ వినాశనం కోరుకునే పిరికి నియంతలు మాత్రమే తమ డెప్యూటీలను కూడా అనుమానిస్తారు. పది అడుగుల దూరం నుంచి మాట్లాడుతారు. మానవ శ్రేయస్సు కోసం పాటుపడే వారు నిరంతరం ప్రజలలోనే ఉంటారు. యుద్ధం వద్దని మాస్కో వీధుల్లో నిరసన ప్రదర్శనలిస్తున్న రష్యా పౌరులే తమ ప్లకార్డుల మీద పుతిన్ పేరు ఇలా రాశారు. "పుట్ ఇన్" అని! వారేం కోరుకుంటున్నారో అందులో ఉంది. ప్రపంచ మానవవాదులంతా ఆకాంక్షించేది కూడా అదే! 'మనిషి'ని బతికించుకోవడమే మానవాళి ధ్యేయం కావాలి! పిరికివాడు డిక్టేటర్ కావచ్చు. మనిషి కావాలంటేనే సాహసవంతుడై ఉండాలి!

# బిగ్ ట్రబుల్ : ఆ ముగ్గురి చేతిలో వైసీపీ గుట్టు ?

ఇంటి గుట్టు లంకకు చేటు అని ఒక పురాణ సామెత ఉంది. అది నిజంగా చేయాల్సినంత డ్యామేజి చేసింది. అలాగే గుట్టు తెలిసిన వారు సడెన్ గా ప్రత్యర్థులు అయితే అంతకంటే బిగ్ ట్రబుల్ వేరేగా ఉండదు. నిజానికి చూస్తే రాజకీయాల్లో అటు వారు ఇటూ ఇటు వారు అటూ వెళ్ళడం సర్వ సాధారణం. అయితే వివిధ హోదాలలో పనిచేసిన వారు వెళ్ళడం వేరు పార్టీ పునాదుల నుంచి ఉన్న వారు పట్టుకొమ్మలుగా ఉన్న వారు పార్టీని వీడిపోవడం అంటే అది నిజంగా ఎంతో చేటు తెస్తుంది. ఏ పార్టీలో చూసుకున్నా మూలవిరాట్టులు ఎపుడూ పార్టీ గడప దాటరు. వారిని అలా దాటకుండా కూడా పెద్దలు చూసుకుంటారు. వైసీపీలో చూస్తే ఆ రకమైన మెకానిజం లేదని అంటున్నారు. ఎంతటి పెద్ద వారు అయినా వెళ్ళిపోతే లైట్ తీసుకుంటారనే అంటున్నారు. అయితే అలా మూలాలు తెలిసిన వారు వెళ్తే అసలుకే ఎసరు అన్నది ఎన్నో అనుభవాలు రాజకీయంగా చరిత్రలో ఉన్నాయి.ఇపుడు వైసీపీలో చూస్తే ఆరు నూరు అయినా తమదే పార్టీ అని వైసీపీలో ఉన్న వారు ఎప్పటికీ ఉండాల్సిన వారు ఆ పార్టీ గూడు దాటి బయటకు వెళ్ళారు. వారే కలలో సైతం ఊహించని పేరుగా ఉన్న వి విజయసాయిరెడ్డి. ఆయన అంటే జగన్ కి నీడ అని చెబుతారు. జగన్ తో పాటే ఆయన ప్రయాణం సాగింది. అంతకంటే ముందు వైఎస్సార్ కుటుంబంతో మూడు తరాలుగా ఆయన సుదీర్ఘ ప్రస్థానం సాగింది. అటువంటి విజయసాయిరెడ్డి పార్టీని వీడినా ఆ పార్టీ పెద్దగా ఏమి జరుగుతుంది అని అనుకోని ఉండొచ్చు. కానీ జరిగింది వేరుగా ఉంది. విజయసాయిరెడ్డి ఆ మధ్య విజయవాడలో సీఐడీ విచారణకు హాజరై అన్యాపదేశంగా లిక్కర్ స్కాం గురించి కొన్ని పేర్లు చెప్పేశారు. ఇంకా కదిలిస్తే మొత్తం తెలుసు చెబుతా అన్నట్లుగా ఆయన ఆ మీడియా మీట్ లో మాట్లాడారు. ఇక మరో కీలక నేత మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి. ఆయన వైఎస్ జగన్ కి దగ్గర బంధువు. ఆయన ఉండాల్సింది వైసీపీలోనే. మరి ఆయనకు ఏమి కష్టం వచ్చిందో తెలియదు వైసీపీని వీడారు. ఆయన సైతం వైసీపీ పునాదుల నుంచి ఉన్న వారు. ఆయనకు కూడా పార్టీలో జరిగే అన్ని విషయాలు తెలుసు అని అంటారు. రీసెంట్ గా జనసేన ఆవిర్భావ సభలో బాలినేని ఆవేశంతో చేసిన ప్రసంగం జగన్ మీద నిప్పులు చెరిగిన వైనం చూసిన వారు అంతా ఆయనను కదిలిస్తే



చాలానే చెబుతారు అని అంచనా వేస్తున్నారు. అంతలా సన్నిహితుడిన బాలినేనికి దూరం చేసుకోవడంలో ఎవరి పాత్ర ఎంత అన్నది పక్కన పెడితే వైసీపీకే ఇపుడు ఇబ్బంది అని అంటున్నారు ఆయన ఫైర్ మీద ఉన్నారు. సో ఆయన కూటమిలో ఉన్నారు కాబట్టి వైసీపీ మీద టార్గెట్ చేసే కూటమి పెద్దలకు తన వంతుగా ఏమైనా సాయం చేసినా చేస్తారు అని అంటున్నారు. ఇక నరసరావుపేట ఎంపీగా ఉన్న లావు శ్రీకృష్ణదేవరాయలు వైసీపీలోనే ఉందామని అనుకున్నారని చెబుతారు. ఆయనను పొగబెట్టి వైసీపీలో వర్గ పోరు పంపించేసింది. ఆ సమయంలో హైకమాండ్ సరిగ్గా డీల్ చేయలేదని అంటూ వచ్చారు. మొత్తానికి ఇపుడు ఏకంగా పార్లమెంట్ లోనే లావు లిక్కర్ సార్ భారీ ఎత్తున వైసీపీ హయాంలో జరిగింది అని తీవ్ర విమర్శలు చేశారు. ఆ తరువాత సీబీఐ ఈడీలను రంగంలోకి దించాలని ఆయన కోరుతున్నది కూడా అంతా చూస్తున్నారు. ఇవన్నీ ఆలోచిస్తున్న వారికి మాత్రం కీలక నేతల విషయంలో జాగ్రత్తగా ఉండకపోతే బిగ్ ట్రబుల్స్ ఫేస్ చేయాల్సి ఉంటుందని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.










C O R P O R ATE OFFICE :- SNEHALA MEDIA PUBLICATIONS LLP.A R U N A P R A B H A DAILY N E W S PAPER.< Plot No. 135, 1st floor, Bhavani enclave Injapur to Saheb Nagar road, Hyderabad RR District, 501510. T G. Cell No. 9700127889, 7673917559.

Edited, Printed, Published & Owned By GURRAM PAPI REDDY,# H.No.4-57, Thorrur Village, Abdullapurmet Mandal, Turkayamal Municipality, Ranga reddy District.501511. Telangana. Printedat:GARUDA PRINT-ERS,# H.No.2-86/1, PlotNo.23-SP, SyNo.417, Sagar Highway, Rangannaguda Village, Abdullapurmet Mandal, Turkayamjal Municipality, Ranga reddy District.501510.Telangana.Published at: # H.No.4-57, Thorrur Village,Abdullapurmet Mandal, TurkayamalMunicipality, Ranga reddy District. 501511. Telangana...www.arunaprabha.com..email.arunaprabhadaily@gmail.com, RNI NO. TELTEL/2023/89778, Cell No. 9700127889